సంస్థాపకులు
కీ॥ శే॥ వి వి రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి లీలావతి
రాఘవయ్య

ఉగాది ప్రత్యేక సంచిక

సంపుటి 20 | మే 1982 | సంచిక 4

ఇదీ వరస..

ఆదేశ్	10	రెంటాల హనుమంత్ ప్రసాద్
డబ్బు టు ది పవర్ ఆఫ్ డబ్బు (సీరియల్)	17	యండమూరి వీరేంద్రనాథ్
రాలిపడలేను	38	మానస
పారితోషికం (మినీ)	46	నాగశెట్టి
స్వీట్ మిస్టేక్	49	చాగంటి శరత్ బాబు
నాలిగల బ్రహ్మచర్యం	58	విశ్వం
మాయాబజార్	62	సత్యనారాయణ సాహూ
పదెం	69	కె సదాశివరావు
వేడి వెన్నెల	7	కిరణ్
అడవి	73	అగ్నిజ్వాల
దగాపడిన తమ్ముడూ నీకు దిక్కెవరు?	8	రాజశేఖర పాండే
అవతలిగట్టు	90	చెదూ
చిగురు	104	నామిని సుబ్రహ్మణ్యం
సౌభాగ్యలత (సీరియల్)	117	కౌసల్యాదేవి రామశాస్త్రి

ఈ నెల నవలానుబంధం

వెలుగు తోటలో చీకటి ముళ్లు

రచన


పిశుపాటి ఉమామహేశ్వరమ్



సూపర్ రిన్‌తో
తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జెంట్ బిళ్ళ లేదా
బార్ కంటే తెలుపు
తెల్లదనం అగ్రస్థానం మరే ఇతర డిటర్జెంట్
బిళ్ళ లేదా బార్ కంటే మరింత తెల్లటి
తెలుపునిస్తుంది సూపర్ రిన్ ఎందుకంటే,
సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ
దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే
రుజువు చేసుకోండి!
SUPER
RIN
సూపర్ రిన్‌లో
తెలుపు చేసే శక్తి ఎక్కువ

తొలిమాట

లెవెల్ క్రాసింగ్ దగ్గర ఉగాది దుందుభి



'హద్దు మీరినవారు దండించబడుదురు' అన్న బోర్డు మనందరికీ తెలుసు-కొండొకచో హద్దు మీరనివారూ దండించబడుదురు అసలే .. అంచేత జీవిత మార్గంలోనూ, సాహితీ మార్గంలోనూ, రైలు మార్గాలలోనూ సమస్తమైనవారూ లెవెల్ క్రాసింగ్ చూసుకోవాలి-బొత్తిగా లెవెల్లూ, క్రాసింగూ రెండూ లేనిచోటే మనుషులూ, మనసులూ గల్లంతు అయిపోయే రోజులు మరి 'జనన మరణ భయ శోక విదూరం' అనీ

కోయిలా, మామిడి తోరణం, మళ్ళీ ఉగాది, కవితాగాన దుందుభి. వొచ్చేశాయి-సంవత్సరానికో ఉగాది-అలాగే రాజకీయానికీ ఓ ఉగాది కొత్తమంత్రులూ, కొత్త పార్టీలు-సామాన్యుడి సణుగుడూ

రచయితలకీ, రచయిత్రులకీ, కార్టూనిస్టులకీ, చందాదారులకీ ప్రకటనదారులకీ ఉగాది శుభాకాంక్షలు పలుకుతోంది జ్యోతి.

ఆదాయపు పన్ను చెల్లించేవారికి గమనిక

కంపల్సరీ డిపాజిట్ తిరిగి చెల్లింపు

1975-76, 1976-77, 1977-78, 1978-79, 1979-80 లేక 1980-81 ఆర్థిక సంవత్సరాలలో కంపల్సరీ డిపాజిట్ పథకం (ఆదాయపుపన్ను చెల్లింపు దార్లు) చట్టం 1974 క్రింద మీరు ఏమైనా డబ్బు జమచేశారా?

అలా అయితే

ఒక ఆర్థిక సంవత్సరంలో జమచేసిన డబ్బును వడ్డీతో సహా ఐదు సరి సమానమైన వాయిదాలలో సంవత్సరానికి ఒక వాయిదా చొప్పున తిరిగి చెల్లింపు పొందే అర్హత మీకు ఉంది. డబ్బు జమచేసిన ఆర్థిక సంవత్సరం చివరి నుండి రెండు సంవత్సరాల వ్యవధి పూర్తి అయ్యాక ఈ చెల్లింపు మొదలవుతుంది.

ఈ క్రిందివిధంగా చెల్లింపబడుతుంది

డబ్బు జమచేసిన ఆర్థిక సంవత్సరం	వడ్డీతో సహా ఐదు సమాన వాయిదాలలో తిరిగి చెల్లింపు తేదీలు
1-4-1975 నుంచి 31-3-1976 వరకు	1-4-1978; 1-4-1979, 1-4-1980, 1-4-1981, 1-4-1982.
1-4-1976 నుంచి 31-3-1977 వరకు	1-4-1979, 1-4-1980, 1-4-198 , 1-4-1982, 1-4-1983.
1-4-1977 నుంచి 31-3-1978 వరకు	1-4-1980, 1-4-198 , 1-4-1982, 1-4-1983, 1-4 1984.
1-4-1978 నుంచి 31-3 1979 వరకు	1-4-1981, 1-4-19 2, 1-4-1983 1-4-1984, 1-4-1985.

1-4-1979 నుంచి **31-3-1980** వరకు	1-4-1982, 1-4-1983, 1-4-1984, **1-4-1985**, 1-4-1986.
1-4-1981 నుంచి **31-3-1982** వరకు	1-4-1983, **1-4-1984**, 1-4-1985, **1-4-1986**, 1-4-1987.

తిరిగి చెల్లింపు పొందడం ఎలా ?

ఫారం 'ఇ' నింపి మీ పాస్‌బుక్‌తో సహా మీ బ్యాంకులో ఇవ్వండి. ఫారం 'ఇ' మీకు బ్యాంకు నుండి లభిస్తుంది

తొందర పడండి

1-4-1978, 1-4-1979, 1-4-1980, 1-4-1981, 1-4-1982 తేదీలకు తిరిగి చెల్లింపు అవవలసిన మొత్తాలను క్లెయిమ్ చేయండి

ఇదీ మరువకండి


1-4-1983, 1-4-1984, 1-4-1985 వగైరా తేదీలకు తిరిగి చెల్లింపు అవవలసిన తర్వాతి వాయిదాలను క్లెయిమ్ చేయడం మరవకండి.

గుర్తు ఉంచుకోండి

తిరిగి చెల్లింపు అవవలసిన వాయిదాలను, వాటి పై వచ్చే వడ్డీని డిపాజిటర్లు కావలిస్తే తీసుకోకుండా కంపల్సరీ డిపాజిట్‌లోనే ఉంచవచ్చు. అలా అయితే డిపాజిట్‌లో ఉన్నంతకాలం ఆ మొత్తంపై కంపల్సరీ డిపాజిట్‌లో ఉన్న విధంగానే వడ్డీ వస్తుంది ఈ మొత్తానికి, దీనిపై వచ్చే వడ్డీకి కంపల్సరీ డిపాజిట్ పథకం (ఆదాయపు పన్ను చెల్లింపుదార్లు) చట్టం 1974 యొక్క నియమాలు ఇదవరకు లాగే వర్తిస్తాయి. ఇందుకోసం డిపాజిటర్లు ప్రత్యేకంగా తమ కోరికను తెలియజేయనవసరం కూడా లేదు.

డైరక్టర్ ఆఫ్ ఇన్స్‌పెక్షన్
రిసర్చ్, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్
ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్
న్యూఢిల్లీ-110 001.

డి ఎ వి పి 81/331



ఈమధ్య జ్యోతి మాసపత్రిక అందరికీ నచ్చేట్లుగా చక్కని కథలతో మా ఇంటిల్లపాదినీ ఆకర్షిస్తున్నది. ముఖ్యంగా భాగ్యలక్ష్మి స్టేట్ లాటరీస్‌వారు ఎంతో అభినందనీయులు-వారి ఉత్తమ అభిరుచికి తార్కాణం ఇలా కథల పోటీని సమర్థవంతంగా నిర్వహించటం-ప్రభుత్వ లాటరీస్ ఈవిధంగా సాహిత్యంపట్ల అభిమానం చూపటం ప్రథమం అనుకుంటాను. పోటీకథలెంతో బాగున్నాయి. రచయితలకీ, నిర్వహించిన భాగ్యలక్ష్మి లాటరీస్‌వారికీ నా అభినందనలు తెలియచెయ్యండి

కామేశ్వరి. పి.
గుంటూరు

ఈ నెల కథల్లో డి. విజయలక్ష్మిగారి కథ మానవత్వం ఓడిపోలేదు రచన బావుంది. ఆధునిక సంసారయుగంలో స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యలకు చక్కటి పరిష్కారంగా వుంది. ఈ నెల నవలానుబంధంలో "బలం" రచన నవతర శైలిలో చక్కగా వుంది. కథల్లో సీరియల్‌లో కొత్తదనం వున్న రచనలు ప్రచురిస్తున్న జ్యోతి సంపాదక వర్గానికి నా యొక్క అభినందనలు!

ఎల్. పి. చంద్ర
ధర్మవరం

జ్యోతికి జ్యోతిని వేయడం చాలా ఆనందంగా, అద్భుతంగా, ఆహ్లాదంగా, అందంగా వుంది. ఈ నెల మా కందించిన నవల "బలం" బ్రహ్మాండంగా వుంది. సదానంద్ శారద గారికి మా కృతజ్ఞతలు. కథలు మూడు బాగున్నాయి. సౌభాగ్యలత సీరియల్ చాలా ఇంట్రస్టింగా వుంది. "తొలిమాట" ఇంత చక్కగా వ్రాసిన ఎడిటర్ గారు ధన్యులు. కారెవరూ పాలనకనర్హం! కాదేదీ ఛార్జెస్ కదనం అన్న పేరు చక్కగా వుంది. మళ్లా వచ్చే జ్యోతి కోసం ఎదురు చూస్తూ మీ ప్రియమైన పాఠకుడు.

టి.వి.యల్. నరశింహారావు
గుంటూరు.

ఏప్రియల్ సంచికలో తనికెళ్ళ భరణి రచన "పొయ్యిలో పిల్లి" కథ అద్భుతంగా ఉంది నాకు ఎంతో నచ్చింది.

కథ చెప్పడలో శైలిని చక్కగా ఉపయోగించుకోడం ఈ రచయితకి బాగా తెల్సినట్టుంది-అభినందనీయుడు.

వీరభద్రరావ్ వర్మ
హైద్రాబాద్

"జ్యోతి"కి "జ్యోతి"తో మొదలయిన ఏప్రిల్ "జ్యోతి"లో "జ్యోతి"గా వెలిసిన "మానవత్వం ఓడిపోలేదు"- ద్వితీయ బహుమతి కథ, మా హృదయంలో చిరు జ్యోతు"లను వెలిగించి మంచి కథలకోసం తపించే మా హృదయాల ఆనందాన్ని పంచిపెట్టింది

ఆకలి- "జానెడు పొట్టలో బారెడు రోకలి" వంటి నిర్వచనాలందించిన సౌభాగ్యగారికి థాంక్స్. ప్రతి పత్రికలో మా ఇటువంటి ఆణిముత్యాల్లాంటి నిర్వచనాలందించాలని మనవి.

కథ ఎప్పుడు ఏ మలుపు తిరుగుతుందో తెలుసుకోలేని విధంగా సాగుస్తూ సస్పెన్స్‌తో టెన్షన్‌తో ఉద్రూతలూగిస్తున్న "డబ్బు" సీరియల్ అందిస్తున్న యండమూరి గారికి అభినందనలు.

రాంబాబు
నెల్లూరు


కవితాగానం చేసే కళ్లకు...
ఐటెక్స్
చూపులనే మాటలుగా మార్చే ఐటెక్స్
అపురూప సౌందర్యంతో పొంగిపోయే
యవ్వనంతో మురిపించే పసిడిల వదనాలను
అర్పించే లలితమైన కళ్లను, ఆనందంగా
కొనచూపులతో నటనమాడించేది ఐటెక్స్
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ కాటుక అందాలు చిందేటి
యువతుల కళ్లను దోషమేమీ చేరనీయక
చల్లగా కాపాడుతుంది...
ఐటెక్స్ 39 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
EYETEX
అరవింద్ లాబొరేటరీస్
మద్రాసు 600 033

ఇదే జాతి!?





ధబ్ ధబ్ ధబ్

రాయి కంటుకున్న బట్టల మురికి జారుతున్నది

కిర్ కిర్ కిర్

గిలక పేగులు తెగేలా అరుస్తున్నది

బడ బడ శబ్దంతో బాల్చిలో నీళ్ళు కురుస్తున్న శబ్దం

రెండు కాళ్లు ముడుచుకుని చలికి సన్నగా ఒణుకుతూ వేపపుల్ల వెంకట్రావ్ నోట్లో నలుగుతున్నది,

కళ్లు చూస్తున్నాయి లేత అందాలను

ఆ అందాలు ఇంకా మొగ్గ రూపంలోనే వున్నాయి

తృతీయ బహుమతి పొందిన కథ

మొగ్గ-పార్వతి

వయస్సు-పదమూడు

వృత్తి-పనిపిల్ల

తల్లి-రంగమ్మ

తండ్రి-పున్నయ్య

తండ్రి వృత్తి-రిక్షా తోలడం

తల్లి వృత్తి-ఓ నాలుగిళ్ళలో పాచి పనిచెయ్యడం

ఆ ఇంటి యజమాని-వెంకట్రావ్



యజమానురాలు-రాజేశ్వరి

రాజేశ్వరి కిటికీలోనుంచి దొడ్డికి చూస్తున్నది

ఎత్తుపాటి అరుగుమీద కూర్చుని వెంకట్రావ్ కసిగా వేపపుల్లను నములుతూ వున్నాడు. అతని కనులు తన కెదురుగా కొద్దిదూరంలో బట్టలుతుకుతున్న పార్వతిని చూస్తున్నాయ్. వంగినపుడు వదులుగా వున్న జాకెట్ లోనుండి చిన్న సంచలనం. పదహారు సంవత్సరాల అందాలు పదమూడులోనే వచ్చినట్లున్నాయ్. లంగాను మోకాళ్ళపైకి లాగి వెనక్కి గోచి పెట్టేసింది.

ఉదయపు ఎండ లేత పిక్కలను మెరిపిస్తున్నది.

పళ్ళతో మదం మరచి వేపపుల్లను కసకస నమలుతున్నాడు వెంకట్రావ్.

లేచాడు వెంకట్రావ్.

పార్వతి వెనకగా నిలబడ్డాడు.

"తొందరగా కానీ" పిరుదులమీద ఓ చరుపు చరిచి అసహ్యంగా నవ్వేడు.

కిటికీ అవతల రాజేశ్వరి పళ్ళు పటపటమన్నాయ్.

చేద బావిలో వేశాడు.

"బాల్చీ పట్రా"

"నే తోడతా నయ్యగోరూ"

"పట్రావే పిల్లా. ఎన్ని తోడగలవ్" వేపపుల్ల అవతల పారేశాడు.

"కిర్....కిర్....కిర...."

గిలక పేగులు తెగేలా అరుస్తున్నది.

వెంకట్రావ్ నీళ్ళు పోస్తున్నాడు.

పార్వతి బావిదగ్గర బాల్చీలో గుడ్డలు జాడిస్తున్నది.

బాల్చీలో పోస్తూ కాస్త విసురుగా నీళ్ళు పోశాడు

జాకెట్ ముందుభాగం తడిసింది.

"అరెరె.. నీళ్ళు పడ్డాయ్" వెంకట్రావ్‌లో ఆత్రుత.

చేత్తో గుండెలమీద తుడిచేడు.

సిగ్గుతో ముడుచుకుపోయింది మొగ్గ.

ఏదో తృప్తి అతగాడిలో.

కిటికీ వెనుక అసహనంగా రాజేశ్వరి కదిలింది.

"ఏమండీ కాఫీ" కోపంగా అన్నది పెద్దగా,

"వస్తున్నాలే. అక్కడ తగలేయ్" విసుగ్గా వెంకట్రావ్.

వేడిగా కాఫీ త్రాగి సిగరెట్ వెలిగించి మళ్ళీ బయటకు వచ్చాడు.

"అన్నంలోకి ఏం చెయ్యమంటారు" కోపంగా అడిగింది అతని మొఖంలోకి చూస్తూ,

"ఏదో ఒకటి తగలేయ్" తనని పూర్తిగా చదివేసింది ఉదయంనుండి అని గమనించిన వెంకట్రావ్ కోపంగా ముందుకు కదిలాడ.

దానిమ్మచెట్టుకు ఒకే కాయ.

దానిచుట్టూ ఓ గడ్డి జాగర్తగా కట్టాడు వెంకట్రావ్ అంతకుమునుపే చిలకలకు అంగకుండా భద్రత.

ప్రాణంలా చూస్తున్నాడు దాన్ని.

చేత్తో తడిమేడు

"పెద్దదవుతున్నది" అనుకున్నాడు మనసులో.

దానిమ్మపిందెనూ, పార్వతినీ రెంటినీ ఒకసారి మార్చి చూసింది రాజేశ్వరి

విసురుగా కదిలింది లోనికి.

○ ○ ○

రాజేశ్వరి మంచంమీద పడుకుని ఆలోచిస్తున్నది. తన చిన్నతనం మెదిలింది ఆమెలో.

మామయ్య గుర్తుకు వచ్చాడు. అత్తయ్య కూడా గుర్తుకు వచ్చింది. అమ్మకూడా గుర్తుకు వచ్చింది. తనకప్పుడు పదమూడేళ్ళ వయస్సు. తన భర్త పనిపిల్ల పార్వతిపట్ల ఎలా ప్రవర్తించేవాడో తన మామయ్య పరమేశ్వరరావు ప్రవర్తనా అంతేననిపించింది రాజేశ్వరికి. తనకింకా ఏమీతెలీదు. అత్తయ్య వంటింట్లో వున్నప్పుడు అమ్మ ఏదో పనిలో వున్నప్పుడు తనని గదిలోకి పిలిచేవాడు. నవ్వించేవాడు. బుగ్గలు నిమిరేవాడు. పిర్రలు గిల్లేవాడు నవ్వుతూ. తనకి అనహ్యం, రోత, కోపం కలిగేవి. భయం వేసేది. తప్పించుకోను పరిగెత్తేది తను-లోపలికి. మామయ్యంటే తనకెంతో భయం వేసేది. తన తండ్రి చనిపోవడంతో వేరే గతిలేక ఆ ఇంట్లో చేరవలసి వచ్చింది తనూ, అమ్మ.

ఇంకా ఇప్పటికీ గుర్తుకు వుంది తనకి ఓరోజు సంఘటన.

బట్టలు కొనుక్కోవాలని అత్తయ్య అడగడం, మామయ్య అమ్మని తోడిచ్చి పంపడం.

తనకి భయంగానే వుంది.

నేనూవస్తా బజారుకంటూ గొడవ చేసింది.

మావయ్య అరిచాడు వద్దని.

అమ్మా అత్తయ్యా ఇద్దరికీ మావయ్య అంటే ఎంతో గౌరవం.

రచయిత పరిచయం



వయస్సు: ఇరవై ఏడు సంవత్సరములు

జన్మస్థలం: బాపట్ల

ప్రస్తుత నివాసం: గుంటూరు

చదువు: బి. ఎ.

వృత్తి: విద్యాబోధన-గుంటూరు ఎడ్యుకేషనల్ సెంటర్‌లో.

రచనలు: వివిధ పత్రికలలో అరవై కథలకు పైగా ప్రచురణ జరిగినవి.

దాదాపు రెండున్నర సంవత్సరముల తరువాత తిరిగి మొదటిసారిగా వ్రాసిన నా కథకు 'జ్యోతి-భాగ్యలక్ష్మి స్టేట్ లాటరీ' వారు తృతీయ బహుమతి ఇచ్చినందుకు నా కృతజ్ఞతలు. నాకెంతో ఆప్తులైన ప్రముఖ రచయిత డాక్టర్ పరుచూరి రాజారామ్‌గారికి ఈ కథ అంకితం.

-రెంటాల హనుమత్ప్రసాద్

వాళ్ళకి తెలియదుకదా అతని బుద్ధి.

"ఇంట్లో వుండు తల్లీ ఇప్పుడే వచ్చేస్తాంగా" అన్నారు.

మామయ్య "ఎందుకే నేనంటే అంత భయం" అని వాళ్లు వెళ్ళేక అనేసి నవ్వి ఏమీ ఎరుగనట్లు తన గదిలో కూర్చుని ఏదో వ్రాసుకోసాగేడు.

తనకి కాస్త ధైర్యమేసింది.

వాళ్లొచ్చేలోపు స్నానం చేద్దాంగదా అని బాత్ రూమ్ లోకి వెళ్ళింది తను. ఎప్పుడొచ్చేడో తను సబ్బు నురగను మొహానికి పెట్టుకుని తోముకుంటుంటే, మొహం మీద సబ్బు కడుక్కొని కళ్ళు తెరిచేసరికి ఎదురుగా నవ్వుతూ నిలబడి వున్నాడు మావయ్య. గజగజ వణికిపోయింది భయంతో. సిగ్గుతో ముడచుకుపోతుంటే దగ్గరగా వచ్చి భుజం మీద చేతులువేసి పైకి లేపాడు తనని. తన కానాటి తన పరిస్థితి తలుచుకుంటుంటే ఈరోజుకూ అసహ్యం వుడుతున్నది. "ఎంత అందంగా వున్నావే" అంటూ తనని గట్టిగా వాటేసుకుని బుగ్గలు కొరికేడు. నోట్లో నోర పెట్టేశాడు. గింజుకుంటూ పెద్దగా ఏడ్చేసింది తను మావయ్యకు భయం వేసింది కాబోలు వెంటనే తనని వొదిలేసి బయటకు వెళ్ళిపోయాడు. తరువాత కొంత సేపటికి తన దగ్గరకు వచ్చాడు. తను బెక్కుతూ భయంగా చూసింది. అత్తయ్యకూ మీ అమ్మకూ చెప్పేవంటే చంపేస్తానని బెదిరించాడ. తను చెప్పనని తల అడ్డంగా త్రిప్పింది. సాయంత్రం బట్టలు కొనిపెడతానని ఆశచూపించబోయేడు. ఇంతలో అమ్మావాళ్లు రావడం జరిగింది. తరువాత కొద్దిరోజులకు అక్కయ్యా బావ రావడం మాఊళ్ళో చదివిస్తానని అనడం, మావయ్య వద్దనడం తను గొడవచేసి అక్కయ్యతో వెళ్ళిపోవడం జరిగింది. తరువాత అక్కా బావా ఇద్దరూ పెళ్ళిచేసి తన్ని ఓ ఇంటిదాన్ని చేయడం అంతా గుర్తు కొచ్చింది

"అమ్మగోరు ఇంటి కేళ్ళన్నా"

"చావు" కోపంగా అన్నది రాజేశ్వరి.

"ఏంచేసింది అది" కోపంగా అంటూ లోనికి వచ్చాడు వెంకట్రావ్

చీత్కారంగా చూసి ప్రక్కకు ఒత్తిగిల్లింది రాజేశ్వరి.

'హు' విసురుగా బయటకు నడిచాడు వెంకట్రావ్.

ం ం ం

"ఏమేప్ ఇది పెద్దదవుతున్నది. ఓనాల్రోజుల్లో కోసేస్తా" సంతోషంగా చూస్తూ మురిసి పోతున్నాడు వెంకట్రావ్ దానిమ్మ చెట్టు క్రింద నిలబడి.

దానిమ్మ కాయ వంక చూస్తున్నది పార్వతి ఆశ్చర్యంగా.

"నిన్నే. చూసేవా" మరోసారి దాన్ని భద్రంగా చేత్తో తడుముతూ అన్నాడ.

"చూసేను"

"నీకు సంతోషంగా లేదా" కోపంగా అన్నాడు వెంకట్రావ్.

"లేదు" పార్వతి వంక చూస్తూ అన్నది.

భార్య చూపుల్లోని అర్థం, మాటల్లోని క్షుద్రత గ్రహించేడు వెంకట్రావ్.

"ఆడబుద్ధి" నవ్వేడు కసిగా.

"కాదు. అది మీ పెధవబుద్ధి" విసురుగా లోనికి వెళ్ళిపోయింది రాజేశ్వరి.

జ్యోతి

పళ్లబిగువున వచ్చే దుఃఖాన్ని ఆపు కుంటూ వుండిపోయింది. కొంతసేపు అలా ఏ ఆలోచనా లేకుండా పడుకున్న రాజేశ్వరిని తిరిగి ఆలోచనలు ముసురు కున్నాయి.

తను అక్కా-బావా వాళ్ళ ఇంట్లో వున్నప్పుడు వాళ్ళింటి తాలూకు తాత గారు గుర్తుకొచ్చేడు.

"రావే మనవరాలా" అంటూ బోసి నోటితో పిలిచేవాడు.

"ఏంటి తాతగారూ"- అంటూ తను వెళ్ళేది.

"ఇలా కూర్చోవే పిల్లా!" అంటూ మంచంమీద దగ్గరగా కూర్చోబెట్టుకుని తన బుగ్గలు పుణికేవాడు.

"బాగా చదువుతున్నావా" అనేవాడు. బుగ్గమీద ముద్దుపెట్టుకునేవాడు. నవ్వుతూ పిర్ర గిల్లేవాడు. తను నవ్వేది అమాయ కంగా. ఒకరోజు ఎవరూ లేనప్పుడు గుండెలమీద చెయ్యి వేసి "పెద్దదాని వవుతున్నావ్. నిన్ను పెళ్ళాడతానే" అంటూ నవ్వేడు.

తను సిగ్గుతో చచ్చినంత పనై ఇంట్లోకి పరుగెత్తుకెళ్ళి అమ్మతో చెప్పే సింది. "ఆయన నన్ను పెళ్ళిచేసుకుంటా నన్నా"డని. అది విని అమ్మ నవ్వింది. అక్కకూడా నవ్వేసి "తాతగారు కదే. అలానే అంటాను. సరదా మనిషి ఆయన" అంటూ.

"నా బొంద సరదా" అని తిట్టు కుంటూ ఆనాటినుండి ఆ ముసలాడి దగ్గ రికి వెళ్ళేది కాదు తను.

తనకు తటస్థపడ్డవాళ్ళంతా ఇలాటి మనస్తత్వాలు కలిగినవారే. తన చిన్న తనంలో మామయ్య ప్రవర్తన, ఇంటి తాతగారి ప్రవర్తనా చెప్పేది తను కాలే జీలో చదివే రోజుల్లో తన స్నేహితు రాళ్ళకు. వాళ్ళు కిలాంటి సంఘటనలతో పరిచయమేమైనా వుందా అని కనుక్కొ నేది. వాళ్ళలో కొంతమంది తనకి దగ్గ రయ్యేరు ఇలాంటి అనుభవాల్లో. ఇంటి పక్క వాళ్ళు చూసే చూపుల్లో, మాట్లాడే అర్థాల్లో, తాకేటప్పుడు. ఏకరంగా ప్రవ ర్తించేది. కుర్రకారు సంగతి సరేసరి.

తనకో స్నేహితురాలు చెప్పింది వాళ్ళింటి ప్రక్కన ఒకతను వున్నాట్ట వయస్సు నలభై పైనే వుంటాయట. ఎదురైన ప్రతి ఆడపిల్లను ఆప్యాయంగా పలకరించి పేరు, చదువూ కునుక్కొని పెట్టూ వెట్టూ కాజువల్‌గా భ్రమింపజేసే ట్టు "మీ నాన్నగారిని అడిగేనని చెప్పు" అంటూ భుజం నొక్కి ఓసారి కళ్ళలోకి లోతుగా చూసి వెళ్ళేవాట్ట. తనకి కోపం ఆశ్చర్యం కలిగేవట

మొత్తం మీద చాలా మంది "ఇదే జాతి" అని దృఢపరుచుకుంది తను.

అలాగే కొద్దిసేపు ఆలోచిస్తూ వుండి పోయిన రాజేశ్వరి లేచి బాత్‌రూమ్ దగ్గ రికి నడిచింది.

అక్కడ తన భర్త అంట్లు తోము తున్న పార్వతిలో ఏదో చెబుతూ బుగ్గలు పిండుతున్నాడు. అసహ్యంగా నవ్వుతూ.

తనని చూసి చప్పున అవతలికి వెళ్ళి పోవడంతో విసురుగా నేలను తన్ని లేచిగి మంచం మీద పడిపోయింది రాజేశ్వరి. ఉప్పెనలా వచ్చిన దుఃఖాన్ని ఆపుకోవడం చేతకాలేదు ఈసారి

ం ం ం ం

చందాదారులకో విజ్ఞప్తి

అనేక చందాదారులకు అనేక బెస్ట్ విషెస్-

ఏప్రిల్ మొదటి తేదీవరకు మాకు చేరిన చందాదారులకి మాత్రమే సంవత్సర చందా 40 రూ॥లు వర్తిస్తుంది,

ఏప్రిల్ మొదటితేదీ తరువాత వచ్చే చందాదారులకి మాత్రం యధాప్రకారం సంవత్సర చందా 60 రూ.లుగా గమనించవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాం.

జ్యోతి

"ఈరోజు పార్వతి రాలేదేం" వెంకట్రావ్ ఆశ్చర్యంగా అడిగేడు భార్యను.

"రాలేదు"

"ఎందుకని?"

"తెలీదు"

"నిజంగా తెలీదా"

". . . ."

"ప్రక్కనే కదా ఇల్లు. కనుక్కొని వస్తాను. నీవసలే చేసుకోలేవు" నవ్వేడు వెంకట్రావ్,

"అవసరం లేదు"

"అదేం"

"అదిరాదు"

"ఎందుకని" కోపంగా అడిగాడు.

"పెద్దదయ్యింది"

"వ్వాట్"

భర్త మొహంలోని ఆశ్చర్యాన్ని సంతోషాన్ని చూసి అసహ్యించుకుంది రాజేశ్వరి.

పెళ్ళయిన వెంటనే మనకీ ఓ ఆడపిల్ల పుట్టివుంటే ఇలాంటి వేడుక మనింట్లోనూ జరిగేది భర్త కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అనేసింది.

"షటప్" అంటూ విసురుగా దొడ్లోకి వెళ్ళిపోయాడు వెంకట్రావ్. వెళ్ళిదానిమ్మ చెట్టు దగ్గర నిలబడ్డవాడు కాస్తా చెట్టు వంక చూసి అదిరిపడి పెద్దగా అరిచాడు "ఏయ్ నిన్నే"

భర్తను గమనిస్తూ వుండిపోయిన రాజేశ్వరి నిర్లిప్తంగా అతని దగ్గరకు నడిచింది. కోపంతో ఊగిపోతున్నాడు వెంకట్రావ్. పళ్ళు పటపటలాడిస్తూ అడిగేడు. "చెట్టుకు కాసిన కాయనేంజేశావ్" అంటూ.

"నేనే త్రెంచి బయట పారేశాను"

అంతే-రాజేశ్వరి చెంప ఛెళ్ళుమంది. ముందుకు తూలి ప్రక్కనే వున్న గోడకు తగిలి క్రింద చతికిలబడింది, నిప్పులు చెరుగుతున్న భర్త కళ్ళలోకి చూసి నీరసంగా నవ్వింది రాజేశ్వరి. ★

రెంటాల హనుమత్ ప్రసాద్

యండమూరి వీరేంద్రనాథ్

సెటైర్

డబ్బు
డబ్బు

(జరిగినకథ)

(ఇంట్లో పిలయినవన్నీ అమ్మేస్తున్నాడు గాంధీ హనుమంతరావు, ప్రియంవదలు జారుకున్నారు ఉద్యోగ ప్రయత్నం గురించి లక్ష్మికీ, గాంధీకీ చిరుయుద్ధం-క్షమాపణలూ సంపత్‌కుమార్‌ని వుద్యోగ విషయంలో సంప్రదించడం గాంధీకి ఇష్టం లేకపోయింది ఈలోగా ప్రియంవద వొచ్చి సెక్సీ ట్రిక్ ప్లే చేసింది ఓ రహస్యంతో-రహస్యం బయట పడింది హనుమంతరావే అల్లావం బీడు ప్రకటనని అండర్‌లైన్ చేసిందని గాంధీ శీలం చెడలేదు-లక్ష్మికి అనుమానం తేలిపోయింది-అప్పుడొచ్చాడు లాలా-మళ్ళీ లక్షలంటూ-చిత్రాతిచిత్రంగా గాంధీ నయాపైసా నష్టపోలేదని తెలిసింది ప్రమాదానికి ముందే పేర్లు అమ్మేశాడు లాలా-గాంధీకి తెలిసిని గాంధీ ఆజ్ఞతో మనసులోనే అస్సలు బిహైండ్ కర్టెన్ ప్లే చేసిన వారికి థాంక్స్ చెప్పుకున్నాడు గాంధీ)

—ఇక చదవండి—

జీవితంలో కొన్ని సంఘటనలు చాలా చిత్రంగా జరుగుతూ వుంటాయి కొన్ని ప్రభావం జీవితాంతం వుంటుంది కొన్ని జీవితగతినే మార్చివేస్తాయి

అప్పటికింకా గాంధీకి డ్రైవింగ్ పూర్తిగా రాలేదు రోడ్ల కూడా పెద్దగా రష్ లేదు అసలు గాంధీ డ్రైవింగ్‌కి పనికిరాడు ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ డ్రైవ్ చేస్తూవుంటాడు ఆ రోజూ అంతే అపతలి వ్యక్తి వచ్చి ముందు భాగానికి తగిలి పడిపోయే వరకూ ఆలోచనల్లోనే వున్నాడు మోచేతులు కొట్టుకపోయి రక్తం వస్తూన్న వ్యక్తిని చూసి కంగారుపడి, రోడ్డుపీద జనం చుట్టూచేరి గొడవచేయక ముందే చెయ్యి అందించి లేవదీసి కార్లోకి తీసుకొచ్చేడు

సారీ చూసుకోలేదు ఆస్పత్రికి వెళ్దాం

అతడి వయసు ముప్పై ఏడూ నలభై మధ్య వుంటుంది అయినా జుట్టంతా తెల్లబడిపోయి తైలసంస్కారం లేక కొబ్బరిపీచులా వుంది క్రాపు దువ్వుకోవాల్సిన కూడా కుట్టుకోలేదు

నాదే తప్పు ఏదో ఆలోచిస్తూ రోడ్డ మధ్యకి వచ్చేసాను" అన్నాడు అతడు

గాంధి ఆ మాట నేను అనాలి ఏదో ఆలోచిస్తూ డ్రైవ్ చేస్తున్నాను' అన్నాడు

'మీరూ ఆలోచిస్తారన్నమాట'

ఆ మాటలు గాంధీకి ఆశ్చర్యం కలిగించాయి 'అదేమిటి-మనిషన్నాక పతివాడూ ఆలోచిస్తాడుకదా" అన్నాడు

ఆ వ్యక్తి అరచేతులవైపు చూసుకుంటూ చాలా సేపు మౌనంగా వుండి-నవ్వుతూ 'అంతేనంటారా? అన్నాడు అతడి మాటల్లో అదోలాటి నిర్లిప్తత ధ్వనిస్తూంది

కారు నెమ్మదిగా వెళ్తూంది 'ఆలోచనల్లోకూడా గడ్డెద్దు చేలో బడటం వుంటుందని నాకింతవరకూ తెలీదు అని మళ్ళీ అతడే అన్నాడు గాంధీకి నవ్వొచ్చింది ఈ పిచ్చివాడిని తొందరగా ఆస్పత్రికి తీసుకెళ్ళి మందు వేయించి పంపిం

చెయ్యాలి.

ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి "ప్రజలు అందరూ గుడ్డి ఎద్దులు అని మీ రెందుకు అనుకుంటున్నారు?" డ్రైవ్ చేస్తూ అడిగాడు గాంధీ.

"అదిగో ఆ షాపువైపు చూడండి" అన్నాడు అతడు. గాంధీ అటు చూసేడు. నోట్ పుస్తకాలకోసం షాపుముందు బారులు తీర్చి నిల్చుని వున్నారు జనం. అందులో ఆశ్చర్యపోవల్సింది ఏదీ కనబడలేదు గాంధీకి. అంతలో అతను అన్నాడు.

"కాగితం పరిశ్రమకి ఆటపట్టయిన ఆంధ్రప్రదేశ్‌లో నోట్ పుస్తకాలకోసం జనం క్యూల్లో నిలబడున్నారు! ఆరు సంవత్సరాల క్రితం రెండు ఫ్యాక్టరీలున్న రాష్ట్రంలో ఇప్పుడు ఎనిమిది ఫ్యాక్టరీలున్నాయి. అయినా కాగితానికి కరువే. దీనం తటికి ప్రభుత్వం పాలసీ, రాజకీయాలు, లంచగొండితనం కారణం అని తెలునుకో లేని ప్రజలు గుడ్డెద్దులు కాక మరేమిటి? ఇలా గంటల తరబడి ఈ షాపులముందు నిలబడడం మానేసి, దానికి సంబంధించిన మంత్రిని ఘెరావ్ చేస్తే మొత్తం రహస్యా లన్నీ బైటపడ్తాయి కదా!"

అప్పుడు చూసేడు గాంధీ అతడివైపు పరీక్షగా! అతడి కళ్ళలో ఈ ప్రపంచం పట్ల నిర్లిప్తత కొట్టొచ్చినట్టు కనబడ్తూంది. కానీ జాగ్రత్తగా పరిశీలిస్తే ఆ నిర్లిప్తత వెనుక అతను నిర్మించుకున్న ఒంటరితనపు సౌధం కూడా కనబడు తుంది అది విజ్ఞానంతో నిర్మింపబడిందా? పెసిమిజం వల్ల వచ్చిందా అన్నది తేల్చు కోవాలి.

"కాగితం మిల్లులతోపాటు ప్రజల వాడకంకూడా పెరిగిందికదా" అన్నాడు గాంధీ.

"ఏం పెరిగింది? మనదేశంలో కాగితం వినియోగం తలకు రెండు కిలోలు. అదే అమెరికాలో ఒక మనిషి ఎంత కాగితం వినియోగిస్తాడో తెలుసా?"

"ఎంత?"

"257 కిలోలు! సిగ్గుపడవలసిన పరిస్థితి కాదా?"

గాంధీ సిగ్గుపడటంలేదు. తన పక్కనున్న వ్యక్తి సామాన్యుడు కాదని అర్థ మయింది. కానీ ఆకారం మాత్రం అందుకు భిన్నంగా వుంది. అది తేల్చుకోవటం కోసం "మీరేం చేస్తూ వుంటారు?" అని అడిగాడు.

"ఊహూ, ఏమీ చెయ్యను. ఒకప్పుడు చేసేవాడిని. ఓ పేపర్ మిల్‌లో ప్లాంట్-ఇన్-ఛార్జిగా. తరువాత తీసేసారు."

"తీసేసేరా? మీరే రిజైన్ చేసేరా!"

"నేను చెప్పుకొనేటప్పుడు ఆ రెండోది చెబ్తే ఎవరూ నమ్మరుగా"

"ఎందుకు రిజైన్ చేసేడు?"

"దండ కారణ్యంలో పెరిగే ఒక రకం ప్రత్యేకమైన యూకలిప్టస్ చెట్టు లోంచి చాలా చౌకగా కాగితం తయారు చెయ్య వచ్చని సూచించాను. వాళ్ళు వప్పు

దుందుభి
సౌభాగ్య సంవత్సరం

ఐదున్నరకోట్ల తెలుగు ప్రజలకు **ఉగాది అతి ముఖ్య**మైన పర్వదినం. ఈ దుందుభి నామ సంవత్సరం మన రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి అనువైన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలుకుతోంది,

రాష్ట్రంలో సాంస్కృతిక కార్యక్రమాలకు చేయూత నివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో కృషి చేస్తున్నది. ఇటీవల భక్త పోతన జన్మస్థలం బమ్మెరలో ఆయన పంచశతి జయంతి ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించడంతో తెలుగు ప్రజలలో మన ప్రాచీన సాహితీ వైభవంపట్ల ప్రత్యేక శ్రద్ధ కల్పించగలిగాము. వరంగల్లులో మహాకవి పోతన స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

భూటాన్ రాజు, మార్చిలో నాగార్జున విశ్వవిద్యాలయంలో బౌద్ధ అధ్యయన పీఠానికి ప్రారంభోత్సవం చేయడం అపూర్వమైన సంఘటనగా అభివర్ణించవచ్చు అనేక శతాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో విజ్ఞాన చంద్రికలను ప్రసరింపజేసిన ఆచార్య నాగార్జునుని సేవలను ఈ సంఘటన గుర్తుకు తెస్తుంది.

మన రాష్ట్రంలో బలహీన వర్గాల ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపర్చి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని సాధించడానికి వీలుగా మన ప్రియతమ ప్రధాన మంత్రి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని నవోత్సాహంతో ముమ్మరంగా అమలు జరుపుతున్నాము.

ఉగాది నుంచి గ్రామస్థాయిలో నిత్యావసర వస్తువుల పంపిణీ ప్రారంభించబడుతోంది. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడంలో ఇది ఎంతగానో దోహదం చేస్తుంది.

అన్ని పట్టణాలు, గ్రామాలలో ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలను అమలు జరుపుతున్నారు. ఈ నూతన సంవత్సరంలో ఈ పథకాలను మరింత వేగంగా అమలు జరుపుతారు.

ఈ సంవత్సరం మార్చిలో దిగువ మానేరు డామ్ నుంచి నీరు విడుదలకు ప్రారంభోత్సవం జరిగింది ఈ విధంగా శ్రీరామసాగర్ ప్రాజెక్టు ఫలితాలు రాష్ట్ర ప్రజలకు అందడం ప్రారంభమైంది.

'దుందుభి' సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సౌభాగ్య సంపదలు సమకూరుస్తుంది.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ,
హైదరాబాదు.

నెం. 5

కోలేదు. రిజైన్ చేసేను.

'ఇంత చిన్న కారణం గానా?"

"వాట్ నాన్సెన్స్ యు ఆర్ టాకింగ్. అది చిన్న కారణమా"

గాంధీ దెబ్బతిని వెంటనే సర్దుకుని అన్నాడు.

'రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల టన్నుల కాగితం తయారవుతూంది. ఎనిమిది మిల్లుల దాకా పని చేస్తున్నాయి. మీరు మీకొత్త ప్రయోగంద్వారా కాగితాన్ని చౌకగా తయారు చేస్తే ఈ మిల్లుల పరిస్థితి ఏం అవ్వాలి?"

'అచ్చు నూటికి నూరు పాళ్ళు కాపిటలిస్టులా మాట్లాడుతున్నారు మీరు" అని మొదటి సారిగా నవ్వేడు అతడు. "చిన్న పిల్లలు చదువుకునే నోట్ పుస్తకాల కుపయోగించే కాగితం ధర టన్నుకు నాలుగు వేల రూపాయలుగా నిర్ణయించింది ప్రభుత్వం. ఒక టన్ను కాగితానికి 5,300 పుస్తకాలు తయారు చేయాలన్న నిబంధన కూడా వుంది. కానీ బ్లాక్‌లో బైట ఆ కాగితం తొమ్మిది వేలకు అమ్ముడు పోతూంది" అతడి కంఠంలో కొద్దిగా ఆవేశం తొంగి చూసింది.

"ఈ కాగితం అక్కడికి ఎలా వెళ్ళి పోతూందో ఎవరికీ అర్థంకాదు. జనం ఇలా క్యూల్లో నిలబడ్తూనే వుంటారు! రెచ్చిపోరు. ఓర్పుతో నిలబడి కొనుక్కుంటారు. నోట్సుపుస్తకాలు తయారుచేసేవాడు పది బినామీ పేర్లతో లైసెన్సులు సంపాదించినా పట్టించుకోరు "అతడు సాలోచనగా అన్నాడు."-నేను పరిశోధించి కనుక్కున్న ఈ చౌక కాగితం మార్కెట్లోకి వస్తే నోటు పుస్తకాల ధర ఒక్కసారిగా పడి పోతుంది. బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకోవటానికి వీలుండదు. రెండు మిల్లులు నిర్వహిస్తున్న ఓ పారిశ్రామిక వేత్త ఏటా ఆర్జించే లక్షల్లక్షల లాభాలు భవిష్యత్తులో ఇక ముందు రావు. 'దొంగతనంగా పేపరు సరఫరా చేయటానికి వీలుండదు. అందుకే ఏదో ఒక వంక బెట్టి నా రిసెర్చి సరి అయింది కాదన్నాడు. నేను రిజైన్ చేసేను."

"ఎవరా పారిశ్రామిక వేత్త?"


"రాజా రామ్మోహనరావు."

స్టీరింగ్ మీద గాంధీ చేతులు బిగుసుకున్నాయి. అనలాతడు సరిగ్గా కంట్రోలు చేసుకోక పోతే ఆక్సిడెంట్ అయ్యేదే. సర్దుకోవటానికి నిముషం పట్టింది. మనసులో అలజడి బైటపడనివ్వకుండా "పేపర్‌ని కంట్రోల్ చేసేటందుకు సెపరేట్ బోర్డు వుండిగా రామ్మోహన్‌రావు ఎలా చేస్తాడు" అని అడిగాడు.

"పేపర్ కంట్రోల్ చేసే బోర్డుని రామ్మోహనరావు కంట్రోలు చేస్తాడు! ఈ యంత్రాంగంలో ఒక్కో బోల్టుని ఒక్కొకరు ఒక్కొరకంగా కంట్రోలుచేస్తారు. కొందరు అధికారం అనే స్క్రూడ్రైవరుతో, కొందరు డబ్బు అనే రెంచీతో"

"భలే మాట్లాడతారే. ఇంతకీ మీపేరు చెప్పలేదు."

కారు మలుపు తిరుగుతూంది. "విద్యార్థి" అన్నాడతడు. అంతలో కారు



అటు తిరగటం చూసాడు. "ఇక్కడ ఆపండి. నేను దిగిపోతాను ఆస్పత్రికి ఎక్కడికీ వద్దు."

"మనం ఆస్పత్రికి వెళ్ళటంలేదు"

"మరి ఎక్కడికి వెళ్తున్నాం?"

"మా ఇంటికి"

○ ○ ○ ○

"మళ్ళీ ఇంకో ట్రాప్‌లో పడ్తున్నావ్. ఆతడు రాజా రామ్మోహనరావు తాలూకు మనిషేమో" అంది లక్ష్మి అనుమానంగా.

గాంధీ నవ్వేడు. "నాకూ ఆ అనుమానం వచ్చింది. కానీ రిస్కు తీసుకోదల్చుకున్నాను."

"ఒకసారి అనుభవమయ్యాక కూడానా?"

అతడి మొహంలో నవ్వు మాయమైంది. "నిజమే" అన్నాడు. —ఒకసారి అనుభవమైంది. కానీ ఏ రిస్కూ తీసుకోకుండా ఎలా? ఆలోచించు లక్ష్మీ-నా పందెం యాభై లక్షలూ సంపాదించటం ఒకటేకాదు. ఆ గడువులోపులో రామ్మోహనరావ్‌కి బుద్ధి చెప్పటం కూడా. అంత పెద్దపనికి పూనుకున్నప్పుడు-ఈమాత్రం రిస్కు తీసుకోవాలి. తప్పదు."

ఆ తరువాత రెండ్రోజులపాటు గాంధీ ఆలోచిస్తూ గడిపాడు ఒంటరిగా.... తనలో తనే... ఒక పథకం ఆలోచిస్తూ....

చాలా అపాయకరమైన ప్లాన్ అది!

ఏమాత్రం బెడిసికొట్టినా-ఎక్కడ కొద్దిగా తేడా వచ్చినా మొత్తం నాశనమవా ల్సిందే!

కానీ అతను రిస్కు తీసుకోదల్చుకున్నాడు.

తను ఎదుర్కోబోయే వ్యక్తి సామాన్యుడు కాదనీ-తను ఎలా ప్లాన్స్ వేస్తాడో-అంతకన్నా రెట్టింపు తెలివితో అతడూ తనమీద పథకాల్ని ప్రయోగిస్తాడనీ గాంధీకి తెలుసు. అంతేకాదు తనకన్నా అతడికి జీవితంలోనూ-డబ్బు వ్యవహారా ల్లోనూ ఎక్కువ అనుభవం వుందని కూడా తెలుసు.

-అతడా రెండ్రోజులూ రామ్మోహనరావు గురించి పూర్తిగా స్టడీ చేశాడు. అతడి వివరాలూ-ఎక్కడెక్కడ ఎంత పెట్టుబడి వున్నదీ-అంతా....అయితే బ్లాక్ మనీ విషయం తెలియలేదు. దానిగురించి గాంధీ అంతగా పట్టించుకోలేదు కూడా. అతడి పథకానికి అది అనవసరం.

తను రామ్మోహనరావు గురించి ఎలా స్టడీ చేస్తున్నాడో తనగురించి అతడూ అలాగే స్టడీ చేస్తున్నాడని గాంధీకి తెలుసు. అయితే తనగురించిన రోజువారీ వివరాలు సేకరించడానికి తన ఇంట్లో నియమింపబడిన గూఢచారి హనమంతరావు అని తనకి తెలియటం లాభదాయకమైనది.

"డబ్బంతా బాంకులో వేసుకొని కూర్చున్నారేమిటి? మీలాంటి తెలివైనవాళ్లు ఇలా ఖాళీగా వుండటం ఏమీ బావోలేదు" అన్నాడు హనుమంతరావు,

"నేను ఖాళీగా లేనే. ఒక పెద్ద ప్రాజెక్టు వర్కు చేస్తున్నాను."

"ఏమిటది" ఆతృతగా అడిగాడు.

"ఒక పేపర్ మిల్లు"

"పేరు?"

"మీ చెల్లెలి పేరే. లక్ష్మి పేపర్ మిల్స్" గాంధీ హనుమంతరావు మొహం కేసి తాపీగా చూస్తూ అన్నాడు. ఆ వార్త వెంటనే రామ్మోహనరావుకు చేరుతుందని తెలుసు....చేరింది కూడా.

17

"ది శివకైలాస్ బ్యాంక్ లిమిటెడ్" పదిహేను సంవత్సరాలక్రిందట స్థాపింప బడింది. చాలా చిన్న బ్యాంకు అది. మొత్తం డెబ్భైదాకా బ్రాంచీలున్నాయి అంతే.

ఈ చిన్నచిన్న బ్యాంకుల వ్యవహారాలు గమ్మత్తుగా వుంటాయి. వీటికీ మామూలు పెద్దబ్యాంకులకున్న వరవడే వుంటుంది. ప్రజలు వీటిలోకూడా బాగానే డబ్బు దాచుకుంటారు. దాదాపు యాభై లక్షల పెట్టుబడితో వున్న శివకైలాస్ బ్యాంకు డిపాజిట్లు ముఫ్పై కోట్లదాకా వున్నాయి

అయితే ఇక్కణ్ణుంచే అసలు నాటకం ప్రారంభం అవుతుంది. అది చూడా లంటే అప్పుల పట్టికవైపు చూడాలి. అందులో చాలాభాగం డైరెక్టర్ల బంధువులకి



ఇన్‌డైరెక్టుగా వారికి ఇంటరెస్టు వున్న సంస్థలకీ కేటాయింపబడి వుంటుంది. ఒక రకంగా చూస్తే-ఇదంతా-తమకోసం-తము స్థాపించుకున్న-తమే నడుపుకుంటున్న సంస్థ! మరి ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం అంటే నిర్వచనం అదేకదా!! డబ్బు మాత్రం ప్రజల్నించి వస్తూవుంటుంది. ప్రజలకేమీ తెలీదు. అసలు ఇలాంటి విషయాలు తెలుసుకునేదాకా వారి ఐ. క్యూ. పెరగలేదు. అందుకే గొర్రెల మందలాగా 5% వడ్డీకి 6% వడ్డీకి తమ డబ్బు దాచుకుంటూ వుంటారు వారు చెప్పుకునే కారణం ఒకటే. అక్కడైతే తమడబ్బు భద్రంగా వుంటుంది. వడ్డీకూడా వస్తుంది. ఇన్‌ఫ్లేషన్ గురించీ కొంచం తెలిపితేటలు వుపయోగించి వడ్డీకన్నా నలుగైదు రెట్లు ఎక్కువ డబ్బు సంపాదించటంగురించీ వాళ్ళు ఆలోచించరు. ప్రజల్లో అజ్ఞానం ఇలా వున్న కొద్దీ తెలివైనవాడు తన ఆస్థుల్ని పెంచుకుంటు నే వుంటాడు. ఎన్ని విప్లవ గీతాలు వ్రాస్తే ఏం లాభం ?

చిత్రం ఏమిటంటే శివకైలాస్ బ్యాంక్‌కి దాదాపు పది సంవత్సరాల్నుంచీ పెద్దగా లాభాలు లేవు. అందుకే వందరూపాయల షేరు యాభైకి అమ్ముడుబోతోంది. కానీ ఇవన్నీ పైకి కనబడే అంకెలు మాత్రమే. బ్యాంకు యజమాన్లు పన్ను ఎగవేతకోసం తమ నిల్వల్ని ఈ బ్యాంకు షేర్ల రూపంలో దాచుకుంటున్నారు. తిరిగి అప్పురూపంలో తీసుకుంటున్నారు. ఎంతో జాగ్రత్తగా నిర్వహింపబడ్తున్న ఈ (చీకటి) వ్యాపారానికి ప్రభుత్వం మద్దతు చాలా వుంది.

ఇలా సజావుగా సాగిపోతున్న యంత్రాంగానికి ఒక్కసారి బ్రేక్ వచ్చినట్టు అయింది కొత్త ప్రధానమంత్రి పదవిలోకి రాగానే ఈ చిన్నచిన్న బాంకుల్ని

జాతీయం చేస్తారు అన్న రూమరు వ్యాపించింది. షేరు ధర రెండు వందలయింది. (జాతీయానికి ముందు ధర ఎందుకు పెరిగింది అన్న విషయం వివరించాలంటే అదో గ్రంథం అవుతుంది. ఆ వివరాలు వద్దు) యాజమాన్యం ముందు కొద్దిగా కంగారు పడింది.

కానీ 'మంచి' మార్పుని దేశంలో తెలివైనవాళ్లు అంత తొందరగా రానివ్వరు. ఆ పార్టీని పడగొట్టారు ప్రధానమంత్రి దిగిపోవలసి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కొత్తపార్టీ కాపిటలిస్టు వాసన వున్నది. దాంతో షేరు ధర మళ్ళీ నలభైకి దిగిపోయింది.

ఈ చిన్న కుదుపుతప్ప దేశమూ-దేశంలో రాజకీయాలూ మామూలుగానే సాగిపోతున్నాయి. ప్రజలు మామూలుగానే మోసం చెయ్యబడుతున్నారు.

ఒక్క శివకైలాస్ బ్యాంక్ వ్యవహారాల్లో మాత్రం ఈ 'కుదుపు' చిన్న మార్పుని తెచ్చింది.

ఆ బ్యాంకు పెట్టుబడినీ, వ్యవహారాల్నీ ఇద్దరు డైరెక్టర్లు కంట్రోలు చేస్తున్నారు. యాభై లక్షల పెట్టుబడిలోనూ దాదాపు ముప్ఫై లక్షలు వాళ్ళవే. మిగతా ఇరవై లక్షలూ అమాయక జనాలవి. ఎప్పుడో కొనుక్కున్న షేర్లని ఏం చెయ్యాలో తోచక కొట్టుమిట్టులాడే ప్రజలవి.

అందులోనూ షేరు ధర నలభై అయింది.

ఆ సమయంలో దాదాపు సగం షేర్లను ఒక వ్యక్తి కొనుక్కుని వాళ్ళని రక్షించావురా భగవంతుడా అనుకొనేట్టు చేయటం జరిగింది.

ఆటోమాటిక్‌గా ఆ వ్యక్తి డైరెక్టర్ అవటంకూడా జరిగింది. ఆ వ్యక్తిపేరు ఎన్. ఎల్. త్రిపుర.

o o o o

"మీ బ్యాంకుకి కొత్త డైరెక్టర్ వచ్చిందనుకుంటా" అని అడిగాడు రామ్మోహనరావు.

బ్యాంకు మిగతా ఇద్దరు డైరెక్టర్లూ కూర్చొనివున్నారు. పార్టీ జరుగుతోంది అక్కడ. డబ్బున్నవాళ్ళ ఇళ్ళల్లో పార్టీ అంటే విస్కీ బ్రాందీలు ప్రవహిస్తాయని-సినిమాల్లోలా వుంటుందనీ చాలామందికి దురభిప్రాయం వుంది. పెద్దపెద్ద స్థానాల్లో వున్నవాళ్ళూ రెండుచేతుల్లోనూ డబ్బు సంపాదిస్తున్నవాళ్ళూ తాగరు. రామ్మోహన్ కూడా అంతే. వూరికే చేతిలో గ్లాసు పట్టుకుని-పార్టీ పూర్తయ్యేవరకూ ఒక్క పెగ్‌తోనే సరిపెడ్తాడు.

"ఎవరా డైరెక్టరు?"

"త్రిపుర అని నార్త్ ఇండియన్" అన్నాడు టాటా వాలా. ఇద్దరు డైరెక్టర్లలో అతనొకడు.

ఇంకో డైరెక్టరు ఫెర్నాండెజ్. వీళ్ళిద్దరూ ఒకప్పుడు టి. ఎఫ్. టి. కంపెనీ



పెట్టి గాంధీని దాదాపు బజారుపాలు చేసినవాళ్ళు

"డైరెక్టర్‌గా బైట వాళ్ళని ఎందుకు రానిచ్చారు? మన వాళ్ళానే ఎవర్ని చూడ లేక పోయారా?" రామ్మోహనరావ్ అడిగాడు

"అబ్బే ఆవిడ మన వ్యవహారాల్లో పెద్దగా కల్పించు కొనేది కాదు సాబ్, వాళ్ళ నాన్న పెద్ద ఆయిల్ కంపెనీ ఓనరు విదేశాలకి వెళ్ళ బోయే ముందు అనుభవం వస్తుందని ఇక్కడ జేర్పించాడు"

"ఈవివరాలన్నీ నీకెలా తెలిసినయ్? అప్పుడే ఆ విడ తో 'దోస్తీ' ప్రారంభించావా?"

టాటా వాలా గతుక్కుమని 'అబ్బె లేదు రావ్ సాబ్' అని నవ్వేడు టాటా వాలాకి ఆడవాళ్ళ వీక్‌నెస్ వుంది అయితే దయాబిటిసూ, బి పీ వుండటం వల్ల కేవలం మాటల్లోనే ఉద్రేకమూ సంతృప్తీ కూడా పొందుతూ వుంటాడు సిజానికి పది రోజుల ముందే అతడు త్రిపురతో డిన్నర్ తీసుకున్నాడు

"నాల్గయిదు నెలలు కేవలం ఎక్స్‌పీరియన్సు కోసం ఇక్కడ పని చెయ్యమన్నారు నాన్నగారు అంతే తప్ప ఈ బ్యాంకు వ్యవహారాల్లో నాకేమీ పుత్సాహం లేదు ఏదో మీలాంటి వాళ్ళ కింద పని చేస్తే-అనుభవమొస్తుందనీ -అరె-ఆదేపటి- కొంచం కూర వడ్డించుకోండి-ఆగండి-నేనువడ్డిస్తాను"

"అబ్బె-వద్దు"

వద్దంటే ఎలా గండీ-" అని చొరవగా వడ్డించింది

"నే నొక్కత్తినే ఆడపిల్లను తన వ్యవహారన్నీ నన్నే చూడమంటున్నారు- నాన్నగారూ దానికి మొదటి మెట్టో ఈ డైరెక్టర్ షిప్? ఏదో మీరంతా వున్నారు కాబట్టి కొద్దిగా ధైర్యం లేకపోతే ఈ వయస్సులో నేను డైరెక్టర్ నేమిటి?"

"వయసుకీ పదవికీ సంబంధంలేదు "

"అంతేనంటారా థాంక్స్" అంటూ నవ్వింది చల్లటిగాలి వీచినట్టయింది టాటావాలాకి పావు స్పృహ పోయింది

'యు పి లో ఒక నూనె కర్మాగారం పెడ్దామనుకుంటున్నాను మీ నాన్న గారితో మాట్లాడాలి" ఆ ఆహ్లాదకరమైన వాతావరణంలో కూడా అతడు బిజినెస్ మర్చిపోలేదు

"తప్పకుండా" అంటూ ఆమె ఫోర్కుతో ముక్కలు వడ్డించసాగింది పైటచెరగు చేతిమీదుగా జరి-ఫాన్‌కి ఎగిరి అతడి వేళ్ళని స్పృశింపింది అక్కణ్ణుంచి వచ్చే సెంటుగాలి అతడిని జోకొట్టింది సగం స్పృహ పోయింది

ఈ అమ్మాయి తనకి దగ్గరగా వచ్చేస్తే—ఈమె తండ్రి చచ్చిపోతే—తన వ్యవహారాలన్నీ చూడమని ఈమె తనని కోరితే—లక్షల్లక్షలాస్తిగల అమ్మాయికి గార్డియన్ అయితే అన్నంత వరకూ వెళ్ళింది అతడి ఆలోచన

ఆమె గారంగా "అనుభవంలేక ఏమైనా తప్పులు చేస్తే మీరు కోప్పడకూడదు ప్లీజ్' అంది

అతడు నొచ్చుకుంటూ 'మీరూ మాలాగే ఒక డైరెక్టరు త్రిపురాదేవి! మిమ్మల్ని మేం కోప్పడటమేమిటి? ఫెర్నాండజ్‌కి కూడా చెప్పాను" అన్నాడు

"వొద్దొద్దు మనం ఇలా డిన్నర్ తీసుకున్నట్టు ఆయనకి తెలియనివ్వకండి, అలా చేరి చేరి మానాన్న గారికి తెలిసిందంటే బావోదు ఆయన చాలా పూర్వకాలపు మనిషి ఆదీగాక—" అంటూ వాక్యం పూర్తి చెయ్యకుండా నవ్వింది ఆనవ్వుతో ముప్పాతిక స్పృహ పోయింది

ఆమె అడిగింది-- 'మన బ్యాంకులో రామ్మోహన్‌రావ్‌గారికి వాటా వున్నదా"

"డైరెక్టుగాలేదు ఆయన కేవలం మన దగ్గర అప్పు తీసుకున్నాడంతే రికార్డుల ప్రకారం! మిగతాది మీకు అర్థమయి వుంటుంది "

డైరెక్టర్లకి బ్యాంకు డైరెక్టుగా అప్పు ఇవ్వకూడదు అందువల్ల అతడు తెర చాటున వుండి తోలు బొమ్మల్లా మిగతావాళ్ళని ఆడిస్తాడన్న మాట

"రామ్మోహన్‌రావుగారు మీక తెలుసా" అడిగాడు

"మానాన్నగారికి తెలుసనుకుంటా" అంది

"ఇక వెళ్దామా"

"ష్యూర్"

అతడు బిల్ ఇవ్వబోయాడు, 'ప్లీజ్-ఇదినా ఆనందం కోసం " అంటూ సుతారంగా అతడి చెయ్యిని పక్కకితీసి, బిల్ పేజేసింది ఆస్పర్శతో అతడికి

పూర్తిగా స్పృహ తప్పింది

"వాళ్ళ నాన్నగారు కూడా మీకు తెలుసనుకుంటా, తను చెప్పింది"

"ఎవరాయన?" అన్నాడ రామ్మోహన్‌రావు 'పేరేమిటట"

"పేరడగలేదు."

"ఆవిషయం అలా వుంచండి ఒక ముఖ్యమైన సంగతి తెలిసింది గాంధీ గురించి—

'ఏమిటి"

"దండకారణ్యానికి వంద కిలో మీటర్ల దూరంలో అతడో పేపరు ఫ్యాక్టరీ పెడ్తున్నాడు చాలా రహస్యంగా పేపర్ వర్క్ జరుగుతూంది అయితే, ఈ పేపర్ మిల్ కోసం అతడు మనదగ్గరకి—అంటే శివశైలామ్ బ్యాంక్ దగ్గరకి అప్పుకి వస్తున్నాడ దాదాపు యాభై లక్షలకి " రామ్మోహన్‌రావు చెప్పటం ఆపేడు

"ఈ వ్యవహారంలో అతడు దెబ్బతినేట్టు చూడాలి అంతేగా" అన్నాడు టాటావాలా "—పూర్తిగా మట్టిగొట్టుకు పోవాలి"

'ఏముంది మనం ఋణం ఇవ్వకపోతే సరి" అన్నాడు ఫెర్నాండెజ్

రామ్మోహన్‌రావు నవ్వి "మనం ఇవ్వకపోతే ఇంకో బ్యాంక్‌కి వెళ్తాడు మనం ఎలా ఆపుచేస్తాం?" అన్నాడ ఫెర్నాండజ్ దెబ్బతిన్నట్టు చూసేడు,

"గాంధీ మనదగ్గిరే వుండేటట్టు చూసుకోవాలి కానీ అప్పు శాంక్షన్ చెయ్యకూడదు ఆశచూపించాలి బాగా తిప్పాలి నానా ఇబ్బందులూ పెట్టాలి, ఈలోపులో మిగతా అప్పులు వాళ్ళు—ఫైనాన్షియల్ ఇన్స్‌స్టిట్యూషన్లూ అతడిమీద వత్తిడి తీసుకు రావాలి తబ్బున సాధన అంత సులభం కాదని అతడ పిచ్చెక్కి పారిపోవాలి"

'మంచి ఆలోచన—"

'అతడు పెట్టబోయే పేపర్‌మిల్ తాలూకు అప్లికేషన్ వచ్చే బోర్డు మీటింగ్‌కి వస్తూందని హనుమంతరావు చెప్పాడు. దాని పేరు 'లక్ష్మి పేపర్ మిల్స్" దాన్ని తొక్కి పెట్టండి"

o o o o o

ఆ తరువాత వారం రోజులకి బోర్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ జరిగింది

పదింటికి ఎయిర్ కండిషన్ రూమ్‌లో

త్రిపుర-టాటావాలా-ఫెర్నాండజ్ కూర్చొని ఒక్కో అప్లికేషనూ చూస్తున్నారు మిగతా వాళ్ళు వున్నా లేనట్లే

లక్ష్మి పేపర్ మిల్స్ వంతు వచ్చింది

"దానిమీద ప్రోజెక్టు రిపోర్టులు ఇంకా విపులంగా కావాలి, వచ్చే మీటింగ్ లోపులో ఇవ్వమని అడుగుదాం." అన్నాడు టాటావాలా

"అలాగే-ఈ గాంధీ అనే వాడి ఆనుల పటిక కూడా" అన్నాడ ఫెర్నాండజ్

ఆఫైలు మూసెయ్య బోతూ

"ఆరెండూ కండిషన్స్‌గా పెట్టి అప్పు మంజూరు చేద్దాం" అంది త్రిపుర ఫెర్నాండజ్ చేతులు మధ్యలో ఆగిపోయాయి ఇద్దరూ ఆమె వైపు చూసేరు ముందు తేరుకుని "వద్దొద్దు" అని కంగారుగా అన్నాడ. టాటావాలా "ఇ త డి కి అప్పు మంజూరు చెయ్యటానికి వీల్లేదు"

"ఏం? ఎందుకని ? ఇంతకు ముందు కొన్ని చేసేంగా ఇలా "

"కానీ ఇవి యాభై లక్షల అప్పు! " అన్నాడు ఫెర్నాండజ్

"అంత అప్పు ఎవరో అనామకుడైన గాంధీకి ఎలా ఇస్తాం? అ త డి ఆస్తి వివరాలు కావాలి"

"కానీ ఇంత వివరంగా ప్రతీ కేసూ అడగటం లేదే మనం" అని త్రిపుర టాటావాలా వైపు తిరిగి "మీరే మంటారు?"అని అడిగింది

టాటావాలా ఇబ్బందిలో వడ్డాడు ఆమెకి ఎదురు చెప్పలేడు ముగ్గురు డైరెక్టర్లలో ఎటు ఓటు వేస్తే అటు నెగ్గుతుంది.

అతడో నిర్ణయానికి వచ్చినట్టు ముందుకు వంగి "మీదగ్గిర దాచేదేముంది త్రిపురా దేవీ- ఆ గాంధీ అనే వాడికి మనం అప్పు ఆలస్యంచేసి- ఏడిపించాలి అదీ రామ్మోహనరావ్‌గారి కోర్కె" అన్నాడు

"ఏం? గాంధీకీ, రావుగార్కీ పాత వైరాలున్నాయా?"

'మీరు బాగా అర్థం చేసుకున్నారు' అన్నటు ఆమెవైపు చూసేడు టాటావాలా "అంతేనా" అన్నట్టు ఆమె ఫెర్నాండజ్‌వైపు చూసింది అతడూ తలూపేడు ఆమె చేతిలో కాగితాలు బల్లమీద పెడ్తూ బాధగా "మీరు ఈ విషయం నాకెందుకు చెప్ప లేదు? నేను మీలో ఒకదాన్ని కాదు అన్న అభిప్రాయం మీకు వున్నట్టుంది" అంది

టాటావాలా నొచ్చుకుంటూ "అబ్బె-అదికాదు. త్రిపురాదేవీ-ఈ రాజకీయాల్లో మిమ్మల్ని బాధపెట్టటం దేనికి అనీ" అన్నాడు ఆమె బాధపడ్తే తను చూడలేనన్న భావాన్ని అతడ. తన మొహంలో దాచుకోలేదు

"సరే-ఇక ఆ విషయం వదిలిపెడ్దాం! ఆ గాంధీని సంవత్సరంవరకూ ఓప్పే బాధ్యత మనం తీసుకుందాం-ఒకే"


"రామ్మోహన్‌రావుగారు చాలా సంతోషిస్తారు" ఆనందంగా అన్నాడు టాటా వాలా.

మిగతా అప్లికేషన్లు చూడటం మొదలైంది

అరగంట తర్వాత వచ్చిన మరో ఫైలు జి టి. హెచ్. లిమిటెడ్‌ది అదీ పేపర్ మిల్లే

"ఇదేమిటి? మరో మిల్లా?" నిరాసక్తంగా అన్నది.

డైరెక్టర్లు చదవటం ప్రారంభించారు యాభై లక్షల్తో ప్రారంభింపబడ్తూన్న మిల్లు, అదీ దండకారణ్య సమీపంలోనే



"ఇదీ మనకు లాభించేది కాదు" అన్నాడు ఫెర్నాండజ్. "డైరెక్టర్లు కొత్త వాళ్లు-పెద్ద ఆస్తులు కూడా లేవు. ఎందుకు అప్పు ఇవ్వటం?"

"నేనూ అలాగే భావిస్తున్నాను"

త్రిపుర కుర్చీవెనక్కి వాలి-"ఆ గాంధీ తన పరిశ్రమమీద ఇప్పటికి ఎంత పెట్టుబడి పెట్టి వుంటాడు?" అని అడిగింది.

"దాదాపు లక్ష" అన్నాడు ఆమె మళ్ళీ గాంధీ ప్రసక్తి ఎందుకు తీసుకు వచ్చిందో అర్థం కాక.

"అతడు పెట్టదల్చుకున్నదికూడా దండకారణ్యం దగ్గరేగా"

"అవును"

ఆమె ఒక క్షణం మౌనంగా వుండి, "ఈ మిల్లుకి మనం అప్పిచ్చి-తొందర చేస్తే-దీని పక్కనే పెట్టబోయే గాంధీని దెబ్బతీసినట్టేగా. ఆ ప్రాంతంలో పెరిగే యూకలిప్టస్ నంతా ఈ మిల్లే వాడుకుంటుంది కాబట్టి-గాంధీ ఇప్పటివరకూ పెట్టిన లక్షా నష్టపోయినట్టేగా...." అన్నది.


వాళ్ళకీ సంగతి ఇప్పటివరకూ తోచనందుకు నాలుక కర్చుకుని, శ్రోతలిద్దరూ మొహామొహాలు చూచుకున్నారు.

"అద్భుతమైన ఆలోచన" అన్నాడు టాటావాలా, నిజమే అన్నట్టు తలూపేడు ఫర్నాండజ్. నిజంగా గాంధీని దెబ్బతియ్యాలంటే అతడికన్నా ముందు ఇంకొకరిచేత దాన్ని పెట్టించటమే! జి. టి. హెచ్. కంపెనీకి యాభై లక్షలు మంజూరు చేయబడింది.

త్రిపుర నవ్వుతూ—"ఎవరో ఆ గాంధీ అనే అతడిమీద వగ తీర్చుకోవటం కోసం ఈ కంపెనీకి అప్పు ఇస్తున్నాం. ఇంతకీ ఇదెవరిది?"

ఫైలు పరిశీలనగా చూసి, "ఎవరో విద్యార్థి అట!" అన్నాడు ఫెర్నాండజ్, " .ఎవడో నక్కని తొక్కి వచ్చాడు మన దగ్గిరకి " (ఇంకావుంది)

పాపాయికి పుట్టుకతోనే మీరిచ్చిన కానుక- 3 నెలలకు సరిపడే ఐరన్



3 నెలలు నిండాక, కేవలం పాలే అతడికి కావలసిన ఐరన్‌ను సమకూర్చలేవు

అతడికి ఇవ్వండి **ఫారెక్స్** పుష్కలంగా ఐరన్ గలది

"తల్లినుంచి పెద్ద ఐరన్ నిల్వతో సహా పుడతాడు పాపాయి అయితే పుట్టిన తర్వాత ఈ నిల్వ క్రమేపీ తరిగిపోతుంది పాలు మంచి ఆహారమే అయినప్పటికీ, ఐరన్ లేనందువల్ల అది సంపూర్ణ ఆహారం కాదు అందుకే పాపాయికి ఐరన్ గల ఆహారాలు కావాలి"

డాక్టర్ సుభాష్ సి ఆర్య "ఇన్‌ఫేంట్ అండ్ చైల్డ్ కేర్ ఫర్ ది ఇండియన్ మదర్"

డాక్టర్లు ఫారెక్స్ ఎందుకు సిఫార్సు చేస్తారు?

ఫారెక్స్‌లో పుష్కలంగా ఐరన్ కూడా ఉంది—అది మీ పాపాయి రక్తానికి, అతడి శరీర ఆరోగ్యానికీ, అతడి పెరుగుదలకూ, వికాసానికీ అతి ముఖ్యం






డాక్టర్లు సిఫార్సు చేస్తారు ఫారెక్స్
సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదల కోసం పాపాయికి అవశ్యమైన ఘన ఆహారం

CASGLF-30-163 T

జ్యోతి-భాగ్యలక్ష్మి ...రి-కథల పోటీలో కన్సొలేషన్ బ...తి పొందిన కథ



"పిల్లలు జాగ్రత్త స్వప్నా! ...
ఒప్పుకుంటే కేబులివ్వు. ... తాలు పంపిస్తాను. తిరుగు ప్రయా... మనతోపాటు తీసుకురావచ్చు." అ...యంగా అన్నాడు సుధాకర్.

"అలాగే!" అంది స్వప్న నిర్లిప్తంగా.

"నువ్వు తొందరగా వచ్చేయాలి డాడీ!

"అవును డాడీ!"

"మంతెండ్ కి వచ్చేస్తాగా-హావ్ ... టైమ్ విత్ గ్రాండ్‌పా అండ్ ... మా!"

"యస్ డాడీ!"

"యస్ డాడీ!"

ఆమెరికాలో పుట్టి పెరిగిన ఆ పిల్లలకి ఇండియా వెళ్లాలన్న సంబరం చూసి మరోసారి తృప్తిగా ఆనందించేడు సుధాకర్. స్వప్న పరధ్యాన్నంగా చూస్తూ నిల్చుంది భర్తనీ పిల్లల్నీ-

"నిన్నే స్వప్నా! ఏం మాట్లాడకుండా ఉండిపోయావు?"

"ఏం లేదే!" నవ్వబోయింది.

"ఎడబాటు కష్టమనా?"

"అది కాదండీ!"

"మరి ...?"

"సుమిత్ర నామాట వింటుందా అని"

"ఒకటి గుర్తు పెట్టుకో-వింటే, తను నీ మాటే వింటుంది. కాబట్టి జస్ట్ డోంట్ వర్రీ-ఒకే"

"ఓకే!" తృప్తిగా నవ్వింది స్వప్న!

ం ం ం

"హల్లో సుమిత్రా, ఎలా ఉన్నావే!" ఆప్యాయంగా రెండు చేతులూ పట్టుకుని ఊపేసింది స్వప్న గబాల్న సీట్లోంచి లేచి....ఎదురుగా వస్తున్న యువతిని పట్టుకుని-

చిరునవ్వుతో సమాధానమిచ్చింది ఆ అమ్మాయి "మీరు పొరబడుతున్నారు. నేను సుమిత్రను కాను శ్యామలని।"

"సో....సారి!"

"ఇట్సోకే!"

చుట్టూ చూసింది. ఇద్దరు ముగ్గురి సంఘటన్ని కళ్ళప్పగించి చూస్తుండడంతో సిగ్గు పడిపోయింది స్వప్న.

ప్లేన్ సాగిపోతోంది.

వెనగ్గా తొంగి చూసింది శ్యామల తన గురించి ప్రక్క సీట్లో కూర్చున్న వ్యక్తికి చెబుతోంది. బహుశా అతగాడామె భర్త కాబోలు.

"బాధపడకు స్వప్న! బీ ఛీర్‌ఫుల్ నువ్వే నీరు కారిపోతే, పాపం సుమిత్ర మరింత తల్లడిల్లి పోతుంది. టేకిట్ ఈజీ" లాలనగా మాట్లాడిన సుధాకరే కళ్ళ ముందు మెరుస్తున్నాడు. సుధాకర్ రాకుండా తన్నీ పిల్లల్నీ ఇండియా పంపడం అతనికి సుతారము ఇష్టం లేదు. కాని ఎక్కువ రోజులు శెలవు లేనందువల్ల ముందుగా తన్ని పిల్లల్నీ పంపుతూ, తను వెనకాల వస్తానన్నాడు.

"చదువుకున్న దానివి; లోకజ్ఞానం ఉన్న దానివి: నీకు తెలియదని కాదు, అదృష్టం దురదృష్టం అన్నది దేవుడు నొసటి మీద స్పష్టంగా రాసేస్తాడు. మమతా ఆత్మీయతలకి అతీతులం కాలేని మనం జరిగిన దాన్ని ఒకక్కప్పుడు సరి పెట్టుకోలేక పోవడమే ఈ బాధకి కారణం."

సుధాకర్ అలా అంటూంటే—

"మీరేమన్నా అనండి - దేవుడికి దయ లేదు, ఘోరం జరిగిపోతూంటే చూస్తూ, ఊరుకున్నాడు."

అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ, గుండెల మీదకి వాలిపోయేది.

ం ం ం

"సుమిత్రా!"

"సారీ ఐయామ్ జయంతీ!"

"వెరీ సారీ నా ఫ్రెండనకొని...."

"ఫరవా లేదు లెండి. అయినా అనుకోకుండా ఇలా తెలుగు వాళ్ళం తటస్థ పడటం నా అదృష్టం అనుకోవాలి.

సిగ్గుపడుతూనే నవ్వింది స్వప్న అచేతనంగా!

ఇన్ యువర్ బ్యాగేజ్-మీరు వెళ్ళచ్చు!"

ం ం ం

"వచ్చి పూటన్నా గడవలేదు.... అప్పుడే ప్రయాణమా?"

"అవునమ్మా నేను వెంటనే బెజవాడ వెళ్లాలి-సుమిత్రని చూడాలి!"

"అదికాదమ్మా ప్రయాణ బడలికన్నా తీరకుండా...."

"అమ్మా! ప్లీజ్, అడ్డు చెప్పకు-"

"నువ్వొచ్చావంటే ఇల్లెంత సంబరంగా ఉందో చూడ.. నీకోసమే వచ్చారు మనవాళ్ళంతా శెలవలు పెట్టుకుని-మా తల్లివి కదూ...."

"అమ్మా.. "

"అవునమ్మా, సుమిత్ర ఎక్కడికీ వెళ్ళదు....నా ట విను!"

"అమ్మా, నేనసలు నరాసరి బెజవాడే వెళ్ళేదాన్ని తెలుసా డైరెక్ట్ ఫ్లయిట్ వుంటే....?"

"నీతో వాదించలేనమ్మా, సరే-నీ ఇష్టం?" మళ్ళీ ఎప్పుడు వస్తావు?"

"నాలుగు రోజులలో వచ్చేస్తా!"

"నాలుగు రోజులా....?"

"నిజానికి దానిదగ్గరో వారం రోజులన్నా ఉండాలనుకున్నానమ్మా! కానీ అన్నయ్యలూ వదిన్లూ....పిల్లలూ అంతా వచ్చేరు కాబట్టి... నాలుగు రోజులతో సరిపెట్టుకుని వచ్చేస్తా, నరేనా!"

"నీ మాట కాదన్లేను గానీ....కుమిలి కుమిలి అది ఏడుస్తూంటే నువ్వు తట్టుకోలేవు స్వప్నా?"

"నిజమే కుమిలి కుంగిపోతోందది. నన్ను చూస్తే మరీ తల్లడిల్లిపోతుంది, కానీ అలా అనుకుంటూ దూరంగా మెదలగలమా?"

"నరేనమ్మా నీ యిష్టం....?"

ం ం ం


రైలు ఎంత వేగంగా నడుస్తున్నా నత్తనడక నడుస్తున్నట్టే అనిపిస్తోంది స్వప్నకి. అలిసిపోయిన పిల్లలిద్దరూ నిద్రపోతున్నారు. వాళ్ళని చూస్తుంటే స్వప్నకి మళ్ళీ సుమిత్రే స్మృతిలో మెదిలింది.

సుమిత్రకి దాదాపు ఇదే వయసు పిల్లలు!

"భగవంతుడు సుమిత్ర నన్యాయం చేశాడు. రెండో కాన్పై నెల తిరగలేదు-భర్త బస్సు యాక్సిడెంట్‌లో పోయాడు. ఏమిని ఓదార్చగలం....? జీవచ్ఛవంలా తయారైంది!"-సంవత్సరంన్నర క్రితం తల్లి రాసిన ఉత్తరం చూసి స్థాణువై పోయింది. సరిగ్గా ఆ క్షణంలో బయల్దేరి ఇండియా వచ్చేద్దామనుకుంది. దూరాభారం. డబ్బూ రెండూ అడ్డు పడి ఆపేయి తన్ని. ఓ వారంరోజులపాటు మనిషి కాలేకపోయింది. ఆతరువాతైనా.

ఎప్పుడో....ఏదో క్షణంలో హఠాత్తుగా గుర్తుకొచ్చేది సుమిత్ర - మళ్ళీ నిర్లిప్తమైపోయేది తను! అంత ఘోరమైన వార్త తెలిసిన తరువాతకూడా బయల్దేరలేని తన నిస్సహాయతని తనే కసితీరా తిట్టుకునేది. ఆ చిరాకులోనే తల్లిని వేధించేది తరుచు సుమిత్రగురించి రాయమని.

"ఆడుతూ.. పాడుతూ తిరిగే మనిషి మాటా పలుకూ లేకుండా పోయింది. ఏం చెబుతున్నా నిర్లిప్తంగా వినడమే అలవాటు చేసుకుంది. కనీసం పిల్లల బాగోగులైనా చూసుకుంటోందా అనివి



స్తుంది. ఎంత బ్రతిమాలుతున్నా పుట్టింటికి రావడం లేదు-అత్తగారిదగ్గరా ఉండటం లేదు-ఊరి చివర్లో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటోంది!

దేవుడు రాసిన నొసటి రాత తప్పించి కాలు మీద కాలు వేసుకొనే పరిస్థితే అయినా ఉద్యోగం చేసుకుంటా అంటూ బెజవాడ కెళ్ళిపోయింది, ఒక్కర్తే పిల్లల్ని తీసుకుని, సంవత్సరం దాటింది మళ్ళా రాలేదు, నీకే కాదమ్మా వాళ్ళ వాళ్ళ క్కడా ఓ ఉత్తరం ముక్క రాయటం లేదు."

స్వప్న పదిహేను ఉత్తరాలు రాసి వేధిస్తే చివరకి రెండు ఉత్తరాలలో రెండు ముక్కలు రాసి పడేసింది తల్లి!

ఐదేళ్ళ కొడుకూ, మూడో ఏడు కూతురూ ఒకప్పుడు బంగారు బొమ్మల్లా ఉండేవారట. అలనా పాలనా సరిగ్గా లేక వాళ్ళు కళావిహీనమై పోయారట. నిరంతర శోభతో తనూ బక్క చిక్కిపోయిందట. మాటల సందర్భంలో ప్రొద్దు తల్లి చెబుతుంటే తన గుండె బరువెక్కిపోయింది.

సుమిత్ర ఎంత అందంగా ఉండేది? ఎంత చలాకీగా ఉండేది. సుమిత్రంటే తనకెంత ఇష్టం. ఊహ తెలిసిన దగ్గర్నించి కలిసి ఆడుకోవటం, కలిసి తిట్టుకోవడం, కొట్టుకోవడం, కలిసి చదువుకోవడం చివరకి పెళ్ళిళ్ళు కూడా ఇంచుమించు ఒకే టైమ్‌లో చేసుకొని హాయిగా స్థిరపడటం .... అన్నీ కళ్ళ ముందు మెదిలేసరికి నీరు కారిపోయింది స్వప్న.

రైలు మధిర దాటింది.

లౌకికంగా ఏదో పుస్తకం తిరగేస్తున్నా, ఆలోచన్లు స్వప్నని వెంటాడుతూనే ఉన్నాయి. గమ్యం దగ్గరౌతున్న కొద్దీ ఆవేదన పెరిగిపోతోంది.

o o o

భయచరం

చుట్టూ ఇంత విషాదాన్ని పెట్టుకుని
భావుకత్వపు బావిలో
కప్పపిల్లలా-ఎంతకని బ్రతకడం?
అయినా అదే నయం
ఉభయచరం
నేను
బయటకొస్తే బ్రతకలేను-
లోపల-
ఇమడలేను-

పావని

సుమిత్రా!

నిన్నేనా సుమిత్రా నేను చూస్తున్నది. నువ్వేనా సుమిత్రా ఇలా అయిపోయింది. నీ మాటలతో చేతలతో ఎందరి జీవితాలు చక్కదిద్దేవు? ఎంత మందిని ఓదార్చేవు? నా మటుకు నన్ను ఎలాంటి ఊబి లోంచి బైట పడేశావు? పెళ్ళైయిన కొత్తలో మాట పట్టింపుకి మా వారితో వచ్చిన వివాదం దాదాపు విడాకుల దాకా వెళ్తే, ఎలా సర్దేశావే నువ్వు? ఎలా నచ్చ చెప్పేవే నాకు? అలాంటి నువ్వేనా ఇలా బండ రాయిలా తయారైంది!

ఛ! తప్పు సుమిత్రా, నీ పిచ్చితనమేమీ బాగా లేదు.

నిజమే,

గుండెలు తరుక్కుపోయే విషాదమే జరిగింది నీ జీవితంలో!

కానీ,

అదే జీవితం కాదు కదా!


ఏడుస్తూ కూర్చుంటేనూ, స్తబ్ధతగా ఉండిపోతేనూ ఏం సాధించగలం చెప్పు? అత్తమామల్ని, తల్లి తండ్రుల్ని అందర్నీ వదిలేయ్ ఒప్పుకుంటాను. కానీ, పిల్లలేం పాపం. చేసుకున్నారు చెప్పు? వాళ్ళని చూసైనా కనీసం వాళ్ళ కోసమైనా రాజీ పడలేవా? ప్లీజ్ సుమిత్రా! ప్రాణానికి ప్రాణంగా మెలిగాము కాబట్టి నీ పరిస్థితి చూస్తూ ఊరుకోలేను. నీకు నచ్చ చెప్పటం కాదు; ప్రాధేయపడుతున్నానే. ప్లీజ్ మళ్ళీ మామూలు సుమిత్రయిపోవే! జరిగిందో పీడ కలని మర్చిపోవే. నీ పిల్లలు చూడు రత్నాల్లా ఉన్నారు. చవగ్గా దొరికాయని ఈ డ్రస్సులు తెచ్చాను. వాళ్ళకి వెయ్యి. ఈ బొమ్మలు వాళ్ళకియ్యి, ఆడుకుంటారు! వాళ్ళని స్కూల్లో వెయ్యి, ఎగిరి గంతువేస్తారు. వాళ్ళ కళ్ళల్లో మెరిసే ఆనందం చూడ్డం కూడా అదృష్టమేనే, లే, బాధపడకు. మా తల్లివి కదూ నా మాట మన్నించే మంచి దానివి కదూ, నా బంగారు సుమిత్రవి కదూ!....

స్టేషన్ ఔటరు సిగ్నల్ దగ్గర ఆగిన రైలు గట్టిగా కూసిన కూతకి తుళ్ళిపడి వర్తమానంలోకి వచ్చేదాకా ఎదురుగా సుమిత్ర ఉన్నట్టే భ్రమపడింది స్వప్న.

ఆమె కళ్ళు చెమర్చాయి

చిరు నవ్వు దాని సొత్తు, ఆనందం దాని జన్మ హక్కు అని మురిసిపోయాను. భగవాన్! ఏం పాపం చేసుకుందో సుమిత్రకా రెండు ఇచ్చినట్టే ఇచ్చి లాగేసుకొని తీరని వ్యథా, క్షోభ ప్రసాదించావు. నీ లీల అర్థం చేసుకోలేని నేను నిన్ను కోరుకునేదొక్కటే తండ్రీ.

సుమిత్ర రాజీ పడగలగాలి!


టాప్ స్టార్ ఉన్న
కప్పు ఏది ?
చూడండి, ఇక్కడ
చిక్కని, కమ్మని టీ ఉన్నది
500 గ్రా.,
250 గ్రా.,
100 గ్రా.లలో
దొరుకుతుంది.
చూడగానే తెలుసుకుంటారు దాని గొప్పదనం
రుచిచూడగానే గ్రహిస్తారు దాని కమ్మదనం
చిక్కదనపు పరీక్షలో లిప్టన్ టాప్‌స్టార్‌దే గెలుపు. చూడగానే తెలుస్తుంది దానిలోని ప్రత్యేకత. తాగగానే తెలుస్తుంది దానిలోని ఘాటైన రుచి.
లిప్టన్
టాప్ స్టార్
టీ
చిక్కదనంలో టాప్, కమ్మదనంలో టాప్
LIPTON
TOP STAR
LIPTON

తన తల్లి దండ్రీ, అత్తా మామా, [illegible] అన్న వాళ్ళంతా, ఎంత వాపోతున్నా పిచ్చి ఆత్మాభిమానానికి లోనై దూరంగా మెదుల్తోంది. తన్నితానే [illegible] చూసుకుంటోంది.

సుమిత్ర ఇలా శిథిలమైపోవడం నే చూడలేను.

ప్రాణంలో ప్రాణమైనతన్ని ఓదార్చ గల శక్తీ....తన్ని మరి ఎదురు చెప్ప నీకుండా నాతో అమెరికా తీసుకు వెళ్ళ గలిగే అవకాశం కలిగించు తండ్రీ!''

దేవుణ్ని ప్రార్థించింది స్వప్న!

రైలు నెమ్మదిగా కదిలింది!!

o o o

''ఎవరు కావాలి మీకు....?''

''ఎవరు నువ్వు?''

''ఆయాని!''

''సుమిత్ర లేదా....?''

''అమ్మగారు పడుకున్నట్టున్నారు.... మీరెవరో చెప్పండి, వెళ్ళి చెప్తొస్తా''

''అక్కర్లేదు; నే వెళ్ళగల[illegible]''

''క్షమించండమ్మా....! అమ్మగారి చుట్టాలా వున్నారు తమరు[illegible]ట్టాలంటే చిరాకు అమ్మగారికి....!''

''నేను చుట్టాన్నికాదు....ఫ్రెండుని..''

''అలాగామ్మా....అయినా, ఆమెగారి కిష్టం లేకుండా మీరింట్లోకొస్తే నన్ను కోప్పడతారు....తమ పేరు చెప్పండి.... కనుక్కొస్తా!''

''స్వప్న వచ్చిందని చెప్పిరా!''

''అలాగే తల్లీ!''

''స్వప్నా! నువ్వా!'' అంటూ గభ[illegible] వచ్చి అమాంతం కావులించు[illegible] సుమిత్ర.

[illegible] కొన్ని క్షణాలు స్వప్న నోట మాట పెగల్లేదు. సుమిత్ర కళ్ళల్లో నీళ్లు సుళ్లు తిరిగిపోడంతో....

''ఛ....ఏడుస్తున్నావా తప్పు!'' లాలించబోయింది.

''బాధకాదు, ఆనందం! మళ్ళీ ఎన్నా ళ్ళకి చూశానే నిన్ను'' మరింత పెన వేసుకుపోయింది సుమిత్ర.

గోదావరి వరదలా వెల్లువికి వస్తు న్నాయి ఆమె కళ్ళల్లోంచి ధారలు!

''నా పరిస్థితీ అంతేకదే....'' స్వప్న ఇక మాట్లాడలేకపోయింది.


ఇద్దరూ కొన్ని క్షణాలలా ఉండి పోయారు!

''స్నేహితురాలిని మాత్రమే కాదు; ఐదార్నెల్ల పెద్దరికాన్నిబట్టి ఓ అక్కయ్య లాటిదానివి స్వప్నా...., నీ ఆశీస్సు లుంటే చాలు నాకు!'' గొంతంతా బాధతో నిండిపోగా....మరిక మాట్లాడలేక... స్వప్న వాళ్ళమీదకి ఒరిగిపోయింది సుమిత్ర[illegible]

''[illegible]! [illegible]! [illegible]డవకూడదు!'' [illegible] సుమిత్ర[illegible] [illegible]నయంగా [illegible] [illegible] స్వప్న!

పసిడి ఛాయ మొహంమీద ఎర్రటి బొట్టూ....నల్లటి కాటుకా ఒకదానినొకటి పోటీపడ్తున్నాయి. వంకీల ముంగురులతో మల్లెపూవులు ముద్దొచ్చేట్టున్నాయి. సన్నని నాజూకైన చేతులకి....గలగలమనే గా[illegible] నిండుగా ఉన్నాయి. మెళ్ళో న[illegible]లూ....మంగళసూత్రాలూ ఒక దా[illegible] [illegible]ల్లకుపోయాయి.

[illegible] చేసింది తప్పా స్వప్నా- [illegible] చూస్తున్నావు?''



"ఎన్నటికీ కాదు!"

"చాలే....! నువ్వొక్కదానివి వా మాటంటే చాలే నాకు. నే కోరుకున్న జీవితమిది కాబట్టే నా వాళ్ళందర్నీ వదిలే సిలా వచ్చేశాను!

"ఫోన్లే వస్తే వచ్చావుగానీ . వాళ్ళకి మాత్రం ఆనందమైన విషయం కాదా ఇది....?"

"నేను మా పుట్టింటికి వెళ్తే....కాలు మీద కాలు వేసుకుని కూర్చునుండేట్టే ఏర్పాటు చేస్తారుగానీ .. నాకీ అవకాశం ఇవ్వరే! అత్తవారింట్లోనూ అదే-నన్ను చూస్తే జాలిపడతారు. నా కష్టానికెంతో చెయ్యాలనుకుని చేస్తారేమోగానీ ఇలాంటి నిర్ణయం మాత్రం తీసుకోగలరా ?

అనవసరమైన జాలివర్షంలో... అర్థం లేని ఆప్యాయతాభిమానాల్లో కొట్టుకు పోవడం నాకు సుతారమూ ఇష్టం లేదు!

నీకు జ్ఞాపకం ఉందా స్వప్నా, మనం కాలేజీ రోజుల్లో ఎలా ఉండేవాళ్ళమో! ఎవరికైనా ఇలాంటి కష్టం వస్తే సర్ది చెప్పింది మనం... ! రెండో పెళ్లి అన్న పాయింట్ వస్తే ఆడదైనా సరే....మొగాడైనా సరే, ఒకటే! అని అభ్యుదయాన్ని నొక్కి వక్కాణించింది మనం! పోయిన వాళ్ళతో మనమూ పోతామా... ? అనుబంధం ఉంది కాబట్టి కాసేపు బాధపడతాం... కానీ జీవితాంతం అలాగే ఉండి పోలేము కదా!

అందుకే స్వప్నా....

నేను చిన్ననాటినుంచీ ఏదినమ్మేనో.. అదే చేశాను! అయితే తరాల అంతరం ఉంది కాబట్టి....ఇది మావాళ్ళకి నచ్చక పోవచ్చు. నచ్చకపోవడం కాదు, నా పరిస్థితి....; ఏదీ, నేనిలా మళ్ళీ పెళ్లి చేసుకుని సెటిలవడం చూస్తే మావాళ్ళ గుండెలు పగిలిపోతాయి. ఆ పాపం నాకెందుకూ....? అందుకే నే చెప్పటల్పు

కోలేదు మరందుకే ఉత్తరాలూ, రాకపోకలూ నిషేధించడం!

మా ఆయన బియ్యే ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యారు ఉద్యోగం చెయ్యడం ఆయనకిష్టంలేదు కంట్రాక్టు చేస్తుంటారు దేవుడి దయవల్ల రెండు చేతులా సంపాదిస్తున్నారు అబ్బాయిని కాన్వెంటులో వేశాను ఇదిగో ఇది చిన్నది, దీన్ని వచ్చేనెల స్కూల్లో వేసేస్తాన—"

సారీ! మరీ సోది చెప్పి విసిగించానా?

"ఛ ఛ అలాంటిదేం లేదు— ఎన్నాళ్ళ తర్వాత నీమాట వింటున్నానా అని మురిసిపోతున్నాను!"

○ ○ ○


" "

"ఏవిటి సుమిత్రా ఇందాకంతా ఉషారుగా కబుర్లు చెప్పేవు—ఇంతలోనే బాధపడుతున్నావా?"

"వచ్చి ఒక్కరోజైనా కాలేదు కనీసం ప్రయాణ బడలిక న్నా తీరలేదు అప్పుడే వెళ్ళిపోతాననడం నీకుధర్మమా?'

"ఓ అదా, అబ్బే ఏంలేదు, నేనసలు ఇండియా వచ్చిందే నిన్నకదా! నిన్నిలా జస్ట్ చూసేసి తిరుగుట్రైన్లో వచ్చేస్తా అని చెప్పేను అమ్మావాళ్ళకి వాళ్లు సాయంత్రం నుంచే ఆత్రంగా ఎదురు చూస్తుంటారు స్టేషన్లో సో, నే వెళ్ళకపోతే గంతులేస్తారు కాబట్టి అర్జంటుగా బయల్దేరాలి!"

"పాపం పిల్లలు ఆదమరచి నిద్రపోతున్నారు స్వప్నా!"



నా రాత్రంతా

ఈ జీవితంలోని వేదనంతా
కరుడుగట్టిన రేయిలా
నిలిచిపోయింది
ఎక్కడో ఏ చూరుమూలో
ఎప్పుడో వెలిగే
మిణుగురు వెలుగుకోసం
నిరీక్షిస్తూనే ఉంది
మనసు
ఒక్కో స్వేదబిందువు
కంటి అద్దాల్లోంచి జారి
సురుచిర దృశ్యాన్ని బందీచేస్తే
పెదాల వెనుక గోతిలో
భావ బలై పోతోంది
నాభ్యాంతర్భాగంలో భావవ
మెలికలు తిరిగిపోతోంది

సైబ

"మరేం పర్వాలేదు, రైలు కుదుపుకి ఉయ్యాల్లా ఉంటుంది, మళ్ళీ పడుకుంటారు!"

"సరే నీఇష్టం! కనీసం సాయంత్రం దాకా అయినా ఉంటే బావుండేది మా ఆయనా అబ్బాయి కూడా మిమ్మల్ని చూసి సంతోషించేవారు"

"నిజమే సుమిత్రా, కానీ టైమ్‌లేదు —సారీ!"

"ఆ అన్నట్టు నిన్నో ముఖ్యమైన విషయం అడగడం మర్చిపోయాను"

"ఏమిటది ?"

"అబ్బే ఏంలేదు మా ఆయనకి ఏదో క్లబ్బు ద్వారా బిజినెస్ ట్రిప్ మీద అమెరికా వెళ్ళే ఛాన్సొచ్చింది"

"వెరీగుడ్ హి ఈజ్ వెల్‌కమ్ టూ స్టేట్స్—

"ఆత్యాశో వింత కోరికో తెలీదు గానీ నాకూ అయన్తో వెళ్ళాలనుంది!

"ఏం మీఆయన వద్దన్నారా?

"ఛ ఛ ఆయనెప్పుడూ అలా అనరు ఎవరైనా అమెరికాలో ఉంటున్న తెలిసినవాళ్లు స్పాన్సర్ చేస్తే నేనూ రావచ్చటగా—నాకా సహాయం చెయ్యగలవా? నీకు పైసా ఖర్చు వద్దు ఖర్చంతా మేమే పెట్టుకుంటాము"

"లేదు సుమిత్రా ఈమధ్య రూల్సన్నీ మారిపోయాయి నిన్ను వారంరోజులు పోషించగల స్తోమత, అదే, అమెరికన్ గవర్నమెంట్ దృష్టిలో మాకు లేదు! సో, నావల్లా, మావారివల్లా పెద్ద ఉపయోగం లేదు. నువ్వు వేరే ఎవరైనా పట్టుకోడం మంచిది!"

"అదైనా నువ్వే చెయ్యాలి స్వప్నా?"

"మనలా మనసు విప్పి మాట్లాడే వాళ్ళైతే పరవాలేదు 'నన్ను ముట్టుకోక నామాల కాకి'లా ఉంటారు మేమున్న చోట జనాలు-అందుకే చెప్పా నీకు వేరే ఎవరైనా పట్టుకోడం మంచిదని!"

"ఐసీ సరే, కూర్చో వంటింట్లో పనుంది ఇప్పుడే వస్తా!"

సూట్కేసులు విప్పలేదు కాబట్టి సామాన్లు సర్దే పని తప్పింది స్వప్నకి



ఆటోకోసం కిటికీలోంచి రోడ్డుమీదకి ఆత్రంగా చూస్తూ నిల్చుంది

○ ○ ○

"   "

'నామాట విను సుమిత్రా, నువ్వు రావద్దు స్టేషనుకి"

"పిల్లలూ సామాన్లూ, హైరానపడి పోతావు స్వప్నా!"

"అమెరికానుంచి వచ్చానోయ్ ఇంత కన్నా లగేజీతో-కాబట్టి నో ప్రాబ్లమ్, ఈజీగా మేనేజ్ చెయ్యగలను. ఓకే బై!"

"క్షేమంగా వెళ్ళిరా స్వప్నా!"

"అలాగే!"

స్నేహితురాళ్ళు రెండుగంటలూ రెండు యుగాలుగా గడవగా 'వెళ్ళొస్తా సుమిత్రా' అంటూ బయల్దేరింది స్వప్న—

రోహిణీ కార్తె మిట్ట మధ్యాహ్నం ఎట్టిటి ఎండ కాస్తున్నా ఆ ఇంట్లోంచి కాలు బైట పెట్టగానే ఎయిర్ కండిషన్‌లో ఉన్నట్టనిపించింది స్వప్నకి

కనుచూపు మేరదాకా చెయ్యి ఊపుతూ గుమ్మంలో నిల్చున్న సుమిత్ర కట్టలు తెంచుకు వస్తున్న దుఃఖ ప్రవాహాన్ని ఆపుకోలేక గబాల్న లోపలికి వచ్చి తలుపు వేసుకుంది

మరుక్షణంలో

ఆమె చేతి గాజులన్నీ చిట్లిపోయాయి! ముఖాన బొట్టు చెరిగిపోయింది!! మంగళ సూత్రం తెగి నేలమీద పడింది!!!

"స్వప్నా!" అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ మేడమీదకి వెళ్ళిపోయింది! ★

పారితోషికం

నాగిశెట్టి

డిగ్రీ పూర్తయింది ఖాళీగా నిరుద్యోగం చేసేబదులు ఏదైనా పనిచేస్తుంటే బావుంటుంది ఏం చేయాలి??

ఈ ప్రశ్నమీద జవాబు కోసం కొన్ని లక్షల సెకన్లు ఆలోచించాను బుర్ర పాడవుతుందన్న సందేహం కలుగుతుండగానే మెరుపులాంటి ఐడియా వచ్చింది డిగ్రి పూర్తి చేశానన్న మాటేకాని నేను చదివిన వాటిల్లో నాకు పనికి వచ్చేదేదీ లేదు అయితేమాత్రం క్లాసులెగ్గొట్టి నేర్చుకొన్న బొమ్మలు ఇపుడు పనికొస్తున్నాయి.

ఫలితమే కార్టూన్స్

వార్ బిగినయ్యింది, విపరీతంగా కార్టూన్స్ గీయడం—డబ్బుని మంచి నూనెలాగా ఖర్చు చేయడం—పోస్టల్ వాళ్ళ ఆదాయం పెంచడం (మానాన్నతో తిట్లు తినడం)—వెళ్ళిన కార్టూన్స్ అదే స్పీడుతో తిరిగి వెనక్కి తిరిగిరావడం-అందరూ నవ్వడం-నే సిగ్గుపడడం- విక్రమార్కుని బాబులాగా నేను విజృంభించడం-గీయడం-పంపడం-తిరిగి రావడం-

రొటీన్ వర్కులాగ తయారయింది ఈ తతంగం మెత్తానికి భలే కాలక్షేపం

ఓరోజు ఓ లైబ్రరీలో ఒహాయన ఓ పత్రికని చూసి వగలబడి నవ్వుతుంటే ఏమయిందోనని ఆ పత్రికలోకి తొంగి చూసిన నాకళ్లు తిరిగాయి


నమ్మలేక పోయాను చెయ్యి గిల్లుకున్నాను ఇంకా అనుమానం తీరక పక్కనున్నాయన చెయ్యిగిల్లాను ఆయన లాగి ఓ లెంపకాయ ఇవ్వబోయాడు కాని వెంటనే నాతప్పు తెలుసుకొని "సారీ" అంటూ ఆయన చేతులే కాళ్ళనుకొని పట్టేసుకున్నాను-వసుదేవుడు గాడిదకాళ్లు పట్టుకొన్నట్టు

గిల్లడాలు ఆపేసి సీరియస్‌గా చూశా ఇది కలకాదు నిజమే నిజంగానే నా కార్టూన్స్ అచ్చయ్యాయి

అంతే-మనసంతా తేలికై పోతున్నట్టు, అందమైన అమ్మాయి నన్ను లవ్వాడినట్టు, భూగోళం నాచేతిలో ఇమిడినట్టు, చందమామ నావాచీ అయినట్టు కిళ్ళీ షాపులో నాబాకీ రద్దయినట్లు అనిపించింది నాకు నాకార్టూన్లు అచ్చయ్యాయి

"నీకార్టూన్లు, నువ్వూ కలని గంగలో దూకండి క్షణం తీరికలేదు దమ్మిడీ ఆదాయం లేదు వెధవా!!" అని గోల పెట్టేసే నాన్నకు

"ఏడిశావ్ లేవోయ్! నీలాంటివాళ



కార్టూన్లన్నీ వేసుకుంటే ఆ పత్రికల వాళ్లు నెత్తిన ముసుగేసుకోవాల్సిందే!!" అనేసే స్నేహితులకు,

"పెద్ద బడాయి కాకపోతే అందర్లో గొప్పనిపించుకోడం కోసం పిచ్చి పిచ్చి బొమ్మలేసే వీడు కార్టూన్స్ గీస్తాడేం!! వీడి కార్టూన్లేసుకోడానికి ఆపత్రికల వాళ్లేమన్నా పిచ్చోళ్ళా!!" అనే బంధువులకి గన్‌షాట్ సమాధానం లభించింది

వెంటనే ఓ కాపీ కొనేశాను ఏదో ఓ పెద్ద కార్టూనిస్టునైపోయినట్టు, అందరూ నన్నే చూస్తున్నట్లు ఫీలింగ్ దాంతో కాలర్ పైకెత్తి గాలిలో నడుస్తున్నట్టుగా కళ్లు మూస్కొని నడవసాగాను

దారిలో అడ్డంగా నాకోసమే కాచుకూర్చున్న అరటిపండు తొక్కని చూసుకోలేదు పడిన పదినిమిషాలకి స్పృహలోకొచ్చాక చుట్టూ చేరినవాళ్లు నన్ను చూసి నవ్వుతుంటే జరిగింది గ్రహించాను కాలికి అతుక్కొని ఉన్న తొక్కని తీసి కోపంగా నడిరోడ్డుమీదకి విసిరేశాను

జరిగిందేమిటో చూద్దామని వస్తున్న మరో ఆసామి కాలిక్రింద పడింది ఆ తొక్క అతను జరిగింది గ్రహించేలోపునే కాలుజారి పక్కనున్న మరో పళ్ళమ్ముకొనేవాడిమీద పడడం, ఆ పళ్ళబ్బాయి క్రింద పడడం, పళ్ళన్నీ నేల పాలవడం ఒక్కక్షణంలో జరిగిపోయింది

ఆ పళ్ళబ్బాయి-ఆ ఆసామి జుట్టూ జుట్టూ పట్టుకొని పక్కనున్న మరో కిళ్ళీషాపుమీద పడ్డారు.

ఇంకా ఆలస్యం చేస్తే వాళ్ళిద్దరూ కలసి నామీద పడొచ్చని భయం వేసి, కుంటికాలితో పరుగందుకొన్నాను ఇంత సేపూ నన్ను చూసి నవ్వినవాళ్లు ఆ కొట్టు

కుంటున్నవాళ్ళకేసి చూసి నవ్వసాగారు

వాళ్లిద్దరూ కలిసి డైవ్రేజీలో వదా లని కోరుకుంటూ కుంటికాలితో మిత్రుల ఇళ్ళకి బయలుదేరాను

మిత్రులందరికీ కాలరెగరేసి చెప్పాను

"నే కార్టూనిస్టునయ్యాన్రా!! పిచ్చి మొహాల్లారా!! హుం ఎగతాళి చేస్తా రేం నవ్వీన నాపచేనే ఎండుతు కా కాదు వ వ వండుతుందని అమ్మ తెల్సుకోండిరా అబ్బా!! పిచ్చి వెధవ అయ్యో!! "

"ఏమైందిరా? " మిత్రులు ప్రశ్నించారు

" కాలు బెణికిందిరా అబ్బా!!" చెప్పా

"ఎలా?"

జరిగింది చెప్పాను నవ్వులు

ఊళ్ళో తెలిసినవాళ్ళందరికీ చెప్పి వచ్చేసరికి శోషొచ్చింది

మర్నాడు మొదలయింది అసలు చిక్కు పార్టీ

అంతకుముందు ఎగతాళి చేసిన ప్రతి ఒక్కడూ "పార్టీ ఏదోయ్?" అని పోజు పెట్టి, ఏదో బాకీ వసూలుకొచ్చినట్టు అడగడం మొదలెట్టారు నీపురుపుల్ల మొహాలూ వాళ్ళూనూ

"పారితోషికం రానీయండి బ్రహ్మాండమైన పార్టీ చేస్తా " హుషా రుగా ఉన్నానేమో వాగ్దానాలు చేసేసా

నెలరోజులు గడిచాయి పారితోషికం వచ్చింది

యాభై రూపాయలు

మళ్ళీ దాడి ప్రారంభం పార్టీ పార్టీ పార్టీ

పార్టీలు ఇవ్వడం మొదలుపెట్టాను

బంధువులకి స్వీట్లు—ఇరవై రూపా యలు

మొహమాటస్తులికి కాఫీలు—పది రూపాయల

ఇంకొంచెం పరిచయస్తులికి కాఫీ ప్లస్ టిఫిన్—ఇరవై రూపాయలు

జిడ్డు మిత్రులికి టిఫిన్ ప్లస్ కాఫీ ప్లస్ సినిమా—పాతిక రూపాయిలు

నాకు ఒక్కొక్క రూపాయి ఖర్చు పె తుంటే ఒక్కొక్క చెమట బిందువూ ఒక్కొ ఇండియన్ ఇంక్ బొట్టుగా మారి పేపర్ పైనుండి జారి నేలలో కలసి పోతున్న ట్టుగా అనిపిస్తుంది

వాళ్ల తాగే కాఫీ నా ఇంకులాగా

తినే టిఫిన్ (అట్టు) నా కార్టూన్లాగా నాకు అనిపించ సాగాయి

మెల్లగా పార్టీ గొడవ సద్దుమణిగింది

వెనక్కు తిరిగి చూసుకున్నాను లెక్క వేసుకున్నాన

పారితోషికం = యాభై రూపాయలు

ఖర్చు = వందపైనే

నష్టం = యాభై పైనే

ఓర్నాయనోయ్! నాకు పారితోషికం ఒద్దు బాబోయ్ కార్టూనొద్దునాయనోయ్ నన్నిలా బతకనివ్వండి దేవుడోయ్ భోరున విలపించసాగాను నా కన్నీరు మరో బంగాళాఖాతం కాసాగింది ★

ప్రైవేట్ మిస్టేక్

బొగంటి శరత్ బాబు

కాఫీ గ్లాస్ తీసుకుని లోపలికి వెళ్తున్న శారదని కోపంగా చూశాను. పట్టించుకోకుండా వెళ్ళిపోయింది.

పళ్ళు నూరుకున్నాను కసిగా.

ఇలాంటి పోట్లాట ఇది లక్షోదో, కోటోదో ప్రతిసారీ పెద్ద యుద్ధం అవుతుంది. కాసేపు సత్యాగ్రహం సాగించి ఆతర్వాత ఏడుపు బాణం వేసి నన్ను ఓడించి విజయగర్వంతో నవ్వుతుంది మా ఆవిడ.

"ఈసారి ఏమైనా సరే లొంగకూడదు ఏడ్చి మొత్తుకున్నాసరే" బలమైన నిర్ణయం తీసేసుకున్నాను

"స్నానానికి లేస్తారా?"

"లేవను. అక్కర్లేదు" అనేసి పుస్తకం చెడామడా చదివెయ్యటం ప్రారంభించాను.

"టిఫిన్ పెట్టెయ్యనా-భోజనం చేసి వెళ్తానంటారా?"

మాట్లాడకుండా ప్రక్కనున్న రేడియో వాల్యూం పెంచాను

"ఇదెక్కడి కోపం మహానుభావా-కోపమైతే తిట్టండి. అంతేకానీ ఇలా స్నానం, పానం మానుకుంటారా?" చిరునవ్వుతో అడిగింది.

"ఎంత నిర్లక్ష్యం!"

"నన్ను విసిగించకు-వెళ్ళి నీ పని చూసుకో"

"నాకేం పనిలేదు. తమ సేవే నా ప్రస్తుత కార్యక్రమం. త్వరగా స్నానానికి లేవండి" అంది శారద పైట బిగించి నవ్వుతూ.

"లేవను-అంతేకాదు. నీ చేతులతో ఏమిచ్చినా పుచ్చుకోను" అన్నాను కర్కశంగా.

ఈ మాట శారదకి తగిలింది. అప్పటిదాకా మొహంలో వున్న నవ్వు స్విచ్ ఆఫ్ చేసినట్లు మాయమైంది.

"ఏం-అంత కానిపనేం చేశాను" అంది చిన్నబుచ్చుకుని.

"నేనంటే నీకు లెక్కలేదు. నన్ను నిర్లక్ష్యం చేసే మనిషితో నాకేం పని?"

"నిర్లక్ష్యమా. ఇలా చూడండి" అంటూ నా మొహం తనవైపు తిప్పుకోబోయింది విసురుగా తోసేసి "అనవసరంగా మొగుడంటే ప్రేమ వున్నట్లు నటించకు-వెళ్ళిక్కడ్నించి" అని అరిచాను.

ఇంచుమించు పరుగులాంటి నడకతో

శారద పక్కగదిలోకి వెళ్ళిపోయింది.

వెళ్ళమనగానే వెళ్ళిపోవటంతో మరింత కోపం వచ్చింది. ఇంక శారద బతిమాలే ప్రయత్నం చెయ్యదనిపించ గానే-అప్పటిదాకా వున్న కోపం, బింకం ఫిల్టర్‌లోంచి నీళ్లుజారినట్టు జారిపోయింది. ఇంకోసారి బతిమాలితే వూరుకుందాం-క్షమించేద్దాం" అనుకున్నాను

పదినిముషాలు వెయిట్‌చేసినా శారద రాలేదు. మళ్ళీ కోపం థర్మామీటర్‌లో పాదరసంలా జివ్వున పైకెగిరింది. చేతిలో వున్న పుస్తకం టేబిల్‌మీదకి విసిరి బట్టలు వేసేసుకుని వీధిలో పడ్డాను.

విచారంగా చికాకుగా-కోపంగా ఏమిటోగా వుంది.

పెళ్ళికి ముందే చెప్పాను నాకేది ఇష్టమో ఏది కాదో. అప్పుడు అన్ని టికీ 'అలాగే' అని తలూపింది.

ఆ ప్రామిస్ ఇప్పుడేమైంది?

ప్రేమిస్తున్నప్పుడైతే ఆడవాళ్లు ఏం చెప్పినా వింటారు. పెళ్ళయ్యాక శని దేవతల్లా తయారై ఇష్టం లేని పనులే చేసి కుళ్ళబెట్టేస్తారు.

ఏమిటో-సిల్లీగా ముగిసి పోవాల్సిన దెబ్బలాట ఎంత పెద్దదైంది? వెధవ పెళ్ళి చేసుకున్నాను నిన్న పొద్దున్న మాటలే కోపంగా చెప్పేశాను—అనిపించి నన్ను నేనే అభినందించుకున్నాను

"ఎందుకు చేశావ్?" అన్నాను బరువుగా ఊపిరి వదులుతూ. నామాటల్లో జోక్ ఎక్కడుందో—దానికి నవ్వెందు కొచ్చిందో తెలీదు "అబ్బాయి గారికి ఇవాళ నచ్చుతుంది. తింటే వదలరు !

"నేను ఒద్దన్నాను. ఒకసారికాదు లక్ష సార్లు ఒద్దన్నాను. నీకు నేను మొగుడిలా కనిపిస్తున్నానా-నీయింటి కుక్కలా కని పిస్తున్నానా?". అన్నాను గొంతు ఫుల్‌గా పెంచి.

"ఛీ-మీ మొగాళ్లు ఎంత అసహ్యంగానైనా మాట్లాడగలరు ఏమ్మాటలవి?" అంది.

"అంతే-ఉప్మా నేను తిననని, చెయ్యద్దని లక్షసార్లు చెప్పాను "

"అలా రూల్స్ పెట్టుకుంటే ఎలా-అన్నీతినాలి. నాకుఉప్మా చెయ్యటం బాగా వచ్చని అంతా మెచ్చుకుంటారు ఒక్కసారి రుచి చూడండి, బావుండకపోతే జన్మలో దాని పేరెత్తను." ప్రాధేయపడుతున్నట్టే అడిగినా నాకు మరింత చిర్రెత్తింది.

"నేనుతినను. ఇప్పుడేకాదు, తిండి లేక అడుక్కు తింటున్నా ఉప్మామాత్రం తినను "

"ప్లీజ్ ఈఒక్కసారికి. నాకుబాగా చాతనైంది మీకు పెట్టాలని నాకోరిక"

"నీకు బాగా వచ్చింది ఉప్మాచేయడం కాదు. మొగాడి మాటల్ని నిర్లక్ష్యం చెయ్యటం. నీకళ్ళకి నేనంత హీనంగా కని పిస్తున్నాను కాబోలు" ముక్కుపుటాలు ఎగరేస్తూ తీవ్రస్థాయిలో అన్నాను.

ఈసారి శారద మాట్లాటలేదు. దెబ్బ తిన్నట్లు చూసింది కళ్లల్లో నీళ్లునిండాయి. అది చూడడం ఇష్టంలేక మరో పక్కకి తిప్పుకున్నాను తల.

"చూడండి ఇది చాలా చిన్న విషయం. దీనికి అంత పెద్దమాటలెందుకు-గోటితో పోయేదానికి.. "



"ఉప్మా గోరేమీకాదు గొడ్డలే నాకు
అయినా నువ్వేమో శాంతమూర్తివీ-

నేనేమో గొడవ పెంచేవాణ్ణీను అంతేగా"
"అదెం విషంకాదు ఒకసారి తింటే

కొంపలంటుకుపోవు పోనీ పెళ్ళాం వెర్రిది అడుగుతోంది కదా అనైనా తింటారు హుఁ నాకంత అదృష్టం కూడానా" అంటూ లోపలికి వెళ్ళి పోయింది

చేతిలో సిగరెట్ వేళ్ళని చురుక్కు మనేలా గిల్లడంతో వర్తమానంలో పడి సిగరెట్ పారేశాను

చిన్న విషయం ఉప్మా ఎంత రాద్ధాంతం జరిగింది దీనికోసం ఇద్దరూ రాత్రి తిండి మానెయ్యటం

అయినా ఇది కనిపించేటంత చిన్న విషయం కాదు ఉప్మాగొడవ అసలే కాదు నా పెళ్ళాం నన్ను గౌరవిస్తోందా? లేదా? అన్నదే సమస్య ఉప్మా చేసిందని కాదు-నన్ను నిర్లక్ష్యం చేసిందని టిఫిను సంగతి కాదు నామీద దానికున్న ఇష్టం సంగతి అదీ ఇప్పుడు తేలాలి

మొగుడ్ని నిర్లక్ష్యంచేస్తే, మొగుడితో పోట్లాడితే ఆడదానికెంత నష్టమో దానికి తెలియజెప్పాలి ఎలా? భర్త ప్రేమను పోగొట్టుకున్న స్త్రీ ఛ వేరే అర్థం వస్తుంది కాబోలు భర్తన గౌరవించని స్త్రీ

ఛటుక్కున మెరుపులాంటి ఐడియా తట్టేసింది ఆఫీస్‌లో అడుగు పెట్టూనే దాన్ని ఆచరణలో పెట్టేశాను

పోస్టాఫీస్‌లో వుత్తరం స్వయంగా పోస్ట్‌చేసి తృప్తిగా నిట్టూర్పు వదిలాను అప్రయత్నంగా చెయ్యి కాలర్‌ని సర్దేసింది మొగాడిలా నడవసాగేను

ఆ వుత్తరం చదివాక శారద ఏం చేస్తుంది భయంతో మొత్తం మీద బలే ఐడియా తట్టింది భలే రాసేశాను

"మీ శ్రీవారు తన లేడీ టైపిస్ట్‌తో జరుపుతున్న రాసక్రీడలు సినిమాగా తీస్తే గొప్ప బ్లూ ఫిల్మ్ తయారవుతుంది వారా మెతో మాట్లాడే మాటల్ని ఏ సెక్సు పత్రికైనా వేలిచ్చికొనుక్కుంటుంది ఒళ్ళంతా కనిపించేలా అలంకరించుకుని వగలు పోతూ టైపిస్టు చేసే విన్యాసాలు, ఆమె కళ్ళలో తమకం

త్వరలో టైపిస్టుకు పుట్టబోయే (మీవారి) బిడ్డ ఆడపిల్ల అనీ, కాదు మొగ పిల్లాడనీ వారిద్దరూ పందెం వేసుకున్నారు ఆయన ఓడిపోతే మీ రాళ్ళనెక్లెస్

ఇట్లు మీ శ్రేయోభిలాషి
'ఆకాశరామన్న'

ఏడుస్తుంది కాబోలు

మామూలుగా రాశానా? మీ మొగుడి సంగతి కేం నగలే కదా మీకుముఖ్యం అని అర్థం వచ్చేలా దెబ్బ కొట్టాను

"మీపాద దాసిని నన్ను పనిమనిషి గానైనా వుండనివ్వండి నన్నన్యాయం చెయ్యకండి" అని

సడన్‌గా మనస్సులో చిన్న జర్కు ఫీలయ్యాను ఒకవేళ ఉత్తరం చదవ గానే అది మూర్ఛపోతే ఏ జ్వరమో వస్తే అసలే సెన్సిటివ్ మనిషి—ఏ అఘాయిత్యమైనా చేస్తే -వెధవది ఆడాళ్లు ఎంతకైనా సమర్థులు

వెధవ గొడవ-రాంగ్‌స్టెప్ వేశాను కాబోలు కీడెంచి మేలెంచమన్నారు కూడాను.

వెన్నులోంచి చలిపుట్టింది

శారద ఏమైనా అయితే బతకగలనా? పాపం ఆ వుప్మా తిని నేను మెచ్చుకోవా లన్న కోరికే తప్ప నిర్లక్ష్యమా అది?


"మమ్మీ, ఈ దురద, మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడర్.
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
Glaxo
nycil
PRICKLY HEAT POWDER
నైసిల్
తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
ఔషధ యుక్త-నైసిల్
1. అధికమైన చెమటను నిరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే సూక్ష్మ జీవులను నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి గొలుపుతుంది.
CASGLN-4-182 TEL

వెర్రిమొద్దు

"అయినా వద్దన్నాక ఎందుకు చెయ్యాలి?" మనస్సు పరిపరి విధాల పోవటం ప్రారంభించింది.

ఒకవేళ శారద ఏ అఘాయిత్యం చెయ్యకపోయినా ఈ జన్మలో నన్ను ప్రేమించదు అనవసరంగా నన్ను చేసుకున్నానని ఏడుస్తుంది-అప్పుడింకా నిర్లక్ష్యం చెయ్యదూ?

ఎందుకు చెయ్యదూ?

ఇంట్లో అడుగు పెడతూనే శారదని పిలిచాను. పలకలేదు మళ్ళీ పిలిచాను అయినా జవాబు రాలేదు.

"ఇప్పటిదాకా అనవసరంగా జాలి పడ్డాను" ఇంకొంచెం లోతుగా కోప్పడబోతుంటే శారద వచ్చింది-చేతిలో మంచినీళ్ళ గ్లాసుతో

"పిలిస్తే పలకవేం"-వంచిన తలఎత్తి నా కళ్ళలోకి అదోలా చూసి మౌనంగా నిలబడింది.

సారీ చెప్పాలనుకున్న నాకు చిర్రెత్తుకొచ్చింది. లోపల ఏమూలో భయం వుండబట్టి కంట్రోలయిందది చాలా వరకూ.

"స్నానం -వేడినీళ్లు" అనేసి గంభీరమైన నడకతో వెనకాల చేతులు పెట్టుకుని లోపలకి వెళ్ళాను

రేపు వుత్తరం అందగానే ఏమేం జరగచ్చో ఏం భరించాల్సివస్తుందో నన్న భయం తగ్గలేదు గైనా శారదని ఉత్తరం వచ్చేలో మంచి చేసుకోవాలని ఓపక ఆతృతగా వుంది మాటలు కూడా లేని టైమ్‌లో ఆ వుత్తరం వస్తే చాలా అనర్థాలు జరగొచ్చనిపిస్తోంది

ఎలా మాటాడాలి. వెళ్ళి బతిమాలితే ఇంకా లోకువై పోనూ? పోనీ ఉప్మా చెయ్యమంటే?

అప్పుడు లోకువకాదు లోకువన్నర, మూడూ ఇంటూ లోకువ ఇన్‌ఫినిటీ ఇంటూ లోకువ ఇంత బతుకూ బతికి కట్టుకున్న పెళ్లానికి లొంగి పోవటమా—

ఆ అలుసు తీసుకుని అది అన్నం, కాఫీ, నీళ్ళు అన్నిటి బదులూ ఉప్మాయే పెట్టెయ్యదూ—

ఆవేళంతా శారదని దగ్గరకి తీసుకోవాలని, ముద్దు పెట్టుకుని కబుర్లుచెప్తూ గడపాలనీ చెడామడా తిట్టాలని ఉప్మా తిని చచ్చిపోయిన వాళ్ళ కథలు కల్పించి చెప్పాలనీ, భర్తని కాదన్న మహిళ ఎలాంటిదో వివరించి శారదని కోప్పడ వద్దనీ, నాకు కోపం లేదనీ—ఇలా పరస్పర విరుద్ధాలైన ఫీలింగ్స్‌తో గడిచింది

తెల్లవారిం తర్వాత భయం అయితే తగ్గింది కానీ దిగులు, బెంగ మాత్రం తగ్గలేదు

మొదట ఇంట్లోఉంటే ఇలాగే వుంటుందని బైటికి వెళ్ళినవాడినే మళ్ళీ నేలేకుండా ఏ అనర్థం జరుగుతుందోనని వెనక్కి వచ్చేశాను.

మళ్ళీ ఇంకో బ్రిలియంట్ ఐడియా వచ్చేసింది వీధి గదిలో కూర్చుని పోస్ట్ మేన్ రాగానే ఉత్తరం లాక్కుని దాచేస్తే సరి—పెళ్ళాన్ని మార్చుకోవటం సంగతి తర్వాతైనా చూసుకోవచ్చు-ముందీ వుత్తరం గొడవ వదుల్తుంది—నన్ను నేనే అభినందించుకుని, నాపట్ల నేనే విన్రముడినై పోయి వీధి గదిలో కూర్చున్నాన—

వె[్రిమొద్దు

"అయినా వద్దన్నాక ఎందుకు చెయ్యాలి?" మనస్సు వరివరి విధాల పోవటం ప్రారంభించింది

ఒకవేళ శారద ఏ అఘాయిత్యం చెయ్యక పోయినా ఈ జన్మలో నన్ను ప్రేమించదు అనవసరంగా నన్ను చేసుకున్నానని ఏడుస్తుంది-అప్పుడింకా నిర్లక్ష్యం చెయ్యదూ?

ఎందుకు చెయ్యదూ?

ఇంట్లో అడుగు పెడతూనే శారదని పిలిచాను. పలకలేదు మళ్ళీ పిలిచాను అయినా జవాబు రాలేదు.

"ఇప్పటిదాకా అనవసరంగా జాలి పడ్డాను " ఇంకొంచెం లోతుగా కోప్పడబోతుంటే శారద వచ్చింది-చేతిలో మంచినీళ్ళ గ్లాసుతో

"పిలిస్తే పలకవేం"-వంచిన తలఎత్తి నా కళ్ళలోకి అదోలా చూసి మౌనంగా నిలబడింది.

సారీ చెప్పాలనుకున్న నాకు చిర్రెత్తు కొచ్చింది. లోపల ఏమూలో భయం వుండబట్టి కంట్రోలయిందది చాలా వరకూ.

"స్నానం -వేడినీళ్లు" అనేసి గంభీర మైన నడకతో వెనకాల చేతులు పెట్టుకుని లోపలకి వెళ్ళాను

రేపు వుత్తరం అందగానే ఏమేం జరగచ్చో ఏం భరించాల్సివస్తుందో నన్న భయం తగ్గలేదు గైనా శారదని ఉత్తరం వచ్చేలో మంచి చేసుకోవాలని ... ఆతృతగా వుంది మాటలు కూడా లేని టైమ్‌లో ఆ వుత్తరం వస్తే చాలా అనర్థాలు జరగొచ్చనిపిస్తోంది

ఎలా మాటాడాలి. వెళ్ళి బతిమాలితే ఇంకా లోకువై పోనూ? పోనీ ఉప్మా చెయ్యమంటే?

అప్పుడు లోకువకాదు లోకువన్నర, మూడూ ఇంటూ లోకువ ఇన్‌ఫినిటీ ఇంటూ లోకువ ఇంత బతుకూ బతికి కట్టుకున్న పెళ్లానికి లొంగి పోవటమా——


ఆ అలుసు తీసుకుని అది అన్నం, కాఫీ, నీళ్ళు అన్నిటి బదులూ ఉప్మాయే పెట్టెయ్యదూ——

ఆవేళంతా శారదని దగ్గరకి తీసుకోవాలని, ముద్దు పెట్టుకుని కబుర్లుచెప్తూ గడపాలనీ చెడామడా తిట్టాలని ఉప్మా తిని చచ్చిపోయిన వాళ్ళ కథలు కల్పించి చెప్పాలనీ, భర్తని కాదన్న మహిళ ఎలాంటిదో వివరించి శారదని కోప్పడ వద్దనీ, నాకు కోపం లేదనీ——ఇలా పరస్పర విరుద్ధాలైన ఫీలింగ్స్‌తో గడిచింది

తెల్లవారిం తర్వాత భయం అయితే తగ్గింది కానీ దిగులు, బెంగ మాత్రం తగ్గలేదు

మొదట ఇంట్లోఉంటే ఇలాగే వుంటుందని బైటికి వెళ్ళిన వాడినే మళ్ళీ నేలేకుండా ఏ అనర్థం జరుగుతుందోనని వెనక్కి వచ్చేశాను.

మళ్ళీ ఇంకో బ్రిలియంట్ ఐడియా వచ్చేసింది వీధి గదిలో కూర్చుని పోస్ట్ మేన్ రాగానే ఉత్తరం లాక్కుని దాచేస్తే సరి——పెళ్ళాన్ని మార్చుకోవటం సంగతి తర్వాతైనా చూసుకోవచ్చు-ముందీ వుత్తరం గొడవ వదుల్తుంది——నన్ను నేనే అభినందించుకుని, నాపట్ల నేనే విన్రముడినై పోయి వీధి గదిలో కూర్చున్నాన——



చెవులూ, కళ్ళూ రిక్కరించి

శారదవచ్చి పక్కన నిలబడింది— దగ్గింది——తలెత్తి చూశాను

నన్ను క్షమించండి అనో, ఇంకా కోవం పోలేదా అనో అంటుందని గ్రహిం చింది మనస్సు

అలా అడగ్గానే క్షమించడానికి సిద్ధ పడ్డాను ఆ తర్వాత హుషారుగా ఈల వెయ్యాలనేకాక ఏపాట యీల వేస్తే బావుంటుందో కూడా నిర్ణయించాను రెండుమూడు కొటేషన్లూ, కొన్ని స్టేట్ మెంట్లూ కూడా సిద్ధం చేసుకుని "ఊఁ" అన్నాను

"శాస్త్రిగారమ్మాయి పెద్దమనిషైందిట గంటలో వస్తాను" అనేసి వెళ్ళిపోయింది

డిజప్పాయింట్ అయినందుకు ఓ పక్క బాధగా, కోవంగా వున్నా-పోస్ట్ మేన్ వచ్చేటైముకి శారద ఇంట్లోంచి వెళ్ళటంకూడా మంచిదేనని ఆనంద పడ్డాను

టైము గడుస్తూంది పోస్ట్ మేన్ రాలేదు నాకు ఉత్సాహం క్రమంగా చల్లారి శారదా, పోస్టుమేనూ జాయిం టుగా వస్తారేమోనని భయం పట్టుకుంది

అదృష్టం బావుంది-అలా జరగలేదు

శారద వచ్చేసింది పోస్టుమేన్ రాకుండానే

వచ్చింది వస్తూనే వీధి తలుపులు మూసేసింది నాకు చెమటలు పట్టేశాయి గుండె చెమటతో పోటీపడి ఎడాపెడా కొట్టుకుంటోంది

శారద నెమ్మదిగా వెనక్కి తిరిగి పరుగుతో వచ్చి నా కాళ్ళదగ్గం

కూచుంది-తల ఒడిలో పెట్టేసింది

"మీరు చాలా ఫీలయ్యారు కదూ? ఇంకెప్పుడూ మిమ్మల్ని ఇలా విసిగించను" అంది

"ఏమిటి? ఇంత హఠాత్తుగా పశ్చాత్తాపం?"

"పోస్టుమేన్ ఉత్తరం ఇచ్చాడు. అది చదవగానే అర్థమైంది నామీద మీకెంత కోపం వచ్చిందో"

"కానీ ఆ లెటర్ దటీజ్ "

శారద నవ్వేసింది-"మీకింకా చిన్నతనం పోలేదు " అంది లేస్తూ.

"కానీ చిన్నతనం-ఆ పుత్తరమూ ఒకటి " .

ఇంగ్లీషు పిక్చరు మొదటిసారి చూస్తున్నట్లున్న నా పరిస్థితిని స్పష్టంగా వివరించాను. శారద మళ్ళీ నవ్వేసి, నా బుగ్గ గిల్లేసి ముద్దెట్టుకుంది

"ఆ పుత్తరం నమ్మేశావ?"

"ఎందుకు నమ్మను. అది రాసింది తమరే ననికూడా నమ్మేశాను"

"నేనా? నాకేం తెలుసు?"

"ఆమాత్రం బుర్ర లేదనుకున్నారా నాకు" అంటూ లోపలికి వెళ్లిపోబోయింది.

"పైగా నవ్వెన్నొకటా శారదా ఎలా తెలిసింది ఆ పుత్తరం నేనే రాశానని" అన్నాను.

"చెప్పను చచ్చినా చెప్పను చెప్పను గాక చెప్పను" పాటకూడా పాడెయ్యసాగింది.

"మా బంగారుతల్లికదూ-చెప్పెయ్యి" ఉత్తరం పైపు చేశాన-కింద ఆకాశరామన్న అని ఎడంచేత్తో రాశాను కొంపతీసి నీకు వేలిముద్రల ఎక్స్పర్ట్ లెవరైనా తెలుసా?"

"ఇంకా నయం జేమ్స్‌బాండ్ మీ అన్నయ్య అన్నారు కాదు అసలు మీకు ఆకాశరామన్న ఉత్తరాలు ఎలా రాయాలో తెలీదు"

'ఎలా రాయాలి?'

"అది నాకూ తెలీదు కానీ—ఎలా రాయకూడదో తెలుసు చెపితే ఏమిటి లాభం"

"ముందు చెప్పు"

"చెప్పను బేరం కుదిరాకే-" అంది మొండినవ్వుతో—(నవ్వుకాదు—మనిషి మొండి)

"ముందు చెప్పు—నీకు నచ్చే బహుమానమే ఇస్తా"

"అయితేనరే—ఆకాశరామన్న ఉత్తరాలు లెటర్‌హెడ్ మీద రాయకూడదు" అనేసి తుర్రుమంది వంటింట్లోకి

నా వెర్రితనం, నా పొరపాటు చేసిన మహత్కార్యానికి హాయిగా నోరంతా విప్పేసి నవ్వుకోసాగేను నవ్వు మరీ పెరిగిపోయింది అది తారస్థాయిలో వుండగా వంటింట్లోంచి శారద కేక వినబడింది" నా ప్రెజంటేషన్ సంగతేమిటి?" అని

నవ్వు ఆపుకుని హాయిగా కుర్చీలో వెనక్కి వాలి అన్నాను "ఉప్మా చేసి పట్టా"—

★

రెక్సోనా మీ చర్మాన్ని సంరక్షిస్తుంది...





మృదువుగా మెరిసేలా ఉంచుతుంది

రెక్సోనాలో ఉంది సహజసిద్ధమైన
నాలుగు నూనెల సమ్మేళనం—
కాపుషే (దేవదారు జాతి), సరళం రెక్సోనాతో స్నానం
చెయ్యండి—అది మీ చర్మాన్ని మృదువుగా
మెరిసేలా ఉంచుతుంది.
మీరెంతో ఇష్టపడే
పరిమళాన్ని చర్మంపై
విలిపి గుబాళింపజేసే
రెక్సోనా మీ చర్మ
సంరక్షణ కోసం
సహజమైన సాధనం.



రెక్సోనా మీ చర్మ సౌందర్యం కోసం

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

నీతిగల బ్రహ్మచర్యం

విశ్వం

అది-అసలే కోతి తిన్నగా వుండకుండా కల్లు తాగింది పైగా దానికి వేప కాయంత వెర్రిపట్టింది, ఇది చాలదన్నట్టు కాల్లో తుమ్మ ముల్లు గుచ్చుకుంది (కళ్లల్లో ములు గుచ్చుకునే బదుద్ధాయిలకన్నా కాల్లో ముల్లు గుచ్చుకున్న వెర్రికోతే నయం)

రోడ్డునపడి కుంటుకుంటూ నడుస్తుండగా ఆ కోతికి "గాంధీ హెయిర్ కటింగ్ సెలూన్" కనిపించింది లోపలికి ఓ గెంతు గెంతింది 'బాబ్బాబ్బాబు! కాల్లో ముల్లు తియ్యి' అంటూ అక్కడున్న గురవయ్యని ప్రాధేయపడింది నిజానికి గురవయ్యకి పనిచేయాలనిపించలేదు కానీ వచ్చింది కోతి, పైగా కల్లు తాగివుంది క్రాసోకూస్తో వెర్రికలిగివుంది-అంచేత ముల్లు తీసి అవతల పడేశాడు. 'థాంక్యూ మళ్ళీ వస్తాను' అంది కోతి 'నో మెన్షన్ రావద్దు' అన్నాడు గురవయ్య కోతి పళ్ళికిలించబోయి, గురవయ్య మూతి తన మూతికన్నా అధ్వాన్నంగా వుందని మానేసింది అటూ ఇటూ తిరిగి, మళ్ళీ రెండు పెగ్గులు ప్రభుత్వ సారా వేసుకుని గురవయ్య దగ్గిర కొచ్చింది ఏమిటి సంగతి అన్నాడు గురవయ్య

"నా ముల్లు నాకిచ్చేయ్" అంది కోతి

"అది ఎప్పుడో బైట పడేసాను" అన్నాడు గురవయ్య

"అదేం కుదరదు నా కాల్లో గుచ్చుకుని, నన్ను ఎంతో ప్రేమగా చూసుకున్న నా బుజ్జిముల్లుని నాకిచ్చేయి"

"అది బుజ్జిముల్లుకాదు-తుమ్మముల్లు"

"యతి అంటే ప్రతి అంటున్నావు"

"అసలు నీకు మతి వుందేగా"

"ఏమిటి నాకు మతిలేదా! నీకే మతిలేదు నీ సెలూన్‌కి మతిలేదు నువ్వు బైట తగిలించిన బోర్డుకి మతిలేదు నా ముల్లు ఇవ్వనంటున్నావుగా ఏంచేస్తానో చూడు"

"నేను చూస్తుండగా నువ్వు ఏమీ చేయలేవు అన్నాడు గురవయ్య కోపంగా

వెంటనే అక్కడున్న ఓ కత్తిని దొరికించుకుని బైటకు పరిగెత్తింది కోతి అలా పరిగెత్తి పరిగెత్తి ఓ చిన్న సైజు అడవిలోకొచ్చింది కోతి అక్కడ భీమారావు అనే అతను చేత్తో కట్టెలు కొడుతున్నాడు

"పిచ్చివాడా, చేత్తో కట్టెలు కొడతారా ఎవరైనా" అంది కోతి

"మరేం చేయమంటారు, నాదగ్గిర గొడ్డలికానీ, కత్తికానీ లేవు" అన్నాడు



అందితే జుట్టు, అందక పోతే కాళ్లు పట్టుకో-గల రామారావు

అతని అభినయానికి బోల్తా జాలి పడిపోయింది వెర్రికోతి. వెంటనే తనవద్ద వున్న కత్తి తీసి అతని కిచ్చింది

"ఇదీ బార్బర్‌షాపులో కత్తే


వుందేమిటండీ-హుఁ అంటే, మీరు ఎత్తుకొచ్చారని కాదనుకోండి-అలా కనిపిస్తోందంటున్నానన్నమాటండి సరే ఇవ్వండి పనికొస్తుందేమో చూస్తాను అంటే-ఇది ఎంతవరకు పనికొస్తుందా అని ఆలోచిస్తున్నానండి పోనీ-ఇవ్వండి" అంటూ తనకు తెలిసిన కూచిపూడి, కథాకళి, భరతనాట్యం కూడా ఒకేసారి అభినయించడం మొదలుపెట్టాడు

ఆ అభినయాన్ని కనులారా తిలకించిన వెర్రికోతికి దిమాక్ కరాబై ఆకత్తిని భీమారావు చేతిలో పెట్టింది వెంటనే ఆ చుట్టుపక్కలున్న చెట్లెక్కి ఫలహార సేవ కానిచ్చింది

భీమారావు ఆ కత్తిని మడిచి పంచెలో దాచుకుంటే ఇంటికెళ్ళాక గడ్డానికి ఉపయోగిస్తుంది కదా అనుకున్నాడు కోతి చూస్తుండగా కొన్ని కట్టెలు కొడితే, అది వెళ్ళిపోయాక కత్తి ఇంటికి తీసుకెళ్ళి పదును పెట్టి గడ్డానికి వాడకోవచ్చునని కట్టెలు కొట్టబోయాడు కత్తి విరిగి రెండు ముక్కలైంది భీమారావు పంచె వూడింది కోతి వచ్చి అతనిముందు నిలిచింది

"మీరిచ్చిన కత్తేమో విరిగిపోయిందండి అంటే అసలు ఆ కత్తితో కట్టెలు కొట్టకూడదనకోండి కానీ " అంటూ భీమపురాణం మొదలవుతుండగానే కోతి కట్టెలమోపుతోసహా చెట్టెక్కిపోయింది భీమారావు కాసేపు కోతిచేష్టలన్నీ ప్రదర్శించి చివరకు ఈ కథంతా చెప్పడానికి మరో కోతని వెదకే ప్రయత్నంలో పడ్డాడు.

అదే అడవిలో పేదరాశి పెద్దమ్మ అనే అవిడుంది ఆవిడ వొట్టి దద్దమ్మయినా వడలు, అవడలు ఆ అడవిలో అందరికన్నా బాగా చేస్తుంది కోతి ఆవిడ దగ్గిరకెళ్ళి 'ఈ అడవిలో వుండికూడా ఎండుటాకులు, చిన్నచిన్న పుల్లలు పెట్టి వంట చేయడమేమిటి, ఈ కట్టెలు తీసుకో' అంది చిన్న స్టీలు చెంచాకోసం ఆరు పేంట్లు, మూడు చీరలు తీసుకున్న మనిషిలా ఆవిడ మహదానందంతో కట్టెలు తీసుకొని పొయ్యిలో పెట్టింది పొయ్యి కణకణ మండుతుంటే వడలు, అవడలుతోబాటు మినపరొట్టెకూడా చేసేసింది పెద్దమ్మ ఇంతలో మళ్ళీ కోతి ప్రత్యక్షమైంది కట్టెలబదులు రొట్టె తీసుకెడుతున్నానని చెప్పడం, తీసుకెళ్ళడం కూడా చేసేసింది అడవిలోంచి వూరి పొలిమేరలలోకి వచ్చిన కోతికి వానాకాలంలో మల్లెపూల వాసన గుప్పుమంది ఇంకొంచెం నడిస్తే సర్వవిధాలా శ్రేష్ఠంగా నిలువెత్తు మల్లెదండలు తయారుచేస్తూ తోటమాలి కనిపించాడు అతగాడు ఆకలితో అలమటిస్తున్నాడు కోతి అతనికి రొట్టె ఆఫర్ చేసింది తినడం పూర్తవగానే మంచినీళ్ళిచ్చి అవికూడా తాగాక, "నా రొట్టె నాకిచ్చెయ్" అంది అడవి రొట్టె తిన్నాడేమో తోటమాలికి కోపం వచ్చి, "నేనివ్వను, నీ దిక్కున్నచోట చెప్పుకో" అన్నాడు వెంటనే ఆ రెండు దండలూ పుచ్చుకుని కోతి చెట్టుమీద చిటారు కొమ్మకు చేరుకుంది 'ఈ దండలు రాజుగారింట్లో పెళ్ళికోసం అష్టకష్టాలు పడి వానాకాలంలో వీటిని తయారుచేసేను నాకిచ్చేయి" అన్నాడు కోతి ఇవ్వలేదు నగరాని కొచ్చింది



దండలను భద్రంగా దాచి రాజుగారింట్లో వెళ్ళికొచ్చింది సమయానికి తోటమాలి దండలు తీసుకురాలేదని రాజుగారు అగ్గి మీద గుగ్గిలంలాగా భగ్గుమంటున్నాడు "వాడి తల నరికి కోట గుమ్మానికి కట్టండి" అన్నాడు "వద్దు. ఇప్పటికే మీరు నరికించిన తలలతో మీ కోట గుమ్మం నిండిపోయి కంపు కొడుతోంది మీకు కావల్సిన దండలు నేనిస్తాను" అంది కోతి

"మల్లెదండలే కావాలి" అన్నాడు రాజు తెచ్చి ఇచ్చింది కోతి. వెళ్ళయిపోయింది. దండలు నలిగిపోయాయి వాడిపోయాయి గాలిపోయాయి కోతి దండలు కావాలని అడిగింది లేదంటే పెళ్ళికూతురుతోసహా మాయమై, సరిగ్గా కథలోలాగే "ముల్లుపోయె కత్తివచ్చె ఢాంఢాం కత్తిపోయె కట్టెవచ్చె ఢాం ఢాం" అంటూ పాట ప్రారంభించింది

రాకుమార్తె కళ్ళలో నీళ్ళు పెట్టుకుని "నీకు దండం పెడతాను నన్ను నా భర్త వద్దకు చేర్చు" అంది ఆ కన్నీరు చూసి కోతి జాలిపడి ఆమెను భర్తవద్దకు చేర్చింది కళింగ దేశపు రాకుమార్తెకు కన్నుకొడదామనుకుంటున్న ఆమె భర్త కోతితో, "నువ్వసలే కోతివి, నిన్నెవరు నమ్మమన్నారు నా భార్యను లేవదీసుకుపోయావు నాతిగల బ్రహ్మచర్యంమీద నాకు నమ్మకం లేదు మీ ఇద్దరికీ ఎలాంటి సంబంధం లేదని ఎలా నమ్మడం?" అంటూ ప్రశ్నించాడు.

"అధికారంతోటి, డబ్బు మదంతోటి కళ్లు మూసుకుపోయినవారికి వెదడు మోకాలలో వుంటుందని నాకిప్పుడే అర్థమైంది నీ భార్యకు నాకు సంబంధం వుండడానికి ఆస్కారమే లేదు ఎందుకంటే నేను ఆడకోతిని" అంటూ వెళ్ళిపోయింది కోతి,★

మాయా బజార్

సత్యనారాయణ సాహు

పాత పేపర్లన్నీ తిరగేస్తున్నాడు రామం.

తన స్నేహితుడు నిరుద్యోగి క్రిష్ణారావు చెప్పిన ఆ బ్యాంక్ రిక్రూట్ మెంట్ అడ్వర్ టైజ్ మెంట్ కోసం గాలిస్తున్నాడు. లైబ్రరీలో నిశ్శబ్దం తాండవిస్తోంది, జనం లేక. ఈఒక్క షెల్ఫ్ కదిలితే లైబ్రరీ మూసి వెళ్ళిపోవాలనుకుంటున్నాడు, పక్కనే కునుకు పాట్లు పడుతున్న లైబ్రేరియన్— అఫ్ కోర్స్ లైబ్రరీ మూయటానికి ఇంకా అరగంటకు పైగా వ్యవధి ఉన్నా—

రామం ఒక పేజీ దగ్గర ఆగిపోయాడు. తను కోరుకున్న బ్యాంక్ వారి సింబల్ చూసి-

కాని అది రిక్రూట్ మెంట్ అడ్వర్టైజ్ మెంట్ కాదు

"మీసొమ్మును మా దగ్గర డిపాజిట్ చెయ్యండి. మీరు ఈనాడు మావద్ద దాచిన సొమ్మును పదేళ్ళకు (సుమారుగా) మూడు రెట్లు చేసి మీ చేతుల్లో ఉంచుతాం. మీ అమ్మాయి పెళ్ళికి అక్కరకు వస్తుంది" అని ఆ ఫలానా బ్యాంక్ వారు ప్రకటనతో బాటు ప్రక్కనే ఒక అందమైన పెళ్ళి కూతురు ఫొటో కూడా వేశారు.

అయితే ప్రకటన చూసిన రామంకు తీరని సందేహం దొలిచేసింది - వరకట్నాన్ని నిషేధించాం అని ఒకవైపు ప్రభుత్వం, మరొకవైపు స్త్రీజనోద్ధరణ సంఘాలు ఎలుగెత్తి చాటుతుంటే, బాధ్యతగల ఈ బాంక్ వారు అమ్మాయి పెళ్ళి కోసమని డబ్బు దాచుకోమంటున్నారేమిటా అని జుట్టు పీకేసుకున్నాడు.

కాని ఈ సంఘసంస్కరణ ఉపన్యాసాలు ఉపన్యాస వేదికల వరకున్నూ, చట్టాలు న్యాయస్థానం నాలుగుగోడల వరకే పరిమితం అన్న సత్యాన్ని అందరు ఎరుగుదురనే నిజం రామంకు ఇంకా తెలియదు.

ఎలాగైతేనేం, లైబ్రరి మూసే లోగా తన పని సాధించుకొని బయటపడ్డాడు రామం.

బ్యాంకులో తమ పనుల కోసం అడుగు పెట్టే వాళ్ళు ఖరీదైన మనుష్యులే గనుక మిగతా అన్ని వ్యవహారాలు కూడ ఆ ఖరీదు లోనే ఉండాలన్నట్టుగా దరఖాస్తు తో పాటు యాభై రూపాయల డ్రాఫ్ట్ జత చేస్తే తప్ప అభ్యర్థి అర్హతను పరిగణింపబడదు అన్న బ్యాంకి వారి నిబంధనను బుద్ధిగా పాటించాడు మన రామం.

కాలచక్రం ఆరు నెలలు గిర్రున తిరిగింది. ఈ ఆరు నెలలలో జరిగిన కథ మామూలే.

రామం రిటెన్ టెస్ట్ వ్రాయటం - మా ఆఫీసుల్లో పనులెంత నిదానంగా చేస్తామో, మా రిక్రూట్ మెంట్ పద్ధతి కూడా అలాగే ఉంటుందని పరీక్ష రాసిన ఐదున్నర నెలలకు ఇంటిమేషన్ వచ్చింది ఆ బ్యాంకు హెడ్డాఫీసు నుండి!

కవరు తెరవడానికి రామం చేతులు వణికాయి. కవరును రామం తండ్రి చేతిలో పెట్టాడు.

ఆయనకూ ఆతృత ఎక్కువగానే ఉన్నా



తెరిస్తే ఎటువంటి వార్త చెప్పాలో-ఇంతకు ముందర చాలాసార్లు అనుభవము అయ్యింది కాబట్టి ఆయన కాస్తా ఆ కవరును తన కుమార్తె చేతిలో పెట్టాడు.

ఎట్టకేలకు కవరు తెరవబడింది!!

అందులో వున్న విషయము ఇంతకు ముందర లాంటిది కాదు.

రాముం రిజెవ్‌లో సెలెక్టు అయ్యాడు.

పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారి దయా అంటూ ఇంటర్వ్యూకు హాజరు కావటానికి ఇంకా ఒకటిన్నర రోజుల టైముంది.

నమ్మకం కుదరక మళ్ళీ మళ్ళీ చదివాడు రామం. కవరు మీది ఎడ్రసు చూసాడు. అది తనకుద్దేశింపబడినదేనా అని ఖాయం చేసుకోవటానికి.

తారీకు చూసుకున్నాడు, కంగారుగా ఏప్రిల్ ఫస్టేమోనని,

మరి నిజంగానే రామం రిజెవ్‌లో సెలెక్టు అయినాడు.

ఇంటర్వ్యూ హాజరయ్యాడు. హాజరవ్వడమేమిటి ఇంటర్వ్యూ బాగానే చేసాడు.

పగలు తర్వాత రేయిని, రేయి తర్వాత

పగటిని అతి కష్టం మీద ఈడ్చుకుంటూ కాల చక్రం నెల రోజులు తిరిగింది.

ఒక పగటి పూట పిడుగులాంటి వార్త తో తండ్రి దగ్గరకు చేరాడు రామం.

"నాన్నా—ఇంటర్వ్యూ కేవలం ఫార్మల్ అట—సెలెక్షన్ కోసం వేరే ప్రయత్నాలు చేసుకోవాలట"

"ఈ విషయం నీకెవరు చెప్పారు?"

"ఎవరు చెబితే యేం గని పోస్టింగ్‌కి పదివేలు రేటు పెట్టేశారట"

"ఛ ఛ నేను నమ్మను. లంచాలు తీసుకొని ఉద్యోగాలివ్వటమనే జాడ్యం ఇంకా బ్యాంకుల్లోకి ప్రాకలేదు రామం. తప్పుడు సమాచారం విని ఉంటావు."

"లేదు నాన్నగారు-గతసారి రిక్రూట్‌మెంట్‌లో పదివేలు ఇచ్చినతనే చెప్పాడు. అఫ్‌కోర్స్ అతని ట్రయల్స్ ఫెయిలవ్వటం వలన అతని సొమ్ము అతనికి వాపస్ వచ్చేసిందట."

"అలాగా! అయినా లంచం ఇచ్చి ఉద్యోగం సంపాదించే స్థితికి మనం దిగజారిపో వద్దు" అని అంతటితో ఆ సంభాషణకు ముగింపుపాడేశాడు. నీతీ నిజాయితీని నమ్ముకొని ముక్కు సూటిగా గవర్నమెంటు ఆఫీసులో ఆఫీసరు ఉద్యోగం వెలిగించి, రిటైరై—సర్వీసులో నండి రిటైరయినా, ఈతి బాధల నుండి విశ్రాంతి పొందక ప్రెస్ ఆఫీసులో నూట యాభై రూపాయలు జీతం తెచ్చే పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్న నిజాయితీల వాసుదేవరావు అని పేరు పొందిన— రామం తండ్రి.

అంతవరకు చాటుగా ఉండి అంతా వింటున్న రామం అమ్మగారు రంగ ప్రవేశం చేస్తూ—"నెలకు ఆరు వందల రూపాయల జీతం వచ్చే ఉద్యోగం కోసం ముష్టి పది వేలు లంచం అడుగుతున్నారంటే— మరి అడగరూ? ఈయనలాగా అందరు మడిగట్టుకొని కూర్చోరు కదా" అని తన అక్కసు అంతా వెళ్ళ గ్రక్కుకుంది.

ఇదే అదననుకొని "అది కాదమ్మా ఉద్యోగం వస్తే మనకు పదివేలు ఖర్చవుతుంది. లేకపోతే మన డబ్బు మనకు వచ్చేస్తుందట కూడా" అని తల్లి వైపు ఆశగా చూశాడు రామం.

రామంకు ఉద్యోగమొస్తే తన కూతురితోపాటు పదివేలు సమర్పించటానికి సిద్ధంగా ఉన్న తన తమ్ముని గూర్చి అప్పటికే ఆలోచనలు చేస్తున్న రామం తల్లి, వచ్చిన అవకాశాన్ని రెండు విధాలుగా వాడకొనదల్చి, ప్రక్క ఊర్లో ఉన్న తమ్ముడు దగ్గరకు ప్రయాణం కట్టింది కొడుకుతో సహా.


ఉద్యోగం రాక పోయినట్లయితే డబ్బు తిరిగి వచ్చేస్తుంది - అడ్వాన్సుగా వెయ్యి రూపాయలు యిస్తే చాలు. అనే నిబంధనలు నచ్చాక రామం మామగారు, తన వియ్యంకుడికి తెలియకుండా రంగంలోకి దిగారు.

(మేన) మామ, (మేన) అల్లుడు ఎకాఎకి ఆ బ్యాంకు కార్యాలయం వెలసిన నగరం చేరుకున్నారు.

ఎలాగైతేనేం రామం దగ్గర స్టాకు ఉన్న సమాచారం సహాయంతో మధ్యవర్తి గుర్నాథం వద్దకు చేరుకున్నారు.

అంతకు ముందర రిక్రూట్‌మెంట్స్‌లో తను ఎవరెవరికి ప్రయత్నం చేయగా సెలెక్ట్ అయ్యింది- ట్రయల్స్ ఫెయిలవ్వగా ఎవరెవరికి డబ్బు వాపసు ఇచ్చినది ఏకబిగిన ఏకరువు పెట్టి వెయ్యి రూపాయలు అడ్వాన్సుగా తీసుకున్నాడు గుర్నాథం.

"యేమిటో ఇక్కడ డబ్బు పుచ్చుకోనేది, అక్కడ మీ పని కోసం ఈ మొత్తాన్ని సమర్పించుకునేది నా చెయ్యే అయినా నాకు ఇందులో వచ్చేది టెన్ పర్సెంట్ మాత్రమే, ఇచ్చిన వాళ్ళు బాగానే ఉంటారు. పుచ్చుకొనే వాళ్ళు బాగానే ఉంటారు. కథ నడిపే నాదే ఈ రిస్క అంతా—అందుకే దయ చేసి ఈ విషయం బయటకు పొక్కనివ్వకండి: మరేం లేదు. మీ సెలెక్షన్ దెబ్బ తింటుంది. అఫ్ కోర్సు మీ డబ్బు మీకు అందుతుంది గాని పని జరుగదు." అని గుర్నాథం వ్యాపార నిబంధనను నొక్కి



మరీ చెప్పా.

ఈ మాటల వలన గుర్నాథం తెలైక్కిన మనిషిగా చేస్తున్నది అవినీతి అయినా నీతివంతంగా జరుపుకొస్తున్న పెద్ద మనిషిగా కనబడ్డాడు—మామ అల్లుళ్ళకు.

ఫలితం టెలిగ్రాం ఇస్తామన్నాడు గుర్నాథం. "స్టార్టు" అని టెలిగ్రామిస్తే పని జరిగింది అడ్వాన్సు గాక మిగతా డబ్బు వెంటనే పట్టుకొని వస్తే పోస్టింగ్ ఆర్డర్సు రిలీజవుతాయి యనిన్నూ

"రిగ్రెట్" అని ఇస్తే–పని జరుగలేదు–వాపసు చేస్తున్న అడ్వాన్సుసొమ్ము MO గా తీసుకొస్తున్న పోస్ట్‌మాన్ కోసం ఎదురు చూడమనీన్నూ—తను ఇవ్వబోయే టెలిగ్రామ్ కోడ్‌లను డీకోడ్ చేసి చెప్పాడు గుర్నాథం.

మామా అల్లుళ్ళిద్దరూ ఎవరూరు వారు చేరుకున్నారు.

ఇటువంటి ప్రయత్నమే తమ ఆఫీసులో కొత్తగా చేరిన శామ్యూల్ చేస్తూ, అగ్రావుప్సగా ఇవ్వడానికి వెయ్యి రూపాయలు తన దగ్గిర అప్పుగా తీసుకున్నప్పుడు, రామం మామగారి మనసు కుదుటపడింది—తన అల్లుడికోసం ఫైనాన్స్ చేసిన వెయ్యిరూపాయిలు పోదని కాకపోయినా—పోతే తనతోపాటు పడ్వటానికి ఇంకొకడు దొరికాడని.

రెండు నెలలు పోయిన తర్వాత ఒక రోజున శామ్యూల్ తన సీటు వద్దకు వచ్చి "సారీ గురూగారూ—మీ వెయ్యి రూపాయలు వారం రోజుల్లో ఇచ్చేస్తాను–నేను తీసుకున్న పని జరుగలేదు" అని అంటూ–"రిగ్రెట్" అనే పొడి అక్షరాలతో మన్న టెలిగ్రాము చూపించాడు.

తన మేనల్లుడి సంగతి ఏమైందా అని, ఆఫీసు మూయటానికి గంటన్నర ముందే ఇంటికి చేరుకున్న రామం మామగారు—రామం తన కూతురితో మాంఛి హుషారుగా కబుర్లు చెబుతున్న వైనాన్ని చూసి మనసుని కుదుట పెట్టుకున్నారు.

ఆ మరునాడే మామ అల్లుళ్ళు గుర్నాథం వద్దకు వెళ్ళి కృతజ్ఞతలతో పాటు, సెలెక్షన్ విషయం రూఢీ చేసుకొని, ఆ మిగిలిన తొమ్మిది వేల పైకాన్ని సమర్పించు

కున్నారు.

పోతే—సార్టు టెలిగ్రాం అందుకున్న రామంకు అనుకున్నట్లుగా మూడోనాటికల్లా appointment letter వచ్చింది కాని "రిగ్రెట్" టెలిగ్రామ్ అందుకున్న శామ్యూల్‌కి మాత్రం అడ్వాన్సు ఇచ్చిన సొమ్ము తిరిగి రావటానికి పదహారు రోజులు పట్టింది. వాపస్ వచ్చిన సొమ్ము తనుఇచ్చిన వెయ్యి రూపాయలు కాక, తొమ్మిది వందల తొంభై రెండు పైన కొద్దిగా చిల్లర పైసలు. పోయిన సెలక్షన్ పోయినా, ఈ అవినీతి వ్యవహారంలో కూడ ఇంత నిజాయితీని మెచ్చుకోకుండా ఉండలేక పోయారు- శామ్యూల్ మరియు అతనితోపాటు మిగిలిన వాళ్ళ ఆఫీస్ సిబ్బంది

ఇద్దరు అభ్యర్థులు ఒకేరకంటి ఉద్యోగాల కోసం ఒకేవ్యక్తిద్వారా (గుర్నాథంద్వారా) సుమారు ఒకటి రెండు రోజుల తేడాలో ప్రయత్నిస్తే—ఫలితం ఒకేలా రావాలి. మరి కథ తన మేనల్లుడికి సుఖాంతం, తన కొలీగ్ శామ్యూల్‌కు దుఃఖాంతం అయింది ఏమిటా అని ఆలోచనల్లో పడకుండా ఉండలేక పోతున్నారు రామం మేన మామగారు (ఇటీవల మామగారు గానే convert అయిపోయారు.) ఇందులో కూడా అదృష్టం. లేకపోతే యోగం, లేకపోతే భగవంతుని చల్లని చూపు లేకపోతే కర్మఫలం, లేకపోతే etc. ...ఉన్నాయా? అన్న ప్రశ్న—వేధించి—వేధించి ప్రశ్నగానే మిగిలి పోయింది

కాని రోజులనుండి ఇదే ప్రశ్న గుర్నాథం భార్యామణికి కూడా వేధిస్తుంటే ఉండబట్టలేక ఒక రోజున మొహమాటపడ్తూనే భర్తను అడిగేసింది

"అవునండి-మీకు ఉద్యోగం దొరక్క, ఇటుఉద్యోగానికీ—అటు పెళ్ళికి యేజ్ బార్ అయితే మీరేదో ఈసిటీలో వ్యాపారం పెట్టారని మన పెళ్ళి నిశ్చయం కాకముందు నాకు తెలిసిన విషయం—మీరు చూస్తే ఇంటికొచ్చిన వాళ్ళందరికీ ఉద్యోగ లిప్పిస్తూ మనటమే తప్ప వేరే వ్యాపారం ఏమీ చేస్తున్నట్లుగా లేదే.


ఇది ఊహించని ప్రశ్నం కాక పోవటం వలన గుర్నాథం సమాధానం చెప్పబోయే ముందర ఉపోద్ఘాతంలా ఓ నవ్వు నవ్వి సరూ (గుర్నాథం భార్య పేరు సరోజనమ్మ అయినా, ఆవిడ కొద్దిగా నోటిదురుసు మనిషని పెళ్ళైన ఈ రెండు నెలల్లో గమనించిన గుర్నాథం ఆ యా సమయాల్లో ముద్దుగా ఆమెను "సరూ" అని పిలుస్తుంటాడు లెండి) "నువ్వు చాలా తెలివైన దానివే. ఏమిటో అనుకున్నాను సరే నీకు చెప్పకేం? ఇదే మన వ్యాపారం.

"అంటే" పూర్తిగా చెప్పమనే సరోజనమ్మ సవాల్

"ఏముంది? నువ్వు కొంతవరకు ఫాలో అయ్యే వున్నావు గనుక టూకీగా చెప్తాను. రిటెన్ టెస్టులో యెంతమంది సెలెక్ట్ అయ్యారో ఆ లిస్ట్ తెస్తాడు మన కూర్మారావు-వాడే-అప్పుడప్పుడు మనింటికి వస్తూంటాడు సీజనులో-బాయ్ రిక్రూట్‌మెంట్ సెక్షనులో పన్జేస్తున్నాడని చెప్పానే అతను. వాడు తెచ్చిన లిస్టులో-పిత్తైనంత మందిని మనదగ్గరకు రప్పించుకోటానికి మన బంధువులద్వారానో, స్నేహితుల ద్వారానో పుకార్లు మొదలుపెడతాం లంచం ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కునే ఆశ ఉన్న పురుగులన్నీ ఇక్కడ వాల్తాయి."

"మరైతే వాళ్ళగూర్చి మీరెవరికి చెబుతారండి?"

ఆప్రశ్నకి గుర్నాథం-ఓ మహత్తరమైన చిత్రం అని ప్రకటించిన తెలుగు చెత్త సినిమాలో-పళ్ళూడిపోగా కట్టుడు పళ్ళతో ముసలి హీరోగరు ఆ యేడే టీన్ యేజ్‌లోకి వచ్చిన అమ్మాయితో రొమాంటిక్ సీన్‌లో అవస్థ పడుతుంటే చూస్తున్న ప్రేక్షకుడికి వచ్చే నవ్వులాంటి నవ్వు రాగా ఎట్టకేలకు ఆపుకొని "మనం యెవరికి చెప్పడమేమిటి. ఇంటర్వ్యూలయ్యాక మన కూర్మారావు ఫైనల్ సెలెక్షన్ లిస్టు తీసు



తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి ఉత్పాదన కర్నూల్ (ఆంధ్రప్రదేశ్)

కొని వస్తారు అందులో మనకొచ్చిన కేండిడేట్స్‌లో ఎవరెవరు సెలెక్ట్ అయ్యారో వాళ్ళకి స్టార్ట్ టెలిగ్రాములు, ఫెయిలయిన మన కేండిడేట్స్‌కి రిగ్రెట్ టెలిగ్రాములు కొట్టేస్తాను వాళ్ళకు ఇంటర్వ్యూలు అందే లోగా మన టెలిగ్రాములు ముందరే అందుతాయి కాబట్టి మనమే వాళ్ళను ఇంటర్వ్యూలో నెగ్గించామని - కొందరు టెలిగ్రామ్ అందగానే-కొందరు అప్పాయింట్‌మెంట్ లెటర్ అందాక కన్‌ఫర్మ్ చేసుకొని వస్తారు కొందరు వెయ్యి ఇచ్చాం కదా మిగిలింది ఎగనామం పెడితే ఏం చేస్తాడా అని అసలు రారు. వాళ్ళు మన కంటే తెలివైన వాళ్ళనుకో.

సెలెక్ట్ అయినవాళ్ళలో ఒకరిద్దరు పైకము మనకు ముట్టచెప్పగానే తప్పిపోయిన మన సోదరులకు ఆ అడ్వాన్సు సొమ్ము మన టెలిగ్రాము మరియు M.O. కమీషన్ మినహాయించి మిగిలిన సొమ్ము M.O. చేస్తాము. అందుకే ఒక్కొక్కసారి వీళ్ళ అడ్వాన్సులు రిటర్న్ చేయటానికి పదిహేను ఇరవై రోజులుకూడా పట్టేస్తుంది."

"నీ మొహం చూస్తుంటే నాకంటె తెలివిగా ఏదో ఆలోచిస్తున్నట్టున్నావే - ఈ అడ్వాన్సు సొమ్ము మాత్రం ఎందుకు రిటర్న్ చేయాలి అని-అవునా? అక్కడే వుంది కిటుకు మన నిజాయితీమీద ప్రజలకు గురి యేర్పడుతుంది. మన నిజాయితీగూర్చి చిలవలు పలవలుగా చెప్పుకుంటూ ఈ ఫెయిలయిన తమ్ముళ్ళంతా మన వ్యాపార ప్రచారానికి మున్ముందు పనికొస్తారు చెప్పానుగా ముందరే. ఇది వ్యాపారంమని. దీనికి గుడ్‌విల్ అవసరము ప్రచారంకూడ అవసరం మరి

పోతే ఇందులోకూడా కొద్దిగా ఖర్చులు లేకపోలేదు వచ్చిన సొమ్ములో టైపిస్ట్ కూర్మారావుగాడికి నాలుగో వాటా ఇవ్వాలి. వచ్చినవాళ్ళకు-వాళ్ళు మనకు బేరం ఇచ్చినా ఇవ్వకపోయినా మర్యాదలు. ఇదీ మన వ్యాపారం. ఎప్పుడైనా మన గుట్టు రట్టయితే అడ్వాన్సులతో మకాం మార్చి వేరే ఇటువంటి బిజినెస్ పెట్టుకుంటాం."

"అదిగో అప్పుడే పట్టుబడిపోయినట్లు వెర్రిమొహం పెట్టెయ్యకు. మనం పట్టుబడాలంటే ఎంత కథా కమామీషు జరగాలి? ఎవరో ఒకరు మనగూర్చి కంప్లెయింట్ చెయ్యాలి. మళ్ళీ సరియైన ఆధారాలతో పట్టుకోవాలి ఆ తర్వాత కోర్టులు సాక్ష్యాలు వగైరా అన్నీ ఉన్నాయా?

అసలు మనమీద కంప్లెయింట్ పెట్టేవాడెవడు? మనం ఎవరి దగ్గరైతే మొత్తం సొమ్ము తీసుకుంటున్నామో వాడు ఉద్యోగంలో చేరి బ్రహ్మాండంగా పనిచేసుకుంటుంటాడా? వాడికి మనగూర్చి ఆలోచించే తీరికగాని, అవసరముగాని వుండవు. వాడు ఇచ్చిన సొమ్మువలన పని జరిగిందా లేదా అన్నదే చూస్తాడుగాని తీసుకున్నవాడు చేయించాడా లేదా? అని ఆలోచించడు. ఇక సెలెక్షన్‌లో ఫెయిలైన వాడికా? అడ్వాన్సు సొమ్ము వాపస్ చేస్తాం గనక వాడు నెక్స్ట్ టైమ్ బెటర్ లక్ అనుకొని కిమ్మనకుండా ఊరుకోవటమేకాక మన వ్యాపారం గూర్చి మనం నియమించని ప్రచార సాధకుడుగా మనకే సహాయం చేస్తాడు

అయితే ఈ వ్యాపారం ఎంతవరకు సమంజసమైనదనే ప్రశ్నకు నా వినయపూర్వకమైన సమాధానం ఇదీ-కోట్లుకోట్లు తమ వ్యాపారాల్లో లాభాలు గడిస్తున్న పెద్దపెద్ద కంపెనీలు తమ ఆఫీసుల్లో పనిచేయటానికై ఉద్యోగులను నియామకము చేయటానికి అగు ఖర్చు తమకు సంబంధించిందే అయినా "అప్లికేషన్ ఫీజ్" అనే పేరుతో పెద్ద మొత్తాలనే నిరుద్యోగులవద్ద గుంజుతున్న వ్యాపారం-తనకున్న మెరిట్ వలన కాక తనకున్న డబ్బును ముడుపుపెట్టి ఉద్యోగాలను కొనుక్కోవాలనుకునే వాళ్ళ వ్యాపారం-కట్నానికీ-పెళ్ళికీ, పెళ్ళికీ-ఉద్యోగానికి ముడిపెట్టబడిన వ్యాపారం-ఈ అన్ని వ్యాపారాలు యే కోవలోకి వస్తాయో-నా వ్యాపారం అంతే. ★

పందెం

మూలం: ఆంటన్ చెకోవ్ · అనువాదం: కె. సదాశివరావు

శిశిర ఋతువులో ఒక చీకటి రాత్రి. వదిహేనేళ్ళనాడు ఆదేరోజున ఒక డిన్నర్ పార్టీని గురించి ఆలోచిస్తూ గదిలో **మూలనుండి మూలకు** పచారు చేస్తున్నాడొక వృద్ధ శ్రీమంతుడు. ఆనాటి పార్టీలో మంచి వాక్చాతుర్యం గల మేధావులెందరో వున్నారు. వారి సంభాషణల్లో దొర్లిన విషయాలలో ముఖ్యమైనది మరణశిక్ష! అతిథులలో చాలామంది-వారిలో పేరుమోసిన పండితులూ, పత్రికా విలేఖరులూ, రచయితలూ, ఫిలాసఫర్స్.. మరణశిక్షకు వారి వ్యతిరేకతను వెలిబుచ్చారు. శిక్షాస్మృతిగా మరణశిక్ష అతి పురాతనమూ, అనాగరికమైనదిగానూ, నాగరిక ప్రపంచానికి బొత్తిగా అనర్హం! పైగా అది అధర్మం! ప్రపంచవ్యాప్తంగా మరణశిక్ష స్థానంలో యావజ్జీవ కారాగార శిక్ష అమలుపరచడం న్యాయమని వారంతా అభిప్రాయపడ్డారు.

"మీతో నేను ఏకీభవించను" అన్నాడు శ్రీమంతుడు. నామట్టుకు నేను మరణశిక్షగానీ, యావజ్జీవ కారాగారశిక్ష గానీ అనుభవించలేదు. కాని న్యాయంగా చూస్తే నామట్టుకు మరణశిక్షే నీతిదాయకమనీ, దయాపూరితమనీ తోస్తున్నది. ఉరి క్షణంలో చంపేస్తుంది. యావజ్జీవ కారాగార శిక్ష క్షణక్షణమూ ప్రాణాలు తీస్తూ చంపుతుంది. ఏది దయాదాక్షిణ్యపూరిత మరణం? కొద్దిక్షణాలలో చంపడమా? లేక ఏళ్ళ తరబడి కొద్దికొద్దిగా ప్రాణాలు తీయడమా?"

"రెండూ అధర్మమే!" ఒక అతిథి అన్నాడు.

"ఎందుకంటే రెంటి లక్ష్యమూ ఒకటే-ప్రాణాన్ని తీయడం!' ప్రభుత్వం దేవుడు కాదు తలుచుకోగానే తాము తిరిగి పోయలేని ప్రాణాన్ని తీసే అధికారం ప్రభుత్వానికి వుండకూడదు"

అతిథులలో ఒక కుర్ర లాయర్ వున్నాడు. అతడి వయస్సు దాదాపు ఇరవై ఐదేళ్ళుంటుంది. అతడి అభిప్రాయాన్ని అడిగినప్పుడు అతడిలా అన్నాడు.

"మరణశిక్షా, యావజ్జీవ కారాగార శిక్షా రెండూ నా దృష్టిలో అధర్మమే! కాని వాటిలో నేను ఏదో ఒకదాన్ని కోరుకోవలసివస్తే నేను రెండో శిక్షనే కోరుకుంటాను. చావుకంటే ఎలాగో ఒకలా బ్రతకడమే మెరుగు."

అప్పుడు చర్చ మంచి ఆసక్తిదాయకంగా సాగింది. శ్రీమంతుడు ఆ రోజులలో యువకుడు. అసహనంతో చిరుకోపంతో పిడికిలితో బల్లమీద గుద్ది కుర్ర లాయర్‌తో అన్నాడు.

"అబద్ధం! మీరు ఐదేళ్ళు కూడా జైలులో వుండలేరని నేను ఇరవై లక్షలు పందెం వేస్తాను"

"మీరు సీరియస్‌గా మాట్లాడుతున్నారనుకుంటాను" అన్నాడు కుర్రలాయర్ తాపీగా. "అయితే నేనూ పందెం వేస్తాను. ఐదేళ్ళేం ఖర్మ! పదిహేనేళ్ళుంటాను"

"పదిహేనా? సరే!" అని దాదాపు అరిచాడు శ్రీమంతుడు.

"జెంటిల్‌మెన్! నేను ఇరవై లక్షల పణం పెడుతున్నాను."

"ఫ్రెండ్స్! నాకూ సమ్మతమే. మీ పందెం ఇరవై లక్షలూ, నా పందెం నా స్వేచ్ఛ!" అన్నాడు లాయర్.


ఆ విధంగా పరిహాసాస్పదమైన, అర్థరహితమైన పందెం వేయడం జరిగింది. ఆ రోజులలో శ్రీమంతుడు లెక్కపెట్టలేనన్ని లక్షల ఆస్తితో-పొగరుబోతుగా, ధీమాగా వుండేవాడు. అతడు ఈ పందెంతో ఆనందంలో తలమునకలై పోయాడు. భోజనం చేస్తున్నప్పుడు లాయర్‌తో హేళనగా అన్నాడు.

"చూడండి! మీరు కొంపలు మునగకముందే విచక్షణతో ఆలోచించండి. ఇరవై లక్షలంటే నాకు చిల్లిగవ్వతో సమానం. కాని మీరు మీ జీవితంలో అందమైన మూడు నాలుగేళ్ళు అనవసరంగా పోగొట్టుకుంటారు. మూడు నాలుగేళ్ళే అంటున్నానెందుకంటే అంతకంటే మీరు భరించలేరు. మరో విషయం కూడా మరిచిపోకండి. స్వయంగా వేసుకున్న జైలుశిక్ష బలవంతంగా వేసినదానికన్నా దుర్భరమైనది. మీ స్వేచ్ఛ మీ చేతిలో వున్నదన్న ఆలోచన ప్రతిక్షణమూ గుర్తుకొచ్చి జైలు గదిలమధ్యే మీ జీవితాన్ని నరకప్రాయం చేస్తుంది. నాకు మీమీద జాలి వేస్తున్నది."

శ్రీమంతుడు ఇప్పుడు గదిలో పచార్లు చేస్తూ ఇదంతా జ్ఞాపికి తెచ్చుకుని తననిలా ప్రశ్నించుకున్నాడు.

"నేనీ పందెం ఎందుకు వేశాను? దీనివల్ల ఏమి మంచి జరిగింది? లాయర్ తన జీవితంలో పదిహేనేళ్ళు వృధా చేసుకుంటాడు. నేనో ఇరవై లక్షలవతల పారేస్తాను. దీనివల్ల మరణశిక్ష కారాగారశిక్షకన్నా మంచిదో కాదో ప్రజలకెలా తెలుస్తుంది. అర్థంగాదు! ఎన్నటికీ కాదు. అంతా నిరర్థకం, నిరుపయోగం. నా విషయంలో - ఇదంతా ధనమదంతో కూడిన చాపల్యం!! మరి లాయర్ విషయంలో? అది అంతులేని ధనలోభం!!

భోజనాల తర్వాత ఏమి జరిగిందో అతడికి జ్ఞాపికి వచింది. పందెం వేసినట్టుగానే లాయర్ తన ఏకాంత కారాగార శిక్షని శ్రీమంతుడి తోటలో వున్న ఒక చిన్న ఇంటిలో నిబంధనలకి అనుగుణంగా ఖచ్చితంగా అనుభవించాలని నిర్ణయించబడింది. నిర్బంధన కాలంలో ఇంటి గడప దాటరాదనీ, మనుష్యులను చూడరాదనీ, మానవ కంఠస్వరాలను వినరాదనీ, ఉత్తరాలనీ, వార్తాపత్రికలనీ చూడరాదనీ ఇరుపక్షాలూ ఒప్పుకున్నారు ఏదైనా ఒక సంగీత వాయిద్యం వుంచుకోవడానికీ, కావలసినన్ని పుస్తకాలు చదవడానికీ, ఉత్తరాలు వ్రాయడానికీ, తనివితీరా మద్యాలు త్రాగడానికీ, చుట్టలు కాల్చుకోవడానికీ అతడికి అనుమతి ఇవ్వబడింది. ఒప్పందం ప్రకారం నిశ్శబ్దంగా



ప్రత్యేకంగా కట్టబడిన చిన్న కిటికీ ద్వారా అతడు వుత్తరాలు వ్రాసి పంపించవచ్చు. తనకు కావలసిన భోజనం, వస్తువులు, పుస్తకాలూ, సంగీతం, మద్యం. ఒక చిన్న నోటు పంపిస్తే తనకు కావలసినవన్నీ పంపించబడతాయి అన్ని విషయాలతో జాగ్రత్తగా వ్రాయబడిన ఒప్పందం పకడ్బందీగా కారాగారవాసాన్ని కఠినంగా ఏకాంతంగా వుండేలా చేసింది. లాయర్ ఖచ్చితంగా పదిహేనేళ్ళు ఆ పరిస్థితిలో వుండాలి. ఒప్పందంలోని ఏ షరతుని ఉల్లంఘించినా, లేక పందెపు కాలానికి కనీసం రెండు నిముషాల ముందుగా పారిపోయినా శ్రీమంతుడు ఇరవై లక్షలివ్వాల్సిన అవసరం వుండదు.

చెరలోవున్న మొదటి సంవత్సరంలో లాయర్ అతడు పంపించిన చిన్న ఉత్తరాలనుబట్టి, వూహిస్తే భయంకరమైన ఒంటరితనంవల్ల బాధపడ్డాడని తోస్తుంది. అతడు నిర్బంధంలో వున్నవేవునుండి రాత్రింబవళ్లు పియానో సంగీతం వినిపించేది. అతడు మద్యాన్ని, పొగాకుని వద్దన్నాడు.

"మద్యం కోర్కెల్ని రేపుతుంది. ఖైదీకి కోరికలే ముఖ్యమైన శత్రువులు. అంతేకాకుండా మద్యాన్ని ఒంటరిగా త్రాగడంకన్నా తెలివితక్కువతనం వుండదు. పైగా పొగాకువల్ల ఈ గదంతా కంపుకొడుతున్నది" అంటూ అతడు వ్రాశాడు.

మొదటి సంవత్సరంలో తేలిగ్గా చదివేయగలిగిన నవలల్ని చాలా చిక్కులతో ఉక్కిరి బిక్కిరి చేసే ప్రేమకథల్ని- క్రైం కథల్ని, హాస్యకథల్ని లాయర్ కోసం పంపించారు.

రెండో సంవత్సరంలో పియానో వినిపించడం మానేసింది. లాయర్ మహా కావ్యాల్ని పంపించమని అడిగాడు. ఐదో ఏట మళ్ళీ సంగీతం మొదలైంది ఖైదీ మద్యం కావాలని అడిగాడు. ఆ ఏడంతా అతడు తిండి తింటూ తప్పత్రాగుతూ మంచం మీదే పడి వున్నాడని అన్నారు అతణ్ని చూసినవారు. ఆరోజుల్లో అతడు మాటిమాటికి ఆవలిస్తూ వుండేవాడు. కోపంగా తనలోతనే మాట్లాడుకుంటూ వుండేవాడు. పుస్తకాల్ని చదవడం పూర్తిగా మానేశాడు. రాత్రివేళ కూర్చుని ఏదేదో వ్రాస్తుండేవాడు. శ్రమపడి ఎంతో సేపు వ్రాసిందంతా ఉదయాన చింపి పోగులు పెట్టేవాడు. ఎన్నోసార్లు అతడు ఏడుస్తుండగా వినివిస్తుండేది.

ఖైదీ ఆరో సంవత్సరం ఉత్తర భాగములో శ్రద్ధగా భాషల్ని, వేదాంతాన్ని, చరిత్రనీ అధ్యయనం చేయడం మొదలు పెట్టాడు. ఆకలిగొన్న వాడిలా ఈ విషయాల మీద పడేసరికి అతడికి కావలసిన పుస్తకాలు తెప్పించడానికి శ్రీమంతుడు చాల ఇబ్బంది పడవలసి వచ్చింది. ఆ తర్వాత నాలుగేళ్ళ వ్యవధిలో అతడి అవసరాలకి ఆరు వందలకి పైగా పుస్తకాలు కొనవలసి వచ్చింది.

దుర్గ ప్రకోపించిన ఆ రోజుల్లో ఖైదీ నుండి శ్రీమంతుడికో ఉత్తరము వచ్చింది.

"ప్రియమైన జైలర్ !

నేను ఈ వాక్యాన్ని ఆరు భాషల్లో వ్రాస్తున్నాను. వాటిని నిపుణులకు చూపించండి. వారిని చదవమనండి. నేను వ్రాసిన దానిలో వారు ఒక్క తప్పు కూడ పట్టుకోలేక పోతే, దయ యుంచి తోటలో తుపాకి కాల్చిన శబ్దం నాకు వినిపించేలా ఏర్పాటు చేయండి అన్ని దేశాల మహామహులూ వేర వేరుభాషల్లో మాట్లాడే వారే కాని వారందరిలోనూ జ్వలిస్తున్నది ఒక్కటే మంట, నేను దాన్ని అర్థం చేసు కొని అనుభవిస్తున్నాను. ఈ అతిలోక మహదానందాన్ని మీకర్థమయేలా ఎలా చెప్పడం??"

ఖైదీ కోరిక తీర్చబడింది. తోటలో రెండు సార్లు తుపాకి పేల్పించాడు శ్రీమంతుడు.

పదేళ్ళు గడిచాక టేబుల్ ముందు కదలకుండా కూర్చుని బైబుల్ మాత్రమే చదువుతూ వుండిపోయినాడు. శ్రీమంతుడికి ఆశ్చర్యం వేసింది. నాలుగేళ్ళలో ఆరు వందల మహా గ్రంథాల్ని క్షుణ్ణంగా చదివేసిన వాడు ఒకే ఒక పుస్తకంతోను అందునా తేలికగా అర్థమయ్యే దానితో ఒక పూర్తి సంవత్సరం గడపడం ఏమిటా అని. తర్వాత బైబుల్ స్థానంలో మత చరిత్రలకి సంబంధించిన పుస్తకాలు, వేదాంత గ్రంథాలూ వచ్చేయి.

తన కారాగార వాసపు చివరి రెండేళ్ళలో ఖైదీ అసాధారణమైనన్ని పుస్తకాలు, ఇష్టం వచ్చినట్లుగా చదివాడు. ఇప్పుడు జీవశాస్త్ర విషయాలని ఆసక్తితో చదివేవాడు, మరి కాసేపట్లో బైరన్, షేక్స్పియర్ చదివేవాడు. తనకి రసాయన శాస్త్ర గ్రంథాన్ని, వైద్య గ్రంథాన్ని, ఒక నవలనీ, ఏదో ఒక తత్వ జ్ఞాన గ్రంథాన్నీ వేదాంత గ్రంథాల్నీ పంపించమని అతడి వద్ద నుండి చీటీలు వస్తూ ఉండేవి. ఆ పైన పగిలిపోయిన ముక్కలతో అల్లకల్లోలంగా వున్న సముద్రంలో ఈదుతున్న వాడిలా, మునిగి పోకుండా తనను తాను రక్షించుకొనడానికి, ఆతురతతో ఒక శకలం తర్వాత మరో దానిని అందుకొంటున్న వాడిలా అతడు చదువు సాగించాడు. (సశేషం)

వేడి వెన్నెల

— కిరణ్



ఒకటే ప్రశ్న... ... బ్రతుకెందుకు?

అవునెందుకు బ్రతకటం!

ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగల్గే వాడికి మామూలు బ్రతుకునుంచి దూరమవటం ఒక్కటే మార్గమవుతుంది

అది వేదాంతం.

○ ○ ○

రాత్రి పదైంది. దూరం నుంచే కారు శబ్దం విని గూర్ఖా హడావిడిగా పరుగెత్తి గేటు బార్లా తెరిచాడు. అప్పుడే నిద్రలోకి జారుతున్న బొచ్చు కుక్క మెలుకువ తెచ్చుకొని తోకాడించుకుంటూ వచ్చింది. అతడు కారు దిగి తన సంపదకు, ప్రతిష్ఠకు చిహ్నమైన తన యింటి వైపు చూసాడు. దాన్ని చూసినపుడల్లా అతడికి ఆత్మ విశ్వాసం మరి కొంచెం పెరిగినట్లు వుంటుంది.

సెక్రటరి పిలుపుతో అతడు ఈ లోకంలోకి వచ్చాడు. బొంబే నుంచి ట్రంక్ కాల్ అట . తను యింటికి వచ్చినట్లు అప్పుడె యెలా తెలిసిందో! క్షణం ఆలస్యం చెయ్యకుండా ఆఫీసు

రూంలోకి నడచి ఫోన్ అందుకున్నాడు. అతడు బిజినెస్‌ను ఎప్పుడూ అలక్ష్యం చేయడు-అందుకే ఈ రోజు యీస్థాయికి యెదిగాడు. ఈ పరుగు పందెంలో క్షణ కాలం ఆలసిస్తే వెనుకవాడు కొన్ని రోజులు ముందుకు వెళ్ళిపోతాడు.

దాదాపు గంటన్నర సేపు అవసరమైన పేపర్లు చూసి చేయవలసిన సంతకాలు చేసి సెక్రటరీని పంపేసి అతను లేచి బద్ధకంగా వళ్లు విరుచుకున్నాడు. ఒక క్షణం కిటికీదగ్గర ఆగాడు. దూరంగా గేటు కిరువైపులా వున్న బోగన్‌విల్లాలు, వాటిని తలదించి చూస్తున్నట్లున్న అశోక వృక్షాలు-అవికూడా తనతోపాటే విస్తరించాయి. కాళ్ళకింద కార్పెట్ మెత్తగా తగుల్తోంది. వేసవికాలమే అయినా వేడి తెలియనీయకుండా ఎయిర్ కండిషనర్-అన్నీ వున్నా అతనికింకా యేదో కావాలనిపిస్తోంది.

మెట్లెక్కి తన గదిలోకి వెళ్ళబోతూ ఆగి పిల్లల గదిలోకి తొంగి చూసాడు. పడుకొనేముందు వాళ్ళిద్దర్నీ ఒకసారి చూసుకోవడం అలవాటు. బెడ్‌రూమ్‌లో అతడి భార్య గాఢనిద్రలో మునిగివుంది ఆమెకు నిద్రాభంగం కల్గించటం యిష్టం లేక అతడు ప్రక్కగదిలోకి వెళ్ళాడు.

అతనికి ఆ అర్థరాత్రి స్నానం చెయ్యాలని యెందుకో బుద్ధి పుట్టింది. షవర్‌తో స్నానం చేసి నైట్‌డ్రెస్ వేసుకొంటూంటే వంటవాడు ట్రేలో భోజనం తెచ్చి పెట్టాడు. భోజనం పూర్తి కావించి పక్కమీద వాలేడేగాని నిద్రపట్టడం లేదు ఏదో మర్చిపోయిన భావన. ఏం మర్చిపోయాడు తను? ఏదో మర్చిపోయాడు ఏం మర్చిపోయాడు?

ఏం మర్చిపోయాడ.?

పక్కమీదనుంచి లేచి బల్లదగ్గర కూర్చుని టేబుల్ లాంప్ వెలుగులో మళ్ళీ కాగితాలన్నీ వరసగా చూసి, తను మర్చిపోయింది అందులో లేదని గమనించి మళ్ళీ పక్కమీద వాలాడు. రోజూ మేనువాల్చగానే నిద్రపోయేవాడు. ఈరోజు యెంతకీ నిద్ర రావడంలేదు. అవి రోజులా వ్యాపారానికి సంబంధించినవి కావు. లాభం తెచ్చిపెట్టలేని ఈ ఆలోచనలకి తన సమయం వృథా చేసే అలవాటు అతడికి లేదు.

యేదో మర్చి పోయానన్న భావన వుండి వుండి గుర్తుకు వస్తోంది. అది చాల ముఖ్యమైన విషయం అన్పిస్తోంది. యేమై వుంటుంది? అతడు ఆ రోజు జరిగిన సంఘటనలు వరుసగా నెమరు వేసుకున్నాడు.

మామూలుగా ఆరింటికే అలారం పెట్టుకున్నా ఫోను మ్రోగడంతో ఐదున్నరకే మెలుకువ వచ్చింది. క్రితం రాత్రి బుక్ చేసిన కాలే అది. ఆ తర్వాత నిద్ర పట్టలేదు. ఎనిమిదిన్నరకంతా ఆఫీసుకని కారెక్కాడు. అప్పటికి యింకా యెవరూ రాలేదు. దాదాపు రోజూ అంతే. స్టాఫ్ కంటే ముందుగా అతనే వెళ్తాడు. ఈ విషయంలో అతన్ని స్టాఫ్ తిట్టుకోవటం కూడా జరుగుతూ వుంటుంది. ఒక గంట సేపు ఏకాంతముగా నిశ్శబ్దంగా వున్న ఆ సమయంలో అతి ముఖ్యమైన ఫైల్సే చూసాడు. అతను సాధారణంగా తీసుకొనే నిర్ణయాలన్నీ ఆ సమయంలో తీసుకునేవే. పదింటికి సెక్రటరీని పిలిచి

కొవ్వొత్తి

అల్లంత ఎత్తులో
అంతు తెలియని మత్తులో
అందుకోమని చేతులు చాస్తున్నది అందం
ఎగిరిన హృదయ పతంగం నిలువునా
కూలింది!
కూలితే అందం నవ్వుల్లో తేలియాడింది.
ఆ నవ్వులలో కరగాలని
ఆ కన్నులలో కాపురం పెట్టాలని
తరగని స్వప్నాల, దరిలేని తీరాల
చేరాలని అనుకున్నాను పిచ్చిగా నేను!
కానీ-
పెరిగిన ప్రేమకు పగిలిన నక్షత్రంలా
రాలిపోయాను
చెదరిన నా మనస్సు ప్రేమ ఎడారిలో
కాళ్ళు విరిగిన గుర్రంలా
ఎండమావులవైపు వెర్రిగా పరుగెత్తగా
కాలుతున్న కొవ్వొత్తి-నన్నుచూచి
కన్నీరు నింపుకొంది నిండుగా!

షికారి శివకుమార్

అర్జెంటు లెటర్స్ డిక్టేట్ చేసాడు. ఆ రోజు పదిన్నరకు ఒక అపాయింట్ మెంట్ వుండింది. చాలా ముఖ్యమయిన పని.


ఆ రోజు టైమ్‌టేబుల్‌ను వరుసగా గుర్తు చేసుకుంటున్నాడు అతను. తన బావమరది రికమండేషన్ లెటర్‌తో ఒక తను వచ్చాడు. ఉద్యోగంకావాలట. పోస్ట్ గ్రాడ్యుయేట్ అయితే నేం చదువు వల్ల వచ్చే సహజమైనగుణాలేవిలేవు అతనిలో. మన్ను తిన్న పాములా తను అడిగిన వాటికి "అవును" "కాదు" తోటే సమాధానం యిచ్చాడు. తన బావమరిదికి చెప్పాలి యింకెప్పుడూ యిలాటి వారిని తన దగ్గరకు పంపవద్దు అని. మనిషిలోని అన్ని గుణాల కంటే ఆత్మస్థైర్యానికి, నిజాయితీకి యెక్కువ విలువనిస్తాడు తను.

అతడు అసహనంగా పక్క మీద కదిలాడు. యెందుకిలా వుందీవేళ? యేదో ముఖ్యమైన విషయం మర్చిపోతే కాని యిలా వీలవదు. అదేమిటో గుర్తుకు వస్తే గాని మనస్సుకి శాంతి వుండదు, నిద్ర పట్టదు. మళ్ళీ ఆలోచనలు

పదకొండున్నర నుండి పన్నెండున్నర వరకు మీటింగే. ఈ సంవత్సరం ప్రొడక్షన్ యింకా పెంచాలని తన తాపత్రయం. యెక్కువ ప్రొడక్షన్ అంటే యెక్కువ లాభాలు. అదేచెప్పాడు తన కిందివాళ్ళకు. మరింత కష్టపడాలన్నాడు. సరేనన్నారు వాళ్ళు. ఉత్సాహం, తెగువ వున్నవాళ్ళనే యెన్నుకుంటాడు తను.

అతను లేచి లైటు వేసాడు. ఈ రోజు తనకేమైంది? యేనాడూ యిలా నిద్ర పట్టకుండా బాధపడలేదు. తనని పీడిస్తున్న ఈ విషయం యేమిటో గుర్తు వచ్చే వరకు నిద్రపోలేదు.

యెవర్నయినా కలుసుకోవటం మర్చిపోయాడా? డైరీ తీసి ఆ రోజు అపాయింట్‌మెంట్స్ చూసుకున్నాడు. అందులో వ్రాసిన అందర్నీ కలుసుకున్నాడు. అన్నీ తనకు సానుకూలముగానే జరిగాయి. కానీ అసంపూర్తిగా యేదో మిగిలిపోయిన భావన. యే పనైనా సగంలో ఆపేయ



టం, అలా వదిలేయటం తనకేనాడు అల వాటు లేదు.

డైరీ మూసి లైటు తీసి అతను మళ్ళీ పక్క మీద వాలాడు. నిద్ర రాలేదు. కళ్ళు తెరిచి బెడ్ లైటు వెలుగులో సీలింగ్ ఫాన్ చూస్తూ పడుకొన్న అతడికి హఠాత్తుగా చెప్పలేనంత దిగులుగా అనిపిం చింది.

యేమిటి జీవితం! యెందుకీ ఆరాటం పిడికెడు అన్నం మెతుకుల కోసమా? పిల్లలకు కాన్వెంటు కోసమా? భార్య శరీరం చుట్టు అందమైన నీర కోసమా? ఊహు... యివేవి గావు. డబ్బు సంపా దించటమే వ్యసనం. ఆ చదరంగం ఆడుతూనే వుండాలి. హోదా, పేరు ప్రతిష్టలు. సంఘంలో పరువు—

... యివేం విలువలు? ఈ శుష్క విలువల కోసమేనా తనింత కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నది?

లాభం లేదు. యెంత ప్రయత్నించినా తనకు కావలసినది తప్ప మిగతావన్ని గుర్తు వస్తున్నాయి. యేం మర్చిపోయాడు తాను?

బయట గుర్ఖా కాళోలు నేల మీద కర్ర తాటిస్తూ నడుస్తున్నాడు. కిటికీలో నుంచి వెన్నెల కిరణం ఒకటి గదిలో పడి మెరుస్తోంది. ఆ వెన్నెల వైపు చూస్తూ పడుకున్న అతడికి తను మర్చి పోయిన, అప్పటి వరకు మెదడు పొర లలో మెదులుతూ, ఆలోచనల కంధ కుండా పూరించిన ఆ ముఖ్యమైన విష యం చప్పున స్ఫురించింది. సుషుప్తిలో జారుకుంటున్న అతను దిగ్గునలేచి కూర్చు న్నాడు.

తరువాత నెమ్మదిగా పక్కకి — భార్య వైపు వంగాడు. ★

‘అగ్నిజ్వాల’

(ప)వవిత్ర భారతదేశంలో ఇరవై ఎనిమిదేళ్ళ క్రితం విజ్ఞానపు ఛాయలు అప్పుడప్పుడే వరచు కొంటున్న (ఈ) గ్రామంలో పుట్టేను. మొదటిసారి ఎందుకీ లోకానికొచ్చేనా అని ఏడ్చాను. అప్పటి నుంచి ఇప్పటిదాకా ముఖం మీద అనుభవాల ముడతలు పడేవరకు మిగిలి ఉన్నాను. ఇరవై ఎనిమిదేళ్ళకే నేను ముసలాణ్ణయి పోయేను. నా జీవితంలో నేను మనస్ఫూర్తిగా రెండే రెండు సార్లు నవ్వాను. చిన్నప్పుడు వీధిబడిలో పిలక జుట్టు బ్రాహ్మణీకపు మేష్టారు నా ప్రత్యర్థిగాడ్ని తిడుతుంటే అప్పుడు నవ్వాను. ఈనాడు నన్ను ఉరితీయ బోతున్నట్లు తెలిస్తే అప్పుడు నవ్వాన. ఒకటి శాడిజంతో కూడిన నవ్వు, రెండవది వేదాంత వరంగా నవ్విన నవ్వు, నాజీవితం ఒక అతుకుల బొంత. ఎంత నైపుణ్యంగా అతికినా అది అతుకుగా వరులకు గోచరిస్తూనే ఉంది. ‘నమ్మకం’ అన్నమాటకు నా బ్రతుకులో పూర్తిగా లో అర్థం మాసిపోయింది. జీవితపు దారిలో కనవడిన ప్రతిఒక్కరు నాకు నమ్మకమనే ఎరచూపి దోచుకున్నారు. నిలువు దోపిడీ చేశారు.

1. ప్రారంభం.

సారా బుడ్డినీ, సాని కొంపనీ అనుక్షణం వలచే తండ్రి, పాచిపని చేస్తూ రెక్కలు ముక్కలు చేసుకుని నన్ను చదివించే తల్లి, అతిచిన్న వయసులోనే అడవికివెళ్ళి చిదుకులు ప్రోగుచేసే చెల్లి. వీళ్ళే తొలి దశలో సహోదరులు, ప్రభుత్వం వారు చేసిన ప్రకటన విని, తల్లికి బలవంతంగా ఆపరేషన్ చేసి, ఆ డబ్బుతో కులికాడు తండ్రి. తల్లిని డబ్బు యిమ్మని అనుక్షణం వేధించాడు. ఒక రోజు తాగి వచ్చి తల్లిని దారుణంగా కొట్టి తిట్టి హింసించాడు. ఫలితంగా తల్లి మంచాన పడింది. నా చదువు ఐదవ తరగతి లోనే మూల పడింది. నేను అడవికి వెళ్ళి కట్టెలు కొట్టి, అమ్మి వచ్చిన డబ్బుతో సరకులు తెచ్చే వాడిని. మా గ్రామంలో కట్టెలు కొనే నాథుడే లేడు. ఈ కారణం వల్ల పక్కన - పట్నానికి వెళ్ళి అమ్మేవాడిని. ఒక రోజు టికెట్ లేకుండా



ప్రయాణం చేస్తున్న కారణాన టి. సి. నాతో ఘర్షణ పడ్డాడు. కోపం పట్టలేక నేను చాటుగా అతన్ని రైల్లో నుంచి తోసే

శాను. ఆ విసురుకి అతను అవతలి లైను మీద పడ్డాడు. అటువైపు వస్తున్న ఎక్స్ప్రెస్ రైలు అతని కాళ్ళని బలి తీసు

కుంది. నేను పరారీ అయ్యాను. మొట్ట మొదటి సారిగా జనంలో నాపై నేరస్థుడనే అభిప్రాయం ఏర్పడింది.

2. చితిమంటలు

అది మొదలు నేను ఇంటి మీద దిగులుతో కృంగిపోసాగాను. ఇంటికి వెళ్ళాలంటే భయం వేయసాగింది. జీవితంలో ఎవ్వరు ఎరుగని కష్టాలు ప్రారంభమయినవి. నా పరిస్థితి దినదిన గండంగా ఉంది. గుడ్డలు మాసి పేలికలయ్యాయి. శవంలా తయారయ్యాను. రోజులు భారంగా గడవసాగాయి. పట్నంలో పాతబస్తీలో గోపీచంద్ అనే అతను కూలీల కోసం అన్వేషిస్తున్నాడని తెలిసింది - వెంటనే నేను వెళ్ళాను. అతను నాపరిస్థితి చూసి విచారించాడు. ఆ రోజు నుంచి నాకు కూలీ పని లభించింది. నా సహ కూలీ అయిన రామదాసుకి నాతో స్నేహం ఏర్పడింది. నేను ప్రతి రోజు కొంత డబ్బు కూడబెట్టి అతనికి ఇవ్వసాగాను. అతను దాన్ని దాచసాగాడు. మూడు నెలలయ్యేసరికి కొంత సొమ్ము సమకూరింది. మా పని కూడ ఆరోజే ముగిసింది. ఆ రోజే నన్ను మోసగించి రామదాసు పారిపోయాడు. ఇది నాలో తీవ్ర సంచలనం రేపింది. ఒకసారి నా తల్లితండ్రులను చూడాలనిపించింది. వెంటనే రైలెక్కి ఆతృతగా ఇంటికివెళ్ళాను. కాని..... ..

అక్కడ ఇల్లు లేదు. అది పూర్తిగా నేల మట్టమయ్యింది. నన్ను గుర్తించిన చిన్ననాటి మిత్రుడు అసలువిషయం చెప్పాడు. నా తండ్రి ఆ తరువాత కూడా ఈష న్మాత్రం మార లేదట. సరైన వైద్య సహాయంలేక తల్లి మరణించింది. తండ్రి పత్తా లేదు. చుట్టుపక్కల వాళ్ళు శవాన్ని గూర్చి మునిసిపాలిటీకి తెలియజేయగా వాళ్ళు శవాన్ని బండిలో వేసుకొని వెళ్ళారట. నా చెల్లి విషయం ఎక్కడా తెలియ లేదు. నా గుండెల్లో తీరని కోపం బడబాగ్నిలా లేచింది. తండ్రి కోసం వెతికాను. ఫలితం శూన్యం.

3. ఇదేమిటి?

నేను ఇక ఆ ఊరిలో ఉండదలచుకోలేదు. అక్కడ అన్నీపోయాయి. పీడకలలా గతం అనుభవాలు మిగిలాయి. ఆరోజే తిరిగి పట్నానికి వెళ్ళిపోయాను. చేతిలో చిల్లిగవ్వలేదు. ఇప్పుడెలా! అన్న ప్రశ్న మదిని తొలుస్తోంది. పనిదొరుకుతుందేమోనని పట్నం అంతాగాలించాను. ఎక్కడాదొరకలేదు. ఆ రోజు కొళాయి నీళ్ళతో ఆకలి తీర్చుకుని రైల్లో మరో టౌనుకు పయనమయ్యాను. ఆ ఊరిలో ఒక షావుకారువద్ద నౌఖరీ కుదిరాను. ఇక్కడే నాకు జ్యోతి అనే అమ్మాయితో పరిచయం కలిగింది. ఆ అమ్మాయి తండ్రి భుజంగరావు పెద్ద రాజకీయవేత్త. బాగా పలుకుబడి ఉన్నవాడు. ఎన్నికలలో పోటీ చేస్తున్నాడు. అతనికి పోటీగా రాజారాం నిలబడ్డాడు. రాజారాం అంటే నేను పనిచేస్తున్న షావుకారు. జ్యోతి నాతో ఉన్న స్నేహాన్ని పురస్కరించుకుని భుజంగరావు ఎన్నికను బలపర్చవలసిందని కబురు పంపించింది. రాజారాం నన్ను తన ప్రతినిధిగా పెట్టాలని నిర్ణయించుకుంటున్నాడు. ఇప్పుడు నా పరిస్థితి అడకత్తెరలో పోకచెక్క అయ్యింది. విడవమంటే పాముకు కోపం, కరవమంటే కప్పకు కోపం. ఇప్పుడేం



చేయాలి!

4. నాకళ్ళముందే

ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకున్న భుజంగరావు ఆ టౌనుకి, ఈ టౌనుకి నడిచే తన ప్రైవేటు బస్సుని రాజకీయంలో ఇరికించారు. ఆ బస్సు మధ్య అడవిలో ఆగిపోయింది. ఇంతలో రాజారాం పార్టీ మనుషులు కొందరు దాన్ని ఆపి, ఆ బస్సులో ఎక్కివున్న భుజంగరావుతోసహా ప్రజలందర్నీ నిలువుదోపిడి చేశారు. తిరిగి వెళ్ళబోయే ముందు "భుజంగరావూ మేం రాజారాం మనుషులం. నీవు నీ నామినేషన్‌ను వెనక్కు తీసుకోకపోతే మళ్ళీ ఇదే ప్రయత్నం జరుగుతుంది" అని చెప్పి వెళ్ళిపోయారు. ఈ వార్త క్షణంలో పట్టణంలో మారుమ్రోగిపోయింది. ప్రజలు కోపోద్రిక్తులైనారు. ఈ సంఘటన దర్యాప్తులో ఉండగానే పోలింగు తేది రావడం, భుజంగరావు ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగాయి. కాని ఆ బస్సులో కండక్టరు తర్వాత గుట్టంతా బయట పెట్టాడు ఆ మనుషులు భుజంగరావు మనుషులేనని. ఇది విన్న రాజారాం భుజంగరావుని హత్య చేయడానికి ఇంకో ముగ్గుర్ని తోడిచ్చి నన్ను వంపాడు. ఆ రాత్రి భుజంగరావు పడగ్గదిలో కెళ్ళిన నాకు ఎవరో ఆడ మనిషి నవ్వులు వినిపించాయి. జ్యోతేమోననుకున్నాను. కాని కిటికీలో నుంచి లోనికి చూచిన నేను షాక్ తగిలినట్లు నిలుచుండి పోయాను. భుజంగరావు ఒక ఉంపుడుగత్తెతో కులుకుతున్నాడు. అది కాదు నా బాధ. ఆ ఉంపుడు గత్తె ఎవరో కాదు. నా చెల్లెలు. బాధ, ఆనందమూ నన్ను ముప్పిరిగొన్నాయి. ఇంతలో మా అనుచరుడు ఒకడు కరెంటు తీసేసాడు. చీకటి .... గుసగుసలు.

క్షణంలో వాతావరణం మార్పు.

లోపల ఆ ఇద్దరి ప్రాణభీతి కేకలు-ఆ ఏర్ కండిషన్ గది దాటి బయటికి రావడం లేదు. నా కళ్ళ ముందే, నేను చూస్తుండగానే ఇద్దరి ప్రాణాలూ అనంత వాయువుల్లో కలిసిపోయాయి.

5. అనుక్షణం ప్రాణభయం

ఈ వార్త నగరంలో సంచలనాన్ని రేపింది. భుజంగరావు మరణవార్తను పత్రికలన్నీ ప్రముఖంగా ప్రకటించాయి. చివరికి పోలీసులు హంతకునికోసం గాలించసాగారు. నాకు భయం పుట్ట సాగింది. పోలీసు కుక్కలు రంగంలోకి దిగాయి. నా సహచరులందరూ ఎక్కడికో గుర్తు తెలియని చోటుకి వెళ్ళిపోయారు. నేనుకూడా తిరిగి మా ఊరికి బయలుదేరాను. ఎందుకంటే మా ఊరికి పడమరగా వున్న అడవుల్లోకి పోతే ఇక ఎవరూ గుర్తించలేరు. నగరంలో నా గురించి ఎవరో ఆచూకీ తెలిపారు. నన్ను పట్టించినవారికి పదివేల రూపాయలు బహుమతి ప్రకటించారు. చావు ఎప్పుడు ముంచుకొస్తుందో తెలీని పరిస్థితిలో కాలం గడువుతున్నాను.

6. నమ్మకద్రోహం

ఇక్కడే....మరో విచిత్రమయిన మలుపు తిరిగింది. అడవిలో దొరికే ఆకు అలముతో కడుపు నింపుకొంటున్నాను. ఒకరోజు....టపటపా చినుకులతో వాన ప్రారంభమయింది. నాకు తెలిసినంత మేరకు ఒక పాడుబడిన భవనం ఉంది. అక్కడైనా తలదాచుకోవచ్చునని అక్కడకు వెళ్ళాను. నేను వెళ్ళేసరికి సిగరెట్ కాలుస్తూ కూర్చొని ఉన్నాడు రామదాసు.

"కూర్చో" అన్నాడు. కూర్చున్నాను. క్షణాలు గడిచాయి.

"నీ డబ్బు ఇవ్వాలని వచ్చాను" అంటూ జేబులోంచి మూడు వచ్చనోట్లు తీసి నా చేతిలో ఉంచాడు. నీకిక్కడ ఆశ్రయం లేదు. కాబట్టి పల్లెలో నాగుడిసె లోకి వచ్చేయి"

నేను నివ్వెరబోయి మాటాడకుండా నిలబడ్డాను. రామదాసేనా ఇలా మాట్లాడేది? అతనివెంట కసాయివానివెంట మేకపిల్ల (అఫ్‌కోర్సు, నేను మేకపిల్లను కాదనుకోండి) వెళ్ళినట్లు బయలుదేరాను. కానీ అతను నేరుగా గుడిసెకు కాకుండా ఒక పెంకుటింటికి వెళ్ళి తలుపుతట్టాడు. ఒక నడివయస్కురాలు తలుపు తీసింది. ఆమెపేరు సీతమ్మ. ఆమె రామదానువద్ద సర్వెంట్. ఆరోజు రాత్రి నాకు నిద్ర పట్టలేదు. అటూఇటూ పచార్లు చేయసాగాను. ఇంతలో గోడవారగా ఏదో చప్పుళ్ళు వినపడ్డాయి.

"....చ్చింది... దానికా!" అంటున్నది ఒక కంఠం. అది రామదానుదని తేలిగ్గానే గుర్తించాను.

"....కపోతే .. స్తాను". "హా!.... మైనా ...గాక....ను"

ఆ కంఠం ఎవరిది? నాకేమీ పాలుపోలేదు. కొంత సమయం గడిచింది. సీతమ్మ వగరుస్తూ తలుపు నెట్టుకుని నా గదిలో కొచ్చింది. నేను విభ్రాంతిగా లేచి ఏమిటన్నట్లుగా ఆమెకేసి చూశాను. "బాబూ! ఇక్కడుంటే మీకే ప్రమాదం. రామదాసు మిమ్మల్ని పోలీసులకు పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

వాడు మహా కర్కోటకుడు. నామాట విని మీరు వెళ్ళిపోండి"

నాకు ఏమీ పాలుపోవడం లేదు. ఏవిటిదంతా. అన్యమనస్కుడినై నాను. ఆరాత్రి తిరిగి అడవిలోకి మకాం ఎత్తాను.

7. తండ్రిని చంపిన తనయుడు

మళ్ళీ సాదాసీదా జీవితం గడవ సాగింది. కొన్నిరోజులయ్యాక ఒక ఉదయం ఎవరో ఒకతను అడవిలో కట్టెలు కొట్టడం గమనించాను. అతనెవరో అని అక్కడకు వెళ్ళాను. అతని ముఖాన్ని చూడగానే పాత జ్ఞాపకాలు ముప్పిరిగొన్నాయి. అతను నా తండ్రి. ఆనందం పట్టలేక ఒక్కుదుటున ముందుకువెళ్ళి "నాయనా! నేను ఈశేషుని" అన్నాను. అతని పెదవుల్లో విరిగిన విషాదవు నవ్వొకటి వెలిగి మాయమైంది. "నువ్వట్రా ఈశేషూ! ఏం జేస్తన్నవురా! ఏడుంటున్నవ్" అన్నాడు. అన్నిటికీ సమాధానం చెప్పేను. అడవిలోనే ఉన్న అతని గుడిశెవద్దకు తీసుకెళ్ళేడు. "లోపల నిశ్చింతగా వండుకోరా" అని భోజనంతెచ్చి నా ముందుంచేడు తిని పడుకొన్నాను. సమయం ఎంత గడిచిందో తెలీలేదు. ఎవరో నన్ను గట్టిగా తటి లేపడంతో మెలకువ వచ్చింది. నిర్ఘాంత పోయి చూచేను. కళ్ళు నులుముకుని మరీ చూసేను. ఎదురుగా డ్రస్‌లో ఉన్న ఇన్స్పెక్టర్, నలుగురు పోలీసులు నిల్చుని ఉన్నారు. వేన్‌కేసి చూసేను. తండ్రికేసి చూశాను. నవ్వేడు నిశ్శబ్దంగా.

○ ○ ○ ○

నా నేరాలు రుజువయ్యాయి. ఉరిశిక్ష తప్పదు. ఆఖరి కోరికేమిటని అడిగేరు. నాతండ్రిని అడవిలో గుడిశెవద్ద చూడాలన్నాను. అంగీకరించేరు. వేన్ గుడిశె ముందాగింది. తండ్రి అలికిడివిని బయట కొచ్చేడు. వేన్‌లోంచి ఊహించని రీతిలో దూకి పరిగెత్తి పక్కనే ఉన్న కట్టెతో అతని నెత్తిన పడ్డ ఒకే ఒక దెబ్బకు తల రెండుగా చీలింది. అందరూ వణికిపోయేరు. ఇన్స్పెక్టర్ పళ్ళునూరుతూ అన్నాడు "రాస్కెల్"

8. ఆత్మఘోష అనేది కథాంతం


నాకు జన్మ నిచ్చిన తండ్రినే చంపానని నన్ను లోకం కోడై కూసింది. న్యాయ శాస్త్రులు ఇది అధర్మమని ఘోషించేయి. ప్రజలు "ఇది కలియుగమ"ని ముక్కున వేలేసుకున్నారు.నేను వారన్న మాటల్లో దేనికి చలించను.నాలో చలనం లేదు. నేనెప్పుడో చచ్చిపోయేను. చనిపోయి ఈనాడు జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాను. ఈలోకంలో నాతండ్రిలాంటి రాబందులు ఉన్నంత కాలం నా చరిత్ర మారదు. బహుశా మారలేదుకూడా.

ఎప్పుడో....

మిణుకు మిణుకు మంటున్న విశాల సంవత్సరాలలో చరిత్ర పునరావృతమవుతుంది. తొలికోడి కూస్తుంది. ఊర్లోని జనం అజ్ఞానాంధకారంలోంచి లేస్తారు. లేచి వళ్ళు విరుస్తారు. అంధకారం అలుముకోదు. అదృశ్యమవుతుంది. అప్పటివరకు నాలాంటి వారికి పరిష్కృతి ఉండదు. ★

దగాపడిన తమ్ముడూ.... నీకు దిక్కెవరు?

రాజశేఖర పాండే



"సైలెన్స్"

అన్న జవాను కేకతో కోర్టు ఆవరణలో రణగొణ ధ్వని కొంచెం తగ్గింది. కోర్టు బయటా, లోపలా జనం కిటకిటలాడుతున్నారు ప్రజల్లో సంచలనం కలిగించిన ఈకేసు తీర్పు వినడానికి జనం తండోప తండాలుగా వచ్చారు.

బోనులో నిల్చున్న నేను కళ్ళెత్తి మెల్లిగా న్యాయాధికారి వైపు చూశాను. పొట్టిగా, లావుగా వున్నాడు. బట్టతల. న్యాయపాలనా యంత్రాంగంలో చిక్కుకుని అబద్ధాలనూ, అన్యాయలనూ వినీ వినీ వినుగెత్తి కాబోలు నిర్వికారంగా, నిర్లిప్తంగా జడ్జిమెంటు తాలూకు కాగితాలు సరిచూసుకుంటున్నాడు. ఆ న్యాయస్థానం క్రింద బెంచి గుమస్తా గోడ మీద బల్లిలా వున్నాడు అక్కడ లాయర్లు తెల్లటి గోడ మీద నల్లటి మచ్చల్లా వున్నారు. దేశంలో దరిద్రంలా బెంచీల నిండా జనం వున్నారు. అందరూ నన్ను కోపంగా చూస్తున్నారు. వారి చూపుల్లో ఆసక్తి, కోపం, అసహ్యం. సానుభూతి లేదు

ఎవరి చూపుల్లో-నేరం జరగడానికి ఈ సమాజం ఎలా పురిగొల్పుతుందో తెలిసినా తెలియనట్లు నటించే పెద్దమనుషులు వీళ్లు. నేరస్తుల్ని తయారు చేసే ఈ సంఘానికి పెద్దలు వీళ్ళు. అసలైన బడా నేరస్తుల్ని తమలో దాచుకుని పిల్లకాకుల్ని వుండేలు దెబ్బతో చంపే ఈ సమాజానికి ప్రతినిధులు వీళ్ళు. "నేరస్తుల్ని సంస్కరించడం ద్వారా నేరాల్ని అరికట్టండి" అన్న నినాదాల్ని కేవలం చదవడానికి వుపయోగించుకొని-గాంధీ మహాత్ముని సూక్తుల్ని వల్లిస్తూ ఆ సూక్తులకు వ్యతిరేకంగా బ్రతకడం నేర్చుకున్న గాంధీ పుట్టిన దేశంలో పుట్టిన ప్రజలు వీళ్ళు.

కళ్ళెత్తి కోర్టు బయటకు చూశాను, అక్కడ జనం మధ్యలో స్థంబానికి జేరగిల పడి నా వైపే చూస్తోంది ప్రమీల. పమ్మీ, ఆ కళ్ళలో ఆవేదన నన్ను చకితుణ్ణి చేసింది. ఆమె ముఖంలో ఆందోళన స్ఫుటంగా అవుపిస్తోంది. బహుశా ఈ తీర్పు ఎలా వుంటుందో అన్న ఆవేదనలో సతమత మౌతున్నట్లుంది.

నాకు నవ్వొస్తోంది, ఇంత మంది ప్రజల్లో ఈ తీర్పు నాకు అనుకూలంగా వుండాలని కోరుకునేది ప్రమీల ఒక్కతే. ఇంత మంది ప్రజల గోడు నాకు తగులుంటే ఆమె కోర్కె విలువ ఏపాటిది?

నేరము-శిక్ష ఈ గారడీ గమ్మత్తులు బహుశా ఆమెకు తెలిసి వుండవు. న్యాయస్థానాలు ఇతరులు చెప్పింది చెవులతో విని చట్టంతో ఆలోచించి, అధికారంతో తీర్పునిస్తాయనే స్వల్ప పరిజ్ఞానం బహుశా ఆమెకు లేదు కాబోలు.

కాని నాకు మాత్రం నాకు పడబోయే శిక్ష తెలుసు. ఏ ఆధారమూ లేనివాడు, ధనమూ, దర్పమూ లేనివాడు, అధికారం లేని అయోగ్యుడు ఒకరు చెప్పిన న్యాయాన్ని కాదని ఇంకో తీర్పు కోసం ఇంకో న్యాయ స్థానాన్ని ఆశ్రయించలేడు, న్యాయస్థానాలు తిరుగుతూ కాలాన్ని చంపుతూ శిక్షింపబడకుండా చాల కాలం తప్పించుకోవాలంటే చాలా డబ్బుండాలి. డబ్బుంటేనే న్యాయం కోసం వాదించే న్యాయవాదులు ధర్మశాస్త్రిలు తిరిగేసి, ఎక్కడ ఏ లింకువేసి తప్పించుకోవాలో, ఏ మడత పేచి వేసి శిక్ష తగ్గించాలో ఆలోచిస్తారు.

ఆ డబ్బు నా దగ్గర లేదు, కాబట్టి బలగం నా వెనక లేదు. డబ్బు, బలగం లేని వాడి విషయంలో అందరూ చాలా నిక్కచ్చిగా వుంటారు. న్యాయాన్ని కీరుపోకుండా కాపాడుతారు.

కనక నాకు పడే శిక్ష నాకు తెలుసు. అందుకు నాకేవిచారమూ లేదు.

జడ్జి మెల్లగా తన తీర్పు చదవడం ప్రారంభించాడు. ప్రమీల ఒకడుగు ముందుకు వేసి నిల్చుంది. తుఫాను ముందు ప్రశాంతతలావుంది కోర్టులో వాతావరణం. ఒక్కసారి నా మనసు ఎందుకో గతాన్ని తవ్వుకుంటోంది.... ఎందుకో నాకు గతించిన జీవితం గుర్తొస్తోంది.

రజని డాక్టర్.. భూపతి.. పరశురాం.. రాజారావు రామ్మోహన్... అవను. చివరిగా రామ్మోహన్... నా ఈ స్థితికి కారణమతనే!... రా మ్మో... హ. న్... !!

నేను మెల్లగా ఆలోచిస్తున్నాను.

ఉడ్డి మెల్లగా చదువుతున్నాడు.

ం ం ం

నాతండ్రి వడ్రంగి... నాతల్లి పని మనిషి.

మాతాత ఏదో ఆఫీసులో ప్యూనుగా వుండేవాడట. బహుశా మానాన్న ఏదో ఇంజనీరౌదామని అనుకుని చివరకు వడ్రంగి అయ్యాడు. అందుకే చదువుమీద ఆవేశ జాస్తి. చదువుకున్నవాళ్ళంతా రాజాల్లా బ్రతుకుతారనే పిచ్చి నమ్మకం నాన్నది....అందరి మాట ఎలావున్నా తన కొడుకు మాత్రం కలక్టరు అవుతాడని మాఅమ్మి వెర్రి నమ్మకం....నేను కూడా నాన్నకు సాయంగా వడ్రంగం నేర్చుకుని చేతిపని వాణ్నయితే ఈ పాటికి కలో గంజో తాగుతూ ఎక్కడో కుర్చీలో, బీరువాలో చేసుకుంటుండేవాణ్ని. నన్నూ చెల్లాయిని పోషించడానికి నాన్న సంపాదన చాలు....కాని నన్ను చదివించాలని నిర్ణయించుకోవడంచేత మాఅమ్మ తనకు అలవాటులేని పాచివనికి వెళ్ళేది. నాన్న నన్ను వడ్రంగం పని దగ్గరకు రానిచ్చేవాడుకాదు.

"నాన్నా! నేనూ పని నేర్చుకొంటా న్నానా!!" అన్నా నొకసారి... మండి పడ్డాడు నాన్న...."ఛీ!ఛీ! నీకే ఖర్మంరా! రేయ్! సుందరం నువ్వెంతో బాగాచదువుకోవాలి....చెల్లాయికి కూడా నువ్వే చదువు చెప్పించాలి. మీరు పెద్ద పెద్ద వుద్యోగాలు చెయ్యాలి....అపుడు నేనుకూడా ఈపని మానేస్తాను. మీయమ్మ తనపని మానేస్తుంది....వెళ్లు వెళ్ళిచదువుకో" అనేవాడు.

చెల్లాయి బాగా చిన్నపిల్ల....చెల్లాయి నాడిస్తూ....చదువుకొంటూ ఇంటి దగ్గరే వుండేవాణ్ని. అమ్మ తొమ్మిదింటికల్లా పనినంచి వచ్చి చెల్లాయి నెత్తుకుని నాకు అన్నంపెట్టి బడికి పంపించేది.

అమ్మ అప్పుడప్పుడు ఆమె పనిచేసే ఇంటి దగ్గరనుండి మిగిలిన అన్నంతెచ్చేది. రకరకాల కూరలతో ఆవంటలు బేషుగ్గా రుచిగా వుండేవి. ఇంత చక్కని తిండి తినే వాళ్లు ఇంకెంత చక్కగా వుంటారో అనిపించేది నాకు. ఒకసారి అమ్మను అడిగాను నన్ను కూడా తన పనిదగ్గరకు తీసుకెళ్ళమని. అమ్మ నావంక దీనంగా చూసి "వద్దుబాబూ! నువ్వక్కడికి రాకూడదు" అంది ...

అమ్మ అలా ఎందుకన్నదో నాకర్థం కాలేదు. తీసుకెళ్ళమని ఏడ్చి మారాం చేశాను. ఏమనుకుందో అమ్మ సరే అంది. ఇద్దరం కలసి అమ్మ పనిచెసే చోటకు వెళ్లాం.

అది చాలా పెద్ద యిల్లు మేం వెళ్ళేటప్పటికి ఇంకా ఎవరూ నిద్ర లేవలేదు. అమ్మ తలుపు తట్టగానే ఒకావిడ వచ్చి అమ్మ వంక విసుగ్గా చూసి—"ఇంత ఆలస్యం అయిందేం?" అంది కసురుకున్నట్లు....


అమ్మ తలొంచుకుని ఏదో గొణిగింది.

ఆ భూతం నావంక చూసి "ఊ! వీడెవడు?" అంది.

"నా కొడుకమ్మగారూ" అంది అమ్మ.

"ఓ! ఇంతవరకూ చెప్పలేదేం! వీణ్ణి కూడా అయ్యగారిదగ్గరకు పంపకూడదూ పిల్లల్నాడిస్తూ అయ్యగారిపన్లు చేసి పెడ్తాడు" అంది ఆమె.

"లేదమ్మగారూ! బాబు చదువుకుం



టున్నాడు" అంది అమ్మ.

ఆమె ఒక్కసారి ముఖం చిట్లించి అదోలా అమ్మను చూసి లోపలకు వెళ్ళిపోయింది. ఎందుకనో నాకు ఆ వాతావరణం-అమ్మను ఆమె అలా మాట్లాడ్డం నచ్చలేదు.

ఇంతలోపలినుండి ఆమె ఎంగిలి గిన్నెలు తెచ్చి బయటపడవేసింది. అమ్మ ఎంగిలంతా శుభ్రం చేస్తోంది. అమ్మకు సాయం చేద్దామని ఒక గిన్నె తియ్యబోయాను.

"ఆగు....బాబూ! అవి ముట్టుకోకు" అంది అమ్మ కటువుగా.

"ఏమమ్మా? నేనూ తోముతా!" అన్నాను అమాయకంగా.

"నోర్ముయ్యి! అందుకే నిన్ను రావద్దన్నాను. నువ్విలాటి పనులు చెయ్యకూడదు చదువుకోవాలి" అంది అమ్మ కఠిన స్వరంతో.

అమ్మకు తను చేసే పనే నేను చెయ్యబోతుంటే కోపమెందుకు వస్తుందో నాకు అర్థం కాలేదు అప్పుడు.

ఇంతలో లోపల ఒక మగగొంతు ఏదో అడుగుతోంది. బహుశా నాగురించే అనుకుంటాను....

"ఆ! పనిమనిషి కొడుకులెండి!" నిర్లక్ష్యంగా ఆడగొంతు వినిపించింది.

ఎందుకో నా పదేళ్ళ మనసుకు ఆ మాట బాణంలా గుచ్చుకుంది. ఇంతలో ఆ యింటి పిల్లలు నాయీడువాళ్ళే వచ్చి దూరంగా నిల్చుని వింతమృగాన్ని చూసినట్లు నన్ను చూస్తున్నారు. వాళ్ళ తొడుక్కున్న బట్టలకూ, నా బట్టలకూ చాలా తేడా వుంది. వాళ్ళు నన్నో పురుగును చూసినట్లు చూస్తున్నారన్న ఫీలింగ్ కలిగింది.

"పనిమనిషి కొడుకు" అనే మాట ఎందుకో నాకు ఏడుపు తెప్పించింది.

అలా అన్న ఆ ఆడమనిషి ముక్కు బ్రద్దలుకొడదామన్నంత కోపం వచ్చింది. మెల్లగా అమ్మదగ్గరకు వెళ్ళి "అమ్మా! ఇక్కడ నే నుండను,...రా వెళ్దాం" అన్నాను. అంతే! ఆ రోజునుండి నే నెపుడూ అమ్మ పనిచేసే చోటికి వెళ్ళ లేదు.

o o o

కాలచక్రం తిరుగతోంది. నేను పెద్ద వాడనవుతుండగా నాన్న పోయాడు. నేను అపుడు టెన్త్ క్లాస్ ప్యాసయ్యాను. చెల్లి ఆరో క్లాసు.

కనీసం అప్పుడన్నా అమ్మ నేనేదన్నా పని చేస్తానంటే ఒప్పుకునివుంటే బావుం డేది. ఊహు . .నసేమిరా వీల్లేదంది. ఏమి అమ్మిందో-ఎవర్ని యాచించిందో తెలియదుగాని నన్ను వారి కాళ్ళూ వీరి కాళ్ళూ పట్టుకొని కాలేజీలో చేర్పించింది. ఇంటర్ ప్యాసయ్యాను. డిగ్రీలో వుండగా ఒకరోజు కాలేజినుండి ఇంటికి రాగానే మా యింటిముందు జనం గుమి గూడి వున్నారు. పరిగెత్తుకుని వెళ్ళాను. అమ్మ మధ్యలో పడివుంది. రోడ్డుమీద పడిపోయిందట.

అమ్మన తీసుకుని ఆస్పత్రికి పరు గెత్తాను. ఎన్నాళ్లనుండి నానుంచి దాచిందో ఏమో అమ్మకు అధిక రక్తపోటు వుంది. ఇలా చాలాసార్లు పడిపోయివుండొచ్చు. ఎవరికీ చెప్పలేదు. ఇప్పుడు పరిస్థితి విష మించింది.

అమ్మను దక్కించమని వెయ్యిదేవు ళ్ళకు మొక్కుకున్నాను. మొక్కుకున్న మూడవరోజు అమ్మ పోయింది. అమ్మ పోయిన దిగులుతో చెల్లి మంచమెక్కింది.

ఆ పిల్ల నా ప్రాణం... ఆ పిల్ల ఆరోగ్యం కుదుటపడాలని మళ్ళీ దేవుళ్ళకు మొక్కు కున్నాను.

ఓరోజు . అర్థరాత్రి చెల్లాయికి తీవ్రమయిన జ్వరం... కలవరిస్తోంది.... నాకు భయమేసింది.... పక్కింటామెను కాపలా వుంచి డాక్టర్‌గారిదగ్గరకు పరు గెత్తాను. తలుపు దబదబ బాదాను.

"ఏమిటోయ్! గొడవ!" అని విసు క్కుంటూ తలుపు తీశాడు డాక్టర్. పరి స్థితి చెప్పాను,


"ఇప్పుడు నన్నేం చెయ్యమంటావ్ ఇదుగో మాత్రలు వ్రాసిస్తాను, తెచ్చి వెయ్యి" అన్నాడాయన.

మాత్రలు వ్రాసిస్తే నేనెక్కడినుండి తేవాలి?

"మందుల షాపులు ఈ అర్థరాత్రి వుండవు డాక్టర్‌గారు! దయచేసి మీరు వచ్చిచూడండి—" ప్రాధేయ పడ్డాను. "నో! నథింగ్ టు వర్రీ!. నన్ను ట్రబుల్ చెయ్యకు. సరే! నేనే మాత్రలు ఇస్తాను. తీసుకెళ్ళి వెయ్యి—"అని ఏవో మాత్రలు యిచ్చాడు.

పరుగెత్తుకెళ్లి వేశాను. కాని జ్వరం తగ్గలేదు. ఆస్పత్రికి తీసుకెళ్ళమని అందరూ సలహా చెప్పారు. సరే నని ఆ రాత్రివేళ గవర్నమెంటాస్పత్రికి తీసు కెళ్లాను. ముందు "నో అడ్మిషన్ ప్రొద్దుటరా!" అన్నారు-విసుక్కుంటున్న నర్సు కాళ్లు పట్టుకుని ప్రాధేయ పడ్డాను. నాకున్నది ఒకటే చెల్లెలు కావచ్చు.. కాని ఆ నర్సు ఎంత మంది పేషంట్లు- వారి బంధువుల్ని చూసిందో..!

"ఆల్ రైట్! వెళ్ళి డ్యూటీ డాక్టర్



దగ్గరకు వెళ్ళి సీటి రాయించుకు రండి" అంది. డాక్టర్ రూముకు పరిగెత్తాను. డాక్టర్ రూములో లేడ. రెస్ట్ రూములో వుంటాడని అక్కడ వార్డుబాయిని అడిగితే చెప్పాడు. రెస్ట్ రూము ఎక్కడో కనుక్కొని అక్కడకు పరుగెత్తాను. రెస్ట్‌లో వున్న డాక్టర్‌ను లేపడానికి వీల్లేదన్నాడు వార్డ్‌బాయి.. మళ్ళీ వార్డ్‌బాయ్ కాళ్ళుపుచ్చుకున్నాను. చివరకు ఎలా అయితేనేం రెండు గంటల తర్వాత అడ్మిషన్ దొరికింది. ఎమర్జన్సీ వార్డులో చెల్లాయిని డాక్టర్‌కు అప్పజెప్పి బయట బెంచిమీద కూర్చున్నాను ఒంటరిగా.

అపుడు దేవుళ్లకు మొక్కాను చెల్లాయిని బ్రతికించమని!! మొక్కుకున్న మూడు గంటలకు చెల్లాయి పోయిందని చెప్పారు డాక్టర్స్!! నిస్సహాయత! కోపం!! కసి!! తొందరగా ట్రీట్ చేసి వుంటే బ్రతికేదేమో! అది నా ఆశ! కాని ఆమాట అనకూడదు డాక్టర్లతో!! అర్థిస్తే, మొరాలకిస్తారని ఆశ! కాని ఆ దేవుళ్లు.. అంతా వుత్త ఫార్స్ అని వాళ్లని సృష్టించింది మనుష్యులేనని కాలక్రమేణా తెలుసుకున్నాను.

ఆరోజునుండీ నేను ఒంటరిని!

ఆరోజునుండీ నేను దేవుళ్లనూ, సెంటిమెంట్సునూ నమ్మలేదు.

ఆరోజు నుండీ నేను జీవితాన్ని గౌరవించడం మానేసి కేరేజాట్ మనిషిగా తయారయ్యాను.

ం ం ం

అలా 'డోంట్ కేర్' గా తయారైనా చదువుమాత్రం విడిచి పెట్టలేదు. స్నేహితుల దయతో—వారాలు చేసుకుని బి.ఏ పూర్తి చేశాను.

బి.ఎ. ప్యాసైన ఆర్నెల్లలోనే నాకు దాని విలువేమిటో తెలిసి వచ్చింది. నా తలిదండ్రులు కలలుగన్న చదువు ఈ

దేశంలో కూడు గుడ్డా సంపాదించడానికి పనికి రావన్న నగ్నసత్యం నాకు బోధ పడింది. వాళ్లు ఒకరకంగా అదృష్టవంతులు. వాళ్ళ జీవితం ధారపోసి చదివించిన కొడుకు చదువు మాత్రమే బ్రతకడానికి సరిపోదని తెలిసి గుండె పగిలిపోక ముందే దాటిపోయారు.

డబ్బులేదు లంచం యివ్వటానికి— తెలిసిన ప్రముఖులు లేరు కాళ్లు పట్టుకుని రెకమెండ్ చేయించడానికి!

మామూలు కథనాది!—పాతకథ.... తరతరాల కథ .. నాలాటి లక్షలాది తమ్ముళ్లు రోజూ ఎదుర్కొంటున్న సమస్య నిరుద్యోగం !!

ఈసమాజాన్ని నిందిస్తూ కూర్చుంటే నాకడుపు నిండదు. పస్తులతో—కడుపు మంటతో—చివరకు దొంగగానో.... మోసగాడిగానో తయారై—బ్రతుకుదామని నిశ్చయించుకున్న నాకు ఆపద్బాంధవుడిలా భూపతి తగిలాడు. అతని దయ వలన నేను చిరుద్యోగినయ్యాను.

భూపతి రెకమెండేషన్‌తో నేను ఒక పెద్ద హోటల్‌లో సర్వర్‌గా చేరాను. మూడు పూట్లా తిండిపెట్టి నెలకు అరవై రూపాయలు ఇస్తారు. సిగ్గూ, బిడియాన్ని ఆకలి తీర్చుకోవడం కోసం పెంటకుప్ప మీద పారేసి ట్రే చేత్తో పట్టుకుని ఉద్యోగంలో జొరబడ్డాను.

"ఏయ్! ఇడ్లీ వేడిలేదేం?" "ఏమోయ్ స్ట్రాంగ్‌కాఫీ" "సర్వర్! నీకు చెముడా? ఒళ్లు కొవ్వెక్కిందా?పూరీ తెమ్మని ఎంత సేపయింది చెప్పి?"

ఇలాంటి చీదరింపు మాటలకు అలవాటు పడిపోయాను. చిటిక వేసి పిలిస్తే పరుగెత్తడం నేర్చుకున్నాను.

కాని ఈ హోటళ్ళలో కూడా పర్మనెంటుగా వుండడానికి వీలు లేదు. మూడు నెలలకొకసారి ప్రొప్రయిటర్ తీసేస్తాడు. అంటే సర్వీస్ బ్రేక్ చేస్తాడు. లేకపోతే గవర్నమెంటు రూల్సు ప్రకారం జీతాలు యివ్వాల్సివుంటుంది. అణిగిమణిగి వుంటే సర్వీస్ బ్రేక్ చేసి మళ్ళీ పెట్టుకుంటారు. లేకపోతే లేదు. లక్షలు సంపాదించినా హోటలుఆసాముల దాహం తీరదు. ఎంత పోరాడినా ఫలితం దక్కదు.


ఇలా సర్వీస్ కట్ అవుతూ మూడు హోటల్సు మారాను. మూడవ హోటలులో పని చేస్తున్నప్పుడు నాకు రాజారావుగారి పరిచయమైంది.

రాజారావు గారు రోజు వుదయం హోటలుకు వచ్చేవాడు - సాధారణంగా నా లైన్లోనే కూర్చునేవారు. ఆయనకేమి కావాలో నాకు బాగా తెల్సు. ఆయన ఆర్డరివ్వకుండానే అన్నీ అమర్చే వాణ్ణి, రాజారావు గార్ని చూస్తేనే కులాసా పురుషుడని తెలిసిపోతుంది. ఎంతో సరదాగా వుంటాడు. అందరిలో ఆయనతో మెల్లగా నా విషయాన్ని చెప్పాను.

ఒక రోజు హఠాత్తుగా ఆయన నన్ను పిలిచి "ఏమోయ్ బార్‌లో పనిచేస్తావా?" అని అడిగారు.

ఏం మాట్లాడాలో తోచలేదు. హోటళ్ళలోనే అందరి జులుం భరిస్తూ పని చెయ్యడం కష్టంగా వుంది. ఇక బార్‌లో అయితే—త్రాగుబోతుల మధ్య పని చెయ్యాలి. కాని టిప్స్ అవీ బాగా దొరుకుతాయి.

ఒకసారి దిగడం ప్రారంభించిన



తర్వాత దాని లోతుగురించి ఆలోచించడం తప్పు. పని చేసేవాడికి ఎక్కడైనా ఒకటే! ఆవుద్దేశంతోనే రాజారావుగారికి నా సమ్మతిని తెలియజేశాను. మరసటి రోజు నుండీ "కేబరే& బార్" లో బేరర్ గా చేరాను.

షేడ్‌లైట్ల కాంతి ...పాపపు కూపంలో శాంతి దూతల్లా తెల్లటి డ్రెస్సుల్లో పరుగులుతీసే బేరర్లు....మానసికోద్రేకాన్ని రెచ్చగొట్టే ఆర్కెస్ట్రా .. మనిషి వివేకాన్ని అంతం చేసే మందు... ఖుషీ.... నిషా :...వాటి మధ్య పశు వాంఛల్ని రేపే కాబరే నృత్యం....

బిజినెస్ మాగ్నెట్లు—రాజకీయనాయకులు—ధనికులు—జల్సా రాయుళ్లు—విద్యాధికులు—దళారులు... అందరూ రాత్రయ్యే సరికల్లా చేరతారిక్కడకు!.... తెలుగునాటి సంస్కృతిని గురించి కబుర్లు చెప్పే మనవాళ్లు విదేశాల నుండి మనం కష్టపడి కొనుక్కున్న ఈ సంస్కృతిని గురించి విమర్శించరు ...పట్టించుకోరు. చెడతాగి....వంద రూపాయల నోట్లని రూపాయల్లా ఖర్చు చేసే వీళ్ళనుచూస్తే భారతదేశం బీద దేశమంటే ఎవరూ నమ్మరు ...సామాన్యుల సణుగుడు వీరి చెవికి సోకదు.

"బాయ్! రెండు కింగ్ ఫిషర్ బీర్"

'బేరర్....ఆఫ్....మెక్ డోవెల్ విస్కీ'

"జిన్ విత్ ఎల్. సి......మటన్ మసాలా!"

"ట్రిబులెక్స్ రమ్....చికెన్ రోస్టు... క్విక్!"

-రకరకాల అభిరుచులు....రంగు రంగుల ద్రవాలు....ఈలలు! గోలలు!! తుచ్ఛవాంఛల ఘోష!

విరికి సప్లయి చెయ్యడమంటే కత్తి మీద సాము.. ఏ త్రాగుబోతుకు ఎందుకు కోపమొస్తుందో తెలియదు. ఎందుకు ఎవర్ని కొడతారో, తిడతారో వాళ్ళకే తెలియదు.

తర్వాత కాబరే ప్రకరణం.

ముగ్గురు డాన్సర్లు వంతులవారిగా. ఆర్కెష్ట్రా కనుగుణంగా నృత్యం చేస్తారు తాగుబోతులను కవ్విస్తూ.

ఈ డాన్సర్లు చాలా అందంగా వుంటారు లైట్ల కాంతిలో... వీళ్ళకు వ్యాపార ట్రిక్కులన్నీ తెలుసు. నవ్వు మొఖాన పులుముకొని-హాయలొలికిస్తూ కస్టమర్ల రహస్య కోరికల కనుగుణంగా డాన్సు చేస్తారు. ఈ డాన్సులు చూసే వాళ్లు వెర్రిమొర్రి కోరికలన్నీ కోరుతుంటారు. ఆ సమయంలో ఈ ప్రబుద్ధులకు వాళ్ళ యిళ్ళల్లో భార్యలు-చెల్లెళ్లు కూతుళ్లు ఎందుకు గుర్తు రారో తెలియదు. ప్రతి ఒక్కరూ కొనుక్కొన్న ఆనందంతో సంతోషపడదానికి ప్రయత్నిస్తుంటారు.

ఆ డాన్సర్లలో ఒక డాన్సర్ పమ్మీ.. సాధారణంగా డాన్సర్ ఏ జాతివారో-సొంత పేరేమిటో వాళ్లే మర్చిపోతారు. అన్ని రకాల భాషలూ వాళ్లు మాట్లాడతారు, అలాగే పమ్మీ ఎవరో— ఏవూరో నాకు తెలియదు. నేను అడగ లేదు. ఆ అమ్మాయంటే నాకు చాలా అభిమానం. ప్రమీల చాలా మంచి పిల్ల.. విడిగాచూస్తే ఆ అమ్మాయి డాన్సర్ అంటే నమ్మడం కష్టం. ఆ అమ్మయితో నేను చాలా చనువుగా వుండే వాణ్ణి. డాన్సు అయిన తర్వాత డాన్సర్సుకు ముఖ్యంగా ప్రమీలకు నేనే సర్వ్ చేసేవాణ్ణి. ఆ అమ్మాయి వుంటున్న లాడ్జి గదికి తరచు వెళ్తుండేవాణ్ణి. నా కొచ్చినటిప్స్‌లో ఆఅమ్మాయికి మంచి హెయిరాయిల్సు, సెంట్లు కొని ఇస్తుండేవాణ్ణి. తనపై నేను చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధప్రమీల గమనించక పోలేదు.

ఒకసారి అడిగింది

"సుందరం.. నేనంటే నీకెందు కంత యిష్టం?" అని.. "నిజం చెప్పనా? అబద్ధం చెప్పనా?" అన్నాను నవ్వుతూ..


"నిజంగా నిజమే చెప్పు.." అంది కొంటెగా నవ్వుతూ.. మగవాడి అభిమానానికి కారణం ఒకటే.. అది ఆడదాని మీద కోరిక అని ఆ అమ్మాయి అభిప్రాయం..ఇది ఈ సమాజం ఆ అమ్మాయికి నేర్పిన పాఠం.

"పమ్మీ!-నాకు రజని అని ఒక చెల్లెలుండేది.. ఆపిల్ల ఇప్పుడుంటే సరిగ్గా నీలానే వుండేది.. మీది చాలా దగ్గర పోలిక .. అందుకే నువ్వంటే నాకు చాలా యిష్టం—" అన్నాను.

స్థాణువై నన్ను చూస్తుండి పోయింది ప్రమీల. మెల్లగా ఆమె కన్నులను నీటి పొర కమ్మింది..

బేలగా నవ్వుతూ.. "అయితే నాకొక అన్నయ్య దొరికాడన్న మాట-" అంది.

ఆక్షణం నుండీ మాఅనుబంధం మరీ గట్టి పడింది. రాఖీ పండుగ రోజు నా చేతికి రక్షాబంధన్ తొడిగింది. పర్వాలేదు. నే నొంటరి వాణ్ణి కాదు- అన్న ఊహ



నాకెంతో తృప్తి నిస్తుండేది...

మా బార్‌లో కస్టమర్లందరి కంటే ధనికుడు, జల్సారాయుడు, పొగరుబోతు రామ్మోహన్.. అతనేం బిజినెస్సు చేస్తాడో నాకు తెలియదు గాని ప్రతి రోజూ బార్‌కు వచ్చి చెడతాగుతాడు. కేబరే డాన్సర్స్ డాన్స్ చేస్తున్నప్పుడు అసహ్యంగా వేల తాడు. అతన్ని చూస్తే నాకసహ్యం

ఒకరోజు నన్ను దగ్గరకు పిల్చాడతను.

"ఏమోయ్! సుందరం! ఆ ప్రమీలను ఓ చూపు చూడాలి. బావుంది ... దాని రేటెంతో కనుక్కో" అన్నాడు.

"నేను బ్రోకర్ని కాదు సార్" అన్నాను కోపాన్ని అతి కష్టంమీద అణచుకొని.

"ఓహ్! ప్రియుడవా! అయితే నీ ప్రేయసిని ఒకసారి నా దగ్గరకు పంపించు డబ్బిస్తాను" తన జోక్‌కు తనే విరగబడి నవ్వాడు.

"కొంచెం మర్యాదగా మాట్లాడండి" అన్నాను కటువుగా.

చర్రున లేచాడు రామ్మోహన్.... 'డర్టీ రోగ్! నాకే మర్యాద నేర్పుతావా! చిటికేస్తే, రావల్సిన దరిద్రపు వెధవా! నీకింత పొగరా!" అని యీడ్చి చెంపమీద కొట్టాడ.. మేనేజర్లు, సూపర్‌వైజర్లు పట్టుకున్నారతన్ని. అతనింకా బండబూతులు తిడ.తుండగానే నేను వెళ్లి

పోయాను. బార్‌వాళ్లు కస్టమర్లనేమీ అనరు. అందునా రామ్మోహన్‌లాటి ఖరీదైన కస్టమర్ని అసలేమీ అనరు.

ఆరాత్రి ప్రమీల డాన్సు చేస్తుండగా విజృంభించాడు అతను. అసహ్యమైన మాటలంటున్నాడు. ఈలలు వేస్తున్నాడు. అతనిచుట్టూ వున్నవాళ్లు ఎంజాయ్ చేస్తూ అతన్ని ఎంకరేజ్ చేస్తున్నారు.

చటుక్కున లేచి నిలబడ్డాడు రామ్మోహన్. ప్రమీల వున్న స్టేజీవైపు నడిచాడు. ప్రమీల చెయ్యి పడిసి పట్టుకొని ఆమె బ్రాసరీని చేతులతో లాగేశాడు.

"ఏమే! నీకు ఆఫ్టరాల్ ఒక సప్లయర్ ప్రియుడా! ఒళ్ళమ్ముకొనే లం...! నీకెవడు దిక్కో చూస్తాను" అని ఆ అమ్మాయి బట్టలు లాగేస్తున్నాడు. కొంతమంది కేరింతలు కొడుతున్నారు. కొంతమంది అడ్డు వెళ్తున్నారు. అడ్డువెళ్లిన వాళ్ళను విదిలించి కొడుతున్నాడు. అతని చేతుల్లో నాకు ప్రమీల కన్పించలేదు. రజని కన్పిస్తోంది. పరుగెత్తుకొని స్టేజీమీదకు వెళ్లాను.

"మిస్టర్... ఆ అమ్మాయిని వదలండి–" అరిచాను.

"రామ్మోహన్ రౌద్రంగా చూశాడు. "ఓహో! దీని లవర్‌వా నువ్వు.. ... ఏదీ దీన్ని రక్షించరా"... అని కాలితో తన్నాడు బలంగా. దూరంగా వెళ్లి పడ్డాను. తర్వాత చేతికి ఏమి అందిందో గుర్తు లేదు. రామ్మోహన్ కెవ్వుమని అరవడం వినబడింది. రక్తం నా ఒంటిమీదకు చిందింది. ఎన్ని పోట్లు పొడిచానో గుర్తు లేదు. అందినచోటల్లా పొడిచాను. ఒక నీచుణ్ణి చంపేశాను.

హంతకుడిగా బోనెక్కాను. ఎవరూ ఒత్తిడి చెయ్యకుండానే తప్పు ఒప్పుకొన్నాను.

రామ్మోహన్‌లాటి ధనికుణ్ణి చంపినందుకు ప్రజలు కలవరపడ్డారు. నేను బ్రతకడం ప్రమాదకరమని హాహాకారాలు చేశారు. నాకు జీవితమంటే మోజులేదు. భ్రాంతిలేదు. కాని ప్రమీలలాటి చెల్లెళ్లు ఈ సాలెగూడులోనుండి ఎలా బయటపడతారన్నదే నాదిగులు! వారిని రక్షించే నవసమాజ స్థాపన ఎప్పుడు జరుగుతుందన్నదే నా ప్రశ్న!!

○ ○ ○

జడ్జిగారు తీర్పు చివరిభాగం చదువుతున్నారు.

". .... కనుక ఈ ముద్దాయికి ఫలానాఫలానా సెక్షన్ ప్రకారం ఉరిశిక్ష విధించడమైనది"

ప్రజలు హర్షధ్వానాలు చేశారు. ప్రమీల కెవ్వున అరచి పడిపోయింది... సమాజానికి ఇతోధికంగా సేవ చేసానన్న తృప్తితో జడ్జిగారు లేచారు.

○ ○ ○

నాకు ఉరిశిక్ష పడింది. దేశానికి ఒక దగాపడిన దరిద్రుడి పీడ వదిలింది. ★



స్పందన కొద్దిసేపట్లో వచ్చేస్తుంది.

రెండొందల మైళ్ళ దూరంనుండి రెండడుగుల దగ్గరలోకి స్పందన. అంటే రెండందమయిన కళ్ళు, వదునైన మాష. స్పందన అంటే రెండు ముద్దొచ్చే పెదాలు, మత్తెక్కించే మల్లెపువ్వులాంటి నవ్వు. స్పందన అంటే పద్దెనిమిదేళ్ళ అందమైన అమ్మాయి. స్పందన అంటే ఇరవయ్యేళ్ళ కుర్రాడి అందమైన ఊహలూ, కలలూ, ఆశలూ ఆపాదించుకొన్న రూపం! స్పందన అంటే రూప కజిన్ సిస్టర్. (నాకయితే స్పందన గురించి ఇంకా చెప్పాలని వుంది...ఎవరు నేను? .. ..కోహం......ఎవరిచ్చారుగనక

ఈ ప్రశ్నకు సంతృప్తికరమయిన సమాధానం?.. .అయినా చెప్పాను. ప్రస్తుతానికి ఈ కథానాయకుణ్ణి. రూప భర్తను(ప్చ్!) స్పందన బావను (ఓహ్!)

స్పందనను మొదటిసారి సుమారు నాలుగు సంవత్సరాల క్రితం దురదృష్ట వశాత్తూ జరిగిన నా పెళ్ళిలో చూశాను. అప్పుడు విరిసీ విరియని మొగ్గ. స్పందనను (వీలైనన్ని ఎక్కువసార్లు ఉచ్చరించడాన్ని ఇష్టపడతాను నేను) రెండో సారి సంవత్సరం క్రితం చూశాను. అప్పుడు రేకులు విచ్చుకున్న కన్నె పూవు. అప్పట్నుంచీ నా గుండెలో ఓ రహస్యపు అరలో స్పందనను దాచి వుంచాను, నా అనాకా . . రి భార్య "అరే! ఇంకా తీరిగ్గా కూర్చున్నారేమిటి? మర్చిపోయారా స్పందన ఇవాళ వస్తుందని? త్వరగా బయల్దేరండి" అంటూ వచ్చింది.

"అవును, మర్చేపోయాన!" అహ్హహ్హహ్హా! మర్చిపోవడం సంభవమా స్పందన రాక! కాకీ నేనంత తెలివి తక్కువ వెధవనూకాను. పసిపిల్లవాడినీ కాను, రూపకన్నా ముందే తయారై గంతులు వేస్తూ "స్పందన వస్తుందిగా ఇవాళ! పద స్టేషనుకు!" అంటూ ఆమెకు అనుమానాన్ని కలిగించడానికి ఆమెకు నామీద నమ్మకం లేదనికాదు. ఆడాళ్ళ నమ్మకంమీద నమ్మకం పెట్టకోకూడదు. అనుమానం కలక్కుండా వ్యవహరించడం కార్యశీలి లక్షణం

వెంటనే తయారవ్వాలి. మరీ అంత నిర్లక్ష్యమూ కూడదు. ఎటాక్ మరో వైపునుంచి మొదలు కావచ్చు. మీ చుట్టాలూ మా చుట్టాలుగా విడదీసే అనుమానం ఆధారంగా. అందుకే తెలివిగా... మధ్యగా ...చేతివేళ్ళ మధ్యనుండి నీరు జారిపోతున్నట్టు చిక్కకుండా... చిక్కులో పడకుండా....

స్పందన ఇంకొద్దిసేపట్లో వచ్చేస్తుంది. రెండొందల మైళ్ళ దూరంనుండి రెండడుగుల దగ్గరలోకి.


o o o

స్పందన ఇక్కడికి స్పష్టంగా కనిస్తుంది. స్పందన అంటే చుక్కల జాకెట్, చుక్కల వోణీ, అస్పష్టంగా కనిపించే అవయవాలు. అవయవాలు అనే పదం నచ్చకపోతే అందాలు.

అహ్హహ్హహ్హా! ఎవరు పసిగట్టగలరు, మొహానికట్లా పేపరు అడ్డం, పెట్టుకుని చదువుతున్నట్లు నటిస్తూ, ప్రయాణంలో అలసి నిద్రిస్తున్న స్పందనను చూస్తున్నానని? నా అనాకారి భార్య... నా అమాయకపు భార్య వంటగదిలో వుంది.

స్పందన నిశ్చలంగా నిద్రపోతోంది. సాయంసంజెనుండి చీలిన ఎర్రటి కిరణం కిటికీగుండా ప్రయాణించి నా కాళ్లదగ్గర పరచుకుంటూంది నిశ్శబ్దంగా

దురదృష్టవశాత్తూ చాలా దురదృష్టకరమైన బిరుదు లభించింది నాకు. మంచివాడు. నా తప్పుకాదు అది. మరెవరిది అనేమంది తప్పా, కాదా అనేది ముఖ్యమైన ప్రశ్నే . నేను తర్కించదలచనిది. చిన్నప్పట్నుంచి వినయవిధేయతలు, భయమూభక్తి, అణకువతో కూడిన నడవడిక నేర్పేరు అమ్మానాన్నలు. మంచివాడనే ముద్ర పడింది. సినిమా



నటి నటులకు పడేముద్ర లాంటిదే.... బలమైంది.... అపరిహార్యమైంది,... ప్రతి క్షణమూ అదే పేరు రెన్యూ అవుతూ ఇట్లాగే కంటిన్యూ అవుతుంది. ప్రతిచర్య దాని కనువుగా అనువదించబడుతుంది. అంతా ముందే స్పష్టంగా, నిశ్చయంగా నిర్ణయింపబడుతుంది. నా స్వేచ్ఛ ధ్వంసమై... నేను నేనులా కాక కేవలం ఒక మంచి మనిషిలా. ఇదే ఇరుకు దారిన నడిపించబడి. మామగారిప్పించే ఉద్యోగమూ, ఇచ్చే కట్నాలకోసం నా కిష్టంలేని అనాకారి అమ్మాయితో నా పెళ్ళి జరిపించబడి నా ప్రమేయం లేకుండానే నా మంచితనం మహావృక్షంలా పెరిగి ఊడలు దించేసి ఏమీచేయలేని బలహీనతలూ, నిస్సహాయతల్లో నన్ను ముంచేసి... నా జీవితంలో కర్తను కాక కేవలం కర్మను కావడం....నా ఖర్మ...

మంచి వాడుగా ఉండటం మాత్రం ఏమంత కష్టమని? నా మనసులో దౌర్భాగ్యపుటూహలు ఎవరికి తెలుస్తాయి. నా మాటల్ని, చేతల్ని పిరికితనం బేస్ మీద కొద్దిగా కంట్రోల్ చేసుకుంటుంటే?

నన్నిప్పుడు నా మంచితనం బంధించదు. నా ఉద్దేశ్యం, నా లక్ష్యం ఒకటే. నాభార్య నన్ను తన మంచి భర్తగా నమ్మొచ్చు. దాని మూలంగా నా కొరిగేదేమిటి?... స్పందన నా కౌగిట్లో ఒరిగిన క్షణాన... స్వర్గం ముంగిట్లో నేను...ఈ మంచితనము... రూప విశ్వాసం... ప్చ్... ఇవేమీ నాకక్కర్లేదు. మంచివాడుగా ఉండి అనుభవించిన ఆనందం ఇక చాలు. కానియ్... ఒక దుర్మార్గుడిగా ఎస్టాబ్లిష్ కానియ్.... అందులో ఆనంద మేదో అనుభవించనీ....

(నా సృష్టికర్తా! ఓ రచయితా!.... దయచేసి ఈ ఒక్క సహాయమూ.... కేవలం ఈ ఒక్క సహాయం మాత్రమే

చేయి! ఇక ఈ జీవితంలో...ప్చ్ .. ఈ కథలో నిన్నేమీ కోర్చను)

ఎక్కువ రోజులుండదు స్పందన. నాలుగు రోజులు మాత్రమే. ఈ లోపలనే ..

స్పందన ఊపిరి గట్టిగా పీల్చి వదల డం విన్పిస్తుంది.

స్పందన ఇక్కడికి స్పష్టంగా కనిపి స్తుం... అంటే చుక్కల జాకెట్, ... చుక్కలనుంచి లీలగా- ...

... పక పకా నవ్వుతుంది పైట జారవాలున్నా పట్టించు కోకుండా. ఆ నవ్వులు నా కళ్ళకు తగిలి తళుక్కుమని మెరుపులు మెరుస్తున్నాయి. నా చూపులు స్పందన ఒళ్ళంతా తీగల్లా చుట్టుకొని నీళ్ళల్లా జారిపోతున్నాయి ఆ నన్నదనానికి.

"అబ్బ! ఇంక జోకులెయ్యకండి బావ గార్లూ! కడుపుబ్బిపోతుంది" "ఏం కడు పొబ్బిందని అందరూ అనుమాన పడతా రేమో భయమ్మా!" రూప షక్కింటికెళ్ళింది.

"చీపోండి" ఆల్ థోడ్స్ మస్ట్ లీడ్ టు ది సేమ్ గోల్. అన్ని సంభాషణలూ అదే మలుపు తిరగాలి తాననుభవించని మధు రానందం ఒకటుందని స్పందనకు అను మానం జ్ఞప్తి ఉండాలి.

"ఎక్కడికి పొమ్మంటావు?" స్పందనా నిన్నొదిలేని! అన్నిట్లోకి అద్భుత మైంది కన్నెపిల్ల సిగ్గు. ఆ తర్వాత ఆమె నవ్వు...

"అది సరే కాని బావా! అక్కయ్య ఇంట్లో ఉన్నప్పుడు ఇంత ఫ్రీగా మాట్లాడవెందుకు నువ్వు?"

కిటికీ ఊచలకు అల్లుకున్న మల్లెతీగ వేసిన మొగ్గ ఒకటి గదిలోకి తొంగి చూస్తోంది.

"మీ అక్కయ్యకు అనుమానం!"

"ఏమనుమానం?" నీ గొంతులో అనుమానం స్పందనా!,

టేబుల్ మీది పుస్తకం గాలికి రెపరెప మంటూంది.

"ఏ ఆడదానికైన ఏమనుమానం వుంటుంది చెప్పు! తన భర్తా, మరో ఆడ పిల్లా....నెల్లెలే కావచ్చు...క్లోజ్‌గా మూవ్ అవుతూ వుంటే...." ఇదో వర్రీ ఐట్ ఎఫెక్టివ్ ట్రిక్. ప్రయోజనాలు రెండు. ఒకటి స్పందన హృదయంలో ఊహకు శంకుస్థాపన. రెండు అక్కమీద విశ్వాస రాహిత్యం. అటుకు దూరమయితే ఇటుకు దగ్గర అయినట్లే. కల్పితమైన ఊహకు, నిజానికీ దారి నిర్మితమవు తుంది. జరగబోయే రూపకల్పనకు ఇది జస్ట్ అవుట్‌లైన్స్.

"అది కేవలం మీ అనుమానం మాత్రమే! అర్థంలేనిదికూడా!" స్పందన మెడలో ఒంటిపేట బంగారపు గొలుసు ఆమె ఒంటిరంగుతో పోటీపడాలని ప్రయత్నిస్తోంది. ఓడిపోతుందని పందెం!

"నాకు మాత్రం నమ్మకం కుదిరింది మీ అక్కయ్య అనుమానంమీద" నేను నీలో కల్పిస్తున్న అనుమానం చాలా బల మైంది స్పందనా! అది స్లో పాయిజన్. ఎటొచ్చీ మరీ స్లో కాకూడదనే నా బాధ!

"ఎట్లా?

"ఏముంది? ఇప్పుడిట్లా మనిద్దరినీ ఒంటరిగా వదిలివెళ్ళింది. మనం (కల్పిత మైన అనుమానం అప్పుడే పనిచేస్తోంది



స్పందనా!-నిన్నూ, నన్నూ కలిపి 'మనం'గా మార్చింది) దీన్ని ఒక ఛాన్స్‌గా చేసుకుంటామా లేదా అని ప్లాన్! హఠాత్తుగా వచ్చేస్తుంది నిశ్శబ్దంగా!"

"నేను నమ్మను. మా అక్క గురించి నాకు బాగా తెలుసు" నమ్మకక్కర్లేదు అనుమానించు చాలు!

"నీగురించి నీకు బాగా తెలుసుకదూ! రేపు పెళ్ళయ్యాక తెలుస్తుంది నువ్వెట్లా మారిపోతావో! అదుగో వచ్చేస్తుంది మీ అక్కయ్య"

ఉలిక్కిపడింది స్పందన. వెనక్కి తిరిగి వాకిట్లోంచి గేటుదాకా చూసింది. దట్స్ ఎనఫ్' దటీజ్ వాట్ ఐ నీడెడ్. డర్టీ ట్రిక్ క్లిక్ అవుతుంది.

"ఎక్కడా! అంతా వట్టిదే ఎందుకూ అబద్ధాలు?" సర్దుకుని టేబుల్‌మీద బుక్ తీసికొని తిరగేస్తూంది స్పందన ఏదో కార్టూన్ బహుశా బాపూదే అయుండొచ్చు చూసింది కాబోలు.

ం ం ం

స్పందన నన్ను ఇష్టపడుతూంది. స్పందన నన్ను వాంఛిస్తుంది. సందేహం లేదు. లేకపోతే అలా కళ్ళలో కళ్ళుపెట్టి చూడదు. నాతో అంత ఫ్రీగా ఉత్సాహంగా మాట్లాడదు. స్పష్టంగా కనిపిస్తుంది, స్పందన కళ్ళలో నాపైన గాఢమైన కోరిక (ఏమోనబ్బా) షటప్!

ఫర్‌ఫర్ ఫరాఫర్! ఈరోజున నా మంచితనం ముక్కలు ముక్కలు కాబోతుంది ఎవరన్నారు చెడిపోవడం కష్టమని? ఇప్పుడు తెలుస్తుంది చెడగొట్టే వాళ్ళున్నప్పుడు రహస్యంగా చెడిపోవడం ఎంత తేలికో! కొద్దిగా ఇగ్నిషన్. అది చాలు. విచారకరంగా ఆనందం కల్గించేవన్నీ దాదాపు తప్పులుగా పరిగణించ

బడతాయి సృష్టి ప్రారంభమైన ఇన్ని కోట్ల సంవత్సరాలదాకా చెడు ఉండటంటే కారణం ఇదే

నా కాంక్షను ముసుగులో దాచటం అనవసరం మనిషికి అన్నిటికన్నా ముఖ్యమైంది నిజాయితీ. నా దుర్మార్గపు మనసును నిర్భయంగా నిజాయితీగా బయటపెట్టేస్తాను. ఈ అబద్ధపు మంచి తనం నాకెందుకూ? . ఎందుకూ ఈ ఆత్మవంచనా లోకవంచనా . కృత్రిమ జీవనమూ ? ఇది స్టార్ట్. ఈ రాత్రికి అందమైన శ్రీకారం చుట్టబడబోతుంది. శోభాయమానమైన ప్రారంభోత్సవం జరగబోతుంది. ఇక దొంగాటలకూ, దాగుడుమూతలకూ, దాపరికాలకు స్వస్తి.

నాకు ఇష్టం. స్పందనకు ఇష్టం (!) ఇది కేవలం ఇద్దరు వ్యక్తులమధ్య ఒడం బడిక. ద్విపాత్రల అభినయం. మూడో వ్యక్తికి సంబంధంచనిది. మూడోవ్యక్తికి అభ్యంతరం తెలపడానికి హక్కులేనిది. అట్లా అభ్యంతరం ఉండేటట్లయితే, ఆ అభ్యంతరం ఈ జరగబోయే కార్య క్రమాన్ని నిరోధించగలిగేటట్లయితే. మనిషికి ఉన్న స్వాతంత్ర్యం ఏమిటి? ఈ అనవసరపు కట్టుబాట్లకు పశువుల్లా, బానిసల్లా లొంగి ఉండే ఖర్మేమిటి మనకు? దీనిమూలంగా ఎవరికి నిజమ యిన హాని కలుగుతుంది? రెండు జీవులకు నిజమైన సంతోషం తప్ప!


కనీసం ఈ ఒక్కరాత్రయినా 1947 లో భారతదేశ ప్రజలకు వచ్చిన స్వాతంత్ర్యాన్ని వినియోగిస్తాను. ఎందరో మహానుభావులు బోధించిన నిజా యితీ కలిగి ఉంటాను.

అసలు నేనింతగా సమర్థించుకోవల సిన బాధేమొచ్చిపడింది? ఎలాగూ జరగ బోయేది మూడో వ్వ అయిదో కంటికి తెలియబోవడంలేదు. మంచిచెడ్డల గొడవ అస్సలు అక్కర్లేదు. కాబోయేది ఒక సదవకాశ సద్వినియోగం . రెండు దేహాల సంయోగం మహాయోగం. . తప్పనిసరిగా చావుకన్నా తప్పని సరిగా. ఈరాత్రే జరగబోతుంది. ఎందు కంటే .

○ ○ ○

స్పందనకూ, నాకూ మధ్య దూరం అరడుగు. నా కాలు అరడుగు దూరం కదల్చగలిగితే స్పందన కాలు తగులు తుంది. నా చేయి అరడుగు కదల్చగలి గితే స్పందన చేతి స్పర్శ నా మెదడుకు అందుతుంది.

గంటనుండీ దీన్ని అనుభవిస్తున్నాను. నాకూ చాలా సంతోషంగా వుంది. ఈ విశాలంగా లేని పడగ్గదిలో నేనో మంచం మీదా! స్పందనా రూపా మరో మంచం మీదా (మంచం ఏమిటి చెత్తగా! బెడ్ అంటాను రచయితా! అయినా దాన్ని గురించి నే పట్టించుకోదలచుకోలేదు) రూప ఇటుప్రక్క పడుకోవలసింది. కాకతాళీయంగానో, నా డర్టీ ట్రిక్ మూలంగానో, తన అక్కను పరీక్షింప దలచుకొనో స్పందన ఇటుప్రక్క పడు కుంది. నా అమాయకపు భార్య ఇదంతా గమనించలేదు. నా అమాయకపు భార్య ఇదంతా గమనించలేదుకూడా. అందుచేత నిశ్చింతగా గాఢంగా నిద్రపోతుంది. అయినా రెండు నిమిషాలు ఆగుతాను. తర్వాత మెల్లగా స్పందనను తడతాను.



లేస్తుంది. 'అరవకు' అన్నట్లు సంజ్ఞ చేస్తాను. 'నాతోరా' అంటూ దారి చూపిస్తాను. మరో గదిలోగాని, పెరట్లోగాని... స్పందన కౌగిట్లో వెన్నెట్లో.. రెండు ఒకటై, శూన్యమై అభౌతికంలోకి, అలౌకికంలోకి తేలి..

ది టైమ్ హేడ్ కమ్. సమయం ఆసన్నమయింది.

కానీ కానీ.. నా చేయి జరగదేం? నాకాలు కదలదేం?.. పక్షవాతం వచ్చినట్టు .టన్నుం బరువెక్కినట్టు. నా గుండె డబ్‌డబ్ మంటూ యుద్ధ నగారా లాగా రెచ్చిపోతుంది. మొహంలో నెత్తురు కమ్ముకొస్తోంది వెచ్చగా ఎక్కడో వణుకు అర్థరాత్రి దూరంగా వినిపించే ఏడుపులాగా! ఏమిటిది భయమా? ధైర్యమంతా ఎటుపోయింది? కేవలం క్షణంలో వెయ్యోవంతు కదలిక చాలు, పునాదికి. దానంతట అదే కొనసాగించబడుతుంది తర్వాత.

ప్చ్! అక్కర్లేదు. అక్కర్లేదు .ఏమిటి నేను చేయబోతుంది? ఓరి ధూర్తుడా! మూర్ఖుడా! ఏమిటి నువు చేయబోతున్నది? తెలుసుకున్నావా? మంచు బిందువులా స్వచ్ఛంగా, అమాయకంగా ఉండి, అభమూ, శుభమూ తెలియని కన్నెపిల్లను, తన రాబోయే భర్త కోసం, అతని కోసం తను దాచిన తన సర్వస్వాన్నీ అర్పించుకునే క్షణంకోసం కలలుకనే ముగ్ధత్వాన్ని సర్వనాశనం చేస్తావా? ఈ సౌందర్యాన్నీ సౌశీల్యాన్నీ, పవిత్రతను మలిన పరచడమా? కేవలం భ్రమ కళ్ళకు కప్పిన పొర. అంతే ఎంత ఘోరం? నా సిగ్గూ, బుద్ధీ ఏమయ్యాయి? స్పందన భవిష్యత్తు ఏమవుతుంది? అంతా భ్రమ చనువుగా మాట్లాడినంత మాత్రాన మోహపడినట్లా? కాకతాళీయంగా చూపులు కలిసినంత మాత్రాన చేయి పట్టుకోవడమా? నా చేయి

తగిలిన క్షణాన ఉలిక్కిపడి లేచిన స్పందన కేక. విని లేచిన రూప కళ్ళనుండి అగ్నిజ్వాలా తట్టుకోగలనా? స్పందన దృష్టిలో నా స్థానం, నా పాతికేళ్ళ మంచితనం, నా మంచితనం మీద నమ్మకముంచిన.. అనాకారే కావచ్చు... కాని నా భార్య దృష్టిలో నేను, నూరేళ్ళ సంసారం అంతా అంతా ధ్వంసం..

మనసా నువ్వొట్టి కుక్కవే! నిజాయితీ, స్వాతంత్ర్యమూనా! ట్రాష్! ఒక హంతకుడు ఇంతకన్న సమర్థవంతంగా సమర్థించుకోగలడు తన అకృత్యాన్ని! భాష నా చేతిలో ఉంది కాబట్టి పదాలను నా స్వార్థానికి, నా స్వార్థ సమర్థనకు ఉపయోగించుకున్నాను. మరి నీతి, మానవత్వమూ ఏమయ్యాయి? చేసిన పాపపుటాలోచనకు సమర్థన కూడానా! దేవుడు చూస్తూనే ఉంటాడు ప్రతిక్షణమూ వేయికళ్ళతో. నా పాపానికి శిక్షిస్తాడు చిత్రవధ చేస్తాడు.. ఆపాపపు టాలోచన వచ్చినందుకే ఆత్మహత్య చేసుకో వచ్చును. ఎంత అన్యాయం? ఎంత అక్రమం? నా అమాయకపు భార్యనూ, స్పందననూ ఒకే క్షణంలో ఘోరంగా వంచించబోయాను! ఎప్పటినుంచి ఉన్నాడు నాలో ఇంత దుర్మార్గుడు? ఎంత అసహ్యం! నా దేహంలో ప్రతి కణానికీ తెలుసును ఇది తప్పని! నేను క్షమించను ఈ రాక్షసుణ్ణి! కేవలం మూడేమూడు నిమిషాల సుఖంకోసం నరకానికి ముఖ ద్వారం ఆకర్షణీయంగా ఉంటుంది రాక్షసుడా!

నే పెరిగిన ఈ సంఘపు కట్టుబాట్లు నన్ను తృణీకరించడమా! ఏ కట్టుబాట్లననుసరించి నే నిన్నాళ్ళూ లాభించానో, ఆనందించానో, ఆవే కట్టుబాట్లను మరో తాత్కాలిక సుఖం కోసం నిర్లక్ష్యం చేస్తున్నానంటే వాటి మీద నాకున్న గౌరవం ఏపాటిది? వట్టి అవకాశ వాదం! కృతఘ్నత? స్పందన స్థానంలో నా భార్య, నా స్థానంలో మరొకడు ఉంటే ఏ రీజనింగ్‌తో వాళ్ళ సంబంధాన్ని అక్రమం అనగలిగే వాణ్ణి! కాని యీ! నేను పిరికి వాణ్ణయితే కానీ! చేత కాని వాణ్ణయితే కానీయీ! ఈ ఘోరం నా వల్లకాదు ఇటు తిరిగి పడుకున్నాను.

(ఒకవేళ ఇప్పుడు స్పందన లేచి నీపై వాలిందనుకో! అప్పుడు కూడా ఈ పారాన్నంతా వల్లించగలవా మానవుడా! స్పందన కోరికను తిరస్కరించగలవా?)

సాౖన్ ఎప్పటికీ చావడు.

ఆశ కూడా. మొండిది. అటు తిరిగేతే..

స్పందనకూ నాకూ మధ్యమారం అరడుగు. నా కాలు అరడుగు దూరం కదల్చ కలిగితే. స్పందన కాలు తగులుతుంది నా చేయి అరడుగు దూరం కదల్చ కలిగితే స్పందన చేతి స్పర్శ నా మెదడుకు అందుతుంది.

○ ○ ○


స్పందన నాకేసి తల త్రిప్పి చూసింది. క్షణంలో వందో వంతు సేపు. మా చూపులు కలిసి విడిపోయాయి

"ఏమిటి ఇట్లా పడుకున్నావు స్పందనా?" నా హృదయ స్పందనా!

"కొంచెం తలనొప్పిగా ఉంది!"

"మీ అక్కయ్యేది!" ఇంట్లో లేదనే అను(కోవచ్చు!)

"మార్కెట్ వెళ్ళింది నేను తలనొప్పిగా ఉందని చెప్పి పడుకున్నాను"



తల నొప్పిగా ఉందని చెప్పి .. ఉందని చెప్పి . .అందే లేదనే .. చిన్న అయిడియా నాకోసం . . నాకోసం... రాత్రి నిన్ను అనుమానించాను స్పందనా... నీకు నాపై నిజంగా కోరిక లేదనీ . నా భ్రమేననీ. .దురదృష్టవంతుడినైన ధర్మా గ్గణి నేను? రాత్రి ధైర్యం చేయలేక పోయాను. ఇప్పటికైనా మించి పోయింది లేదు. మంచిప్లాన్ వేశావు. మీ అక్కయ్య మరో గంటదాకా రాదు. (మనసా! ధ్పూ!)

"ఫ్లాస్కులో కాఫీ ఉంది తాగమనండి"

నా పెదవుల్లో మధువుంది. తాగమను నువ్వు-రాత్రి నా పిరికితనం మూలంగానే బాధపడి, నిన్ను బాధ పెట్టి ఉంటాను. చెడిపోవడానికి కొద్దిగా గుండె దిటవు కావాలి స్పందనా! దురదృష్టవశాత్తు దుర దృష్టకరమైన కాన్ఫ్లిక్ట్ నన్ను రాత్రి ఘోరంగా ఓడించింది. నేనిప్పుడు చాల ధైర్యంగా ఉన్నాను. (మళ్ళీ నన్ను పాత భ్రమే కొత్తగా కళ్ళను కప్పుతుంది మనసా!) షఃప్ప్ప్ కిటికీ రెక్కలు గాలికి కొట్టుకుంటున్నాయి అగ్గీ కాంట్ వెయిట్-క్షణం కూడ ఆలస్యం చేయను.

నా నడుం వంగి నా చేయి మెల్లగా ఆమె చేయిని పట్టుకుంది. షాక్, షాక్ దగా .మోసం. ఎవరా అన్నది. అందమైన ఆడపిల్ల చేయి తాకగానే ఒళ్ళు జల్లు మంటుందని, కరెంటు షాక్ కొట్టినట్లు ఉంటుందని...చెత్త...ఏమిలేదు. కాకుంటే కొద్దిగా వేడిగా ఉంది. లేక నాలో ఆ అనుభవాన్ని అందుకునే లాలిత్యం నశించిందా? ఛనీ!

ఇప్పుడు స్పందన చేయి పైకి తీసి నా పెదవులతో ముద్దు పెట్టుకోవాలి యాక్షన్ రెడీ వన్ టూ త్రీ

"అంత వేడిగా ఉన్నట్లు లేదు కదూ! ధర్మామీటరుతో చూశాను ఇందాక నైట్టీ

సైన్ పాయింట్ పైవుంది అంతే"

ఐ కాంట్, నా చేయి స్పందన చేతిని వదిలేసింది. ఘోరమైన ప్రమాదం తప్పి నట్లుగా నా ఊపిరి తిత్తులు గాలిని పీలుస్తున్నాయి.

"అవును అయినా నువ్వు రేపే వెళ్ళడము ఎందుకు? ఇట్లా ఉంటే ఎల్లుండి వెళుదువు గాని."

ఉలిక్కిపడి చూచింది స్పందన గాలికి టపటప కొట్టుకుంటున్నాయి కిటికీ తలుపులు.

"ఏమిటీ ఎల్లుండా?"

స్పందన తల తిప్పి నాకేసి చూసింది క్షణంలో వందో వంతు సేపు మా చూపులు కలిసి విడిపోయాయి.

o o o

స్పందనకూ నాకూ మధ్య దూరం అరడుగు. నరకంలో నిద్రపట్టని నాలుగో రాత్రి అనుభవిస్తున్నాను.

ఒకటి మాత్రం నిజం. నేనూహించిన విధంగా, నేను స్పందన ఒకటయినా నాకు అసంతృప్తి, అశాంతి మిగలడం తథ్యం! రూప ఎదుట నిర్భయంగా నిలువలేను

వ్ప్ ..చెత్త సమర్థన, చేతకానితనానికి అందమైన ముసుగు. ఒకటి మాత్రం నిజం

ఏది నిజం...ఇంకా నేను నిజం చెప్ప గలిగే స్థితిలో ఉన్నానా? నేను చేయదల చుకున్నదేమిటి? చేయబోతున్నదేమిటి? చేయలేకపోతున్నదేమిటి? నన్ను నేనెరుగుదునా?

బ్రహ్మాండమైన సంజాయిషీ ఇచ్చుకోవచ్చు పరిస్థితి ఎదురు తిరిగినా . పొరపాటున రూప అనుకుని స్పందన మీద చేయి వేశానని ఒప్పుకుందా సరేసరి.

ఏది మంచి? ఏది చెడు? మంచీ మంచిది కాదు. చెడూ మంచిది కాదు. మంచీ చెడ్డది కాదు చెడూ చెడ్డది కాదు, ఇదింతే!

ఆ అమాయకమైన ఆ మ్మాయి స్పందన చెడు దారిలో పోతుంటే మంచి దారికి మళ్ళించవలసిన బాధ్యత, స్థితిలోనూ ఉన్న నేను ఇట్లా చేయటం ఎంత వరకు భావ్యం?

అవతలి ఒడ్డు చేరాలని ప్రతి ఒకక్కరికి ఉండవచ్చు. కాని మధ్యలో ప్రవాహం ఎంత కష్టం , ఘోరమూ,నిరంతరమూ అయిన సంఘర్షణ, అంతరంగ మథనం అలలు మొహాన కొట్టి మంచెత్తించి మళ్ళీ మొదటి ఒడ్డుకే చేరుస్తాయి యా!

చేయబోయే ...వ్ప్ .చేద్దామనుకునే పాపానికి నా అంతరంగం శిక్షిస్తుంది నన్ను స్పందన అంగీకరించినా, స్పందన జీవితం . ? సంఘంలో స్పందన స్థితిగతి, భగవంతుడా!

ఆలోచనలు అగ్నిపర్వతాల్లా పేలి, పేలికలై, అల్లకల్లోలము చెలరేగి

నేను నిస్సహాయుణ్ణి శవం కన్నా. ఆశక్తుణ్ణి బొమ్మకన్నా-చపటన, దద్దమ్మను, పిరికివాణ్ణి, దుర్మార్గుణ్ణి, నీచుణ్ణి క్షుద్రుణ్ణి, దరిద్రుణ్ణి

"ఈ అనంతమైన విశ్వంలో, ప్రచండమైన వేగంతో పరిభ్రమించే కోటానుకోట్ల గోళాల మధ్య" పిపీలిక ప్రమాణంతో తన ఉనికిని నిలుపుకునే ఈ భూగోళం మీద ఒక చిన్ని జీవం - మనిషి -ఆ మనిషి సృష్టించిన సామాన్యమైన కథలో సామాన్య పాత్ర -ఆ పాత్రలో సూక్ష్మాతి సూక్ష్మమైన ఆత్మ - ఆ చిన్న పరిధిలో ఇన్ని కాంప్లికేషన్లు ఎందుకు?

(ఓ రచయితా! బి ఫ్రీ మై సోల్! నా సృష్టికర్తా! నిన్ను వేడుకుంటున్నాను. ఈ దుర్భరమయిన వేదన నుండి' సంఘర్షణ నుండి విముక్తి ప్రసాదించు దయచేసి ఈ కథ త్వరగా ముగించు నాకు ఈ స్పందన అక్కర్లేదు ఈ బ్రతుకూ అక్కర్లేదు అసలేమీ అక్కర్లేదు)

స్పందనకూ, నాకూ మధ్య దూరం అరడుగు. నరకంలో నిద్ర పట్టని నాలుగవ రాత్రి అనుభవిస్తున్నాను.

o o o

స్పందన వెళ్ళిపోతుంది. రెండువందల మైళ్ళ దూరంలోకి

"జ్వరం తగిలి వెళుతున్నావు వద్దన్నా వినకుండా! అక్కడేం ము ంచు కు పోతుందని?"

"ఊం నవ్వు మరీ కొద్ది తలనొప్పికే కంగారు పడతావక్కా! చూడండి బావగారూ అక్కా!"

"మీ అక్క అంతే! తలనొప్పితో పడుకుంటే ఆపరేషన్ చేయవలసొచ్చినట్లు కంగారు పడతుంది "

"మీకు స్పెషల్ థాంక్సు చెప్పాలి బావగారు! మంచి కంపెనీ ఇచ్చారు. ఊరంతా చూపించారు"

"అయ్యో! అవన్నీ మీ బావకు మామూలే! మహా మంచి మనిషి పాపం"

క్షమించు రూపా!

"మొన్నీమధ్య ఎవరో స్నేహితుడి తమ్ముడు వచ్చాడని నాలుగు రోజులు సెలవు పెట్టి ఊరంతా చూపించారు."

"అదుగో గార్డు పచ్చజెండా ఊపుతున్నాడు"

"జాగ్రత్త స్పందనా!"

"మళ్ళీ ఎప్పుడొస్తావు స్పందనా!" మళ్ళీ అవును సాతాన్ ఎప్పటికీ చావడు

"మళ్ళీ ఎప్పుడో ఒకప్పుడు" చిరునవ్వుతూంది స్పందన.

స్పందన చేయూపుతూంది.

ఒకందుకు మాత్రం సంతోషంగా వుంది. నాకేమంత విచారంగా లేదు

ప్లాట్‌ఫాంనుండి ఎక్స్‌ప్రెస్ వెళ్ళిపోతూంది నా గుండెల్లోంచి వెలికొచ్చిన అర్థంకాని నిట్టూర్పులా.

హృదయంలో నాలుగు రోజుల క్రితం మొదలయిన తుఫాను సమసిపోయింది ఏ ఘోరమూ జరక్కుండానే భయంకరమైన యుద్ధం ముగిసిపోయింది.

"వెళ్దాం పదండి!"

"పద"

స్పందన వెళ్ళిపోతోంది, రెండొందల మైళ్ళ దూరంలోకి ★

చిగురు

నామిని సుబ్రహ్మణ్యం

నట్టింట దీపాలు పెట్టేవేళ

టముకు వాయిస్తున్నాడు దానప్ప

దానప్పే కాదు దానప్ప తండ్రి నారప్ప, నారప్ప తండ్రి రంగప్ప కూడా ఒకప్పుడు టముకు వాయించిన వాళ్ళే

దానప్ప తరం మొత్తం తోటి తనం చేసే బతికింది తోటితనం పనలు జాస్తిగల వృత్తి ఊళ్ళో ఏదైనా శవం పడితే, ఆ శవం తాలూకు చుట్టాలు ఏ ఊళ్ళల్లో వున్నదీ ఆరాతీసి, వాళ్ళకు చావు కబురు చెప్పాలి

ఇది ఆ వృత్తిలో మొదటి భాగం!

ఊళ్ళో ఏదైన మాధ్యస్థం పెట్టదలచినా, పదిమందీ కలిసి ఏదైనా కార్యం జరప బూనినా, ఆ విషయాన్ని టముకు ద్వారా ఊరికంతా తెలియచెప్పాలి

ఇది రెండో భాగం !!

అందుగ్గాను దానప్పకు రైతులంతా ఆరుగాలంలో కళ్ళంలో నాలుగు కంచాల వడ్లగింజల్ని కొలిచిస్తారు ఇది దానప్ప కష్టానికి ప్రతిఫలం!!!

ఈ రెండూగాక ఏ రెడ్డెమ్మన్నా, నాయుడమ్మన్నా, "ఒరే, తోటోడా! ఈ నాలుగు మొక్కలూ అట్ట నీకేసి పోరా!" అని అంటే తక్షణం గొడ్డలి తీసుకుని ఆ నాలుగు మొక్కల్నీ పొయ్యిలో పెట్టుకునేందుకు వీలుగా చీల్చి చెమట కార్చటం దానప్పకు తాతముత్తాతలు సంపాయించి పెట్టిపోయిన ఆస్తి.

అందుగ్గాను దానప్ప దోసిట్లో అన్ని సంకటి చట్టి గోసుడునీళ్ళు పోయడం అగ్రకులాలకు ఆనవాయితి

నూటికి నూరు పాళ్ళా వృత్తిధర్మాన్ని నెరవేరుస్తున్నాడు దానప్ప ఊళ్ళో శవం పడిందీ అంటే దానప్ప ఊపిరి పీల్చడమే మరిచిపోతాడు కాలినడక మీదే చుట్టాల ఊళ్ళు చేరి కబురుని చెబుతాడు శవానికి పాడెకట్టి, పలకలు మాట్లాడి శ్మశానానికి సాగనంపేదాకా అంత కవళం మింగి అన్ని నీళ్ళు తాగడం వీలుపడదు.

ఊళ్ళో సామూహికంగా ఏదైనా పని చేయదలిస్తే-ఉదాహరణకి ఊరి చెరువు నించి పొలాలకు నీరు వచ్చే పెద్దకాలువను శుభ్రపరచాలి-అనుకుంటే ఆ విషయాన్ని దానప్ప టముకు కొట్టి "ఓయ్యా! ఈ దండోరా ఏమంటే-చెరువు కాలవ శుద్ధి జెయ్యాల. అందుగ్గాను యింటికొక మనిసి లెక్కన పొద్దుమొలిచే యాలకంతా వన్నో దిగాల యిది పెదిరెడ్డిగారి ఆర్డరహో" అంటూ నాలుగు గమిడలు దగ్గరా అరు





స్తాడు. దానప్ప టముకు వాయిస్తున్నాడూ అంటే రెండు మైళ్ళకవతల వున్న రామాపురంలోని రచ్చబండ మీదున్న రావి చెట్లోని పక్షులు కకావికలై ఎగిరిపోతాయి బండమీద కూచుని వున్న వాళ్ళు, "మిట్టూరు తోటోడా తుడుం గొడుతుండాడు. తుడుంమింద వోడేసే దెబ్బ యింతదూరం యినపడతా వుండాదిగదా మరు రి తోటోడూవుండాడు యాంటికి? జాతరకు నరకనా? వోడేసే దెబ్బ వోడికే యినబడదు సచ్చినా కొడుకు" అంటూ దానప్ప ప్రసక్తి తీసుకువచ్చి ఆ వూరి తోటివాడ్ని కించపరుస్తూ ఉంటారు

టముకు వాయించడంలోనేకాదు- వినయ విధేయతల్లోకూడా దానప్పకు మంచిపేరే వుంది

ఊళ్ళోని చిన్నాపెద్దా కాలుతో చెప్పిన పనిని దానప్ప చేతోనే చేస్తాడు. అగ్రకులాల వాళ్ల ఎవరెదురొచ్చినా తలకు గుడ్డను తీసేస్తాడు నడుమొంచి, చేతులెత్తి దండం పెడతాడు.

ఈ కారణం ఊళ్ళో వాళ్ళంతా పొగుడుతూ ఉంటారు

"మనూరు ఏం పున్యెం జేసుకునిందో గాని తోటోడు మాత్రం మంచోడు, ఒకరి మాటకొచ్చేవోడూగాదు ఒకరి జోలికి పొయ్యేవోడూగాదు వోడేందో, వోడి పనేందో!"

"దానప్ప బూవిన బుట్టనోడు. ఒకర్ని ఒకమాట అనుండునా? ఇంకొకర్ని ఒక దెబ్బ కొట్టుండునా? తలకు చెప్పులడిగే ఈ కాలం మాతోళ్ళల్లో దానిగోడు తప్ప బుట్టాడు"

"దానప్పట్టాంటి పనోడు ఎలికినా దొరకడు. గుడ్డలుతికే చాకలోడికీ తీమురే గెడ్డాం గొరిగే మంగలోడికీ మదమే అందుకే దానప్పకు గేరంటుగా మంచి సావొస్తాది."


గురువును మించిన శిష్యులుంటారు. తండ్రిని మించిన కొడుకులుంటారు. అయితే దానప్పమాత్రం తన తరాన్నే మించిపోయాడు బహుశా యింత గొప్ప పేరు ప్రఖ్యాతుల్ని దానప్ప తాత ముత్తాతలుకూడా సంపాయించలేదేమో!

తన వృత్తి కర్తవ్య నిర్వహణలో అంత పేరు మోసిన దానప్ప ఆ రోజూ టముకు వాయిస్తున్నాడు. అదేవేళ అంతకు ముందు రెండు రోజులూ టముకు వాయించాడు.

అయితే ఆ రెండు రోజులుకీ ఎంతో తేడా వుంది. టముకు వాయించేటప్పుడు వచ్చే శబ్దంలో తేడా ఉంది వాయించాక అరిచి చెప్పే విషయంలోనూ తేడా ఉంది.

ఆ రెండు రోజులూ టముకు చేసిన శబ్దానికి రామాపురంలోని రచ్చబండ దగ్గరున్న రావి చెట్లోని పక్షులు కకావికలై ఎగిరిపోయాయి. అరిచి చెప్పిన విషయానికి గడ్డిగాదంతో నిండిపోయిన చెరువు, కాలవ క్షుభితమైంది.

అయితే ఆ రోజు టముకు చేస్తున్న శబ్దానికి ఆ వూళ్ళోని రావిచెట్టుమీది పక్షులే ఆ కొమ్మనించి ఈ కొమ్మకు కూడా సద్దుకోవడం లేదు టముకు వాయించాక అరిచిన అరుపు రామాపురం రచ్చబండ మీద మనుషులకు వినిపించకపోగా, అరుస్తున్న దానప్పకే వినిపించడలేదు



శక్తంతా కూడదీసుకుని, "ఓయ్యా! ఈ దండోరా ఏమంటే-రాత్రి ఎనిమిది గంటలకు రచ్చబండ కాడ మద్దిస్తం అందుగ్గాను యింటికొక మనిషి లెక్కన ఆయాళకంతా రచ్చబండకాడికి రావాల యిది వినపెద్ద పెదిరెడ్డిగారి ఆర్డరహో" అంటూ మరోసారి అరిచాడు అరిచాడు అనడంకన్న అన్నాడు అనడం నబబేమో!

ఊరి నాలుగు గమిడలు దగ్గరా టముకు వాయించి అరిచానరించిన దానప్ప పల్లెమొహం పట్టాడు.

ఊరి మొగదాల వున్న పోలేరమ్మ గుడిముందుకొచ్చాడు చంపకు తగిలించు కొని వున్న టముకుని, శబ్దం చేయడాని కుపయోగించే 'వార్లు'నీ క్రింద పెట్టాడు

"పోలేరమ్మ తల్లీ! గంపంత కండ్లు పెట్టుకుని వూర్ని కాపాడతావుండావు. తెలవక చేసినాడో తెలిసే చేసినాడో- వోడ్ని మన్నించి ఈ గండంనించి కాపాడు దేవతా!" దేవతకి సాష్టాంగ నమస్కారం చేసి అర్థించుకున్నాడు దానప్ప.

పైకిలేచిన దానప్ప తిరిగి టముకునీ వార్లనీ చేతబట్టుకుని ముందుకడుగేస్తూ వెనక్కి తిరిగిచూచాడు. దానప్ప కంటికి పోలేరమ్మతల్లి నిష్టూరపోయినట్టనిపించింది.

"ఏం, తల్లీ? నామీద కోపంగా వుండావా? ఆ లెక్కేత్తుకుంటే వోడేం తప్పు జేసినాడు? రెడ్లూ, నాయుళ్ళూ అంతా ఒకటైపోయి, ఒకరింటో ఒకరు పిల్లనిచ్చి తీసుకోవడంలేదా? "పోలేరమ్మ తల్లిని మనసులోనే ప్రశ్నించుకున్నాడు దానప్ప పోలేరమ్మతల్లి ఉలకలేదు. పలకలేదు బెల్లంకొట్టిన రాయిలా మౌనంగా ఉండిపోయింది

అక్కడనించి కదిలాడు దానప్ప

నిజానికి దేవతముందు తే కొడుకుని వెనకేసుకొచ్చాడ కాని ఆలోచించేకొద్దీ కొడుకు చేసిన తప్పు అంతా యింతదిగా

అనిపించడంలేదు దానప్పకు.

అది పదహారణాల పల్లెటూరు పొగ బాటున ఏయింటి కుక్క యినా ఆయింటి ముందు పరధ్యానంగా రెండుమూడుసార్లు చెవులు టపటపలాడించిందీ అంటే మరు నటి రోజుకంతా దాని చెవుల్ని కోసేసి యింటికి పట్టిన పీడని తొలిగించేశామని అనుకుంటూ వుంటారు. గాలికాలంలో ఏ కోడి అయినా ఖర్మగాలి తోలుగుడ్డు పెట్టిందీ అంటే ఆ రాత్రికి ఆ కోడి చట్టిలో ఉడుకుతూ ఉండవలసిందే! మూఢనమ్మకాలు, ఆచారాలు మూడు పువ్వులూ - ఆరు కాయాల్లా వికసించే ఆ వూళ్ళో తన కొడుకు చెయ్యరాని పనే చేశాడనిపించింది దానప్పకు అందుగ్గాను తన కొడుకు కులం నించి వెలి వేసుకోవాలి. లేదా జరిగిన తప్పుకి నూట పదహార్లు కట్టాలి

ఆ రెంటిలో ఏదో ఒకటి ఎన్నుకో మన్నాడు పల్లె పెద్ద గంగయ్య ఆ మట వింటూనే గంగయ్య మీద విరుచుకు పడ్డాడు తన కొడుకు జయరాముడు అతని సావాసగాళ్ళున్నూ!

"నేనేం దొంగతనం జెయ్యలా పరాయోళ్ళ కళ్ళంలో వడ్ల గింజల్ని కాజెయ్యలా, పరాయింటికి కన్నం బెట్టి యినప్పెట్టిని పగలగొట్టలా చేసిందల్లా నాకు నచ్చిన పిల్లని నేను పెండ్లి జేసు కున్నా. అందుకు వూరిడిచి పెట్టాల్సిన ఖర్మగాని తప్పుగట్టాల్సిన అవసరంగాని నాకు లేదు నీకు దిక్కున్నచోట పొయ్యి చెప్పుకో'' చివరిమాటని జయరాముడి సావాసగాళు అన్నారు ముందుమాటలన్నీ జయరాముడే అన్నాడు. గంగయ్యతో పాటు దానప్పకూడా మండిపడ్డాడు గంగయ్య తన కులంవాడే కావచ్చు అయినా తమకన్నా పెద్దవాడు. మాల పల్లెకు పెద్ద. అతనితో మాట్లాడవలసిన తీరు అదికాదు అనిపించింది దానప్పకు పిల్లికడుపున పులి పుట్టదు అయినా తనకు పుట్టింది అనకున్నాడు

"వినాశగాలమొచ్చినోడుకి విదురుడు దిగొచ్చి చెప్పినా వినడు వోడి పాపాన వోడు పోతాడు నాకు వగదెగని మద్ది స్తం పెదిరెడ్డికి అప్పజెప్పుతా కట్టొంపు పొయ్యి దీర్చుకుంటుంది" అంటూ ఆ మధ్యస్థాన్ని అక్కడితో పూర్తిచేశాడు గంగయ్య.

పెదిరెడ్డికి గాదు పెదిరెడ్డి తాత్తో పొయ్యి చెప్పుకో. వాడ్నేమి తలగిల్లి మొలెయ్యర్లే"-అని దానప్ప అనలేదు జయరాముడి సావాసగాళ్లు నమైక్యతా కంఠంతో అన్నారు.

ఆమాటేగాదు ఏమాటా అనలేదు దానప్ప. అతని గొంతు తడారిపోయింది గుండె ఎలుకగుండే అయింది

అన్నంతపనీ చేశాడు గంగయ్య తన తీర్చలేని మాధ్యస్థాన్ని మర్యాదగ పెదిరెడ్డి చేతుల్లో పెట్టాడు. తక్షణం పెది రెడ్డి దానప్పద్వారా టముకు వాయించేట్ట చేశాడు టముకుద్వారా ఆరోజు దానప తన కొడుకునే రచ్చబండదగ్గరకు ఈడ్వ వలసి వచ్చింది అందుకే అతను మున పటిలా టముకు వాయించలేక పోయాడు. అరిచి చెప్పలేక పోయాడు.

రెడ్డి మంచోడేం కాదు పరాయో యిల్లు కాలిపోతూ ఉంటే అగ్గిపుల్ల గీం కనే బీడీకి అగ్గి దొరికిందని సంబరప



రకం. ఈ తగాదాని ఆసరాగా తీసుకుని మాలమాదిగలకు వైరుధ్యాల్ని పెంచి కోతివుండు బ్రహ్మాండం చేస్తాడు సమస్య తనదాకా వచ్చేసరికి పెదిరెడ్డిని సరైన పంథాలో అర్థం చేసుకుంటున్నాడు దానప్ప

రాత్రి ఎనిమిదయింది—

పెదిరెడ్డి ఆదేశం ప్రకారం యింటి కొక్క మనిషి లెక్కన రచ్చబండ దగ్గర జనం పోగయింది. రచ్చబండను సింహాసనం చేసుకొని రాజులా కూచుని వున్నాడు పెదిరెడ్డి అతని ప్రక్కనే కరణం తదితర పెద్దతలకాయలు కూచుని వున్నారు

మాలపల్లె పెద్ద గంగయ్య మాదిగ పల్లెపెద్ద ఎతిరాజులు రచ్చబండకు బారెడివతల నిలబడి వున్నారు వారిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటూ ఉంటుంది.

దానప్ప జనానికి బారెడవతల కుడి చేతులు కట్టుకుని నిలబడి వున్నాడు. కొడకువైపు చూచాడు. సావానగాళ్ళ మధ్య ఏమాత్రం జంకు లేకుండా నిలబడి వున్నాడు

మొదట్లో రచ్చబండ దగ్గరకు రానంటే రానన్నాడు జయరాముడు.

"ఒరే గోరుతో పొయ్యేదాన్ని గొడ్డలికి తేవద్దు. నవు జేసిన బుద్ధి తక్కువ పని వల్ల ఇంట్లో వుండి నోళ్ళం యీది లోకి పోవాల్సొచ్చింది నామాటిని రచ్చ కాడికిరా. పదిమంది పెద్ద మనుసులు ఏం జెప్తారో యిందాం వాళ్ళతో నవ్వేమీ అతిగా మాట్లాడద్దు. వాళ్ళ పెద్దోళ్ళు వాళ్ళ ముందర ఒక మాట మాట్లాడితే తక్కువ రెండు మాట్లాడితే ఎక్కువ. పోతే పొయ్యింది నూట పదార్లు తప్ప గట్టేద్దాం మనకస్టం యాత బోలా" కొడుకు గడ్డం పట్టుకుని చెప్పాడు దానప్ప.

"రచ్చ బండ కాడికొచ్చి పదిమందిలో

మడిజేతులు కట్టు కొని తలొంచు కునే ఒంత తప్పుడు పని నేనేం జేసిన? ఒకరి సొమ్ముకు బోతినా? ఒకరి సొత్తుకు బోతినా? యిష్టపడి అదీ నేనూ పెండ్లి జేసుకున్నాం దాని కొలంతో నాకు పన్లా దాంతోనే నాపని అదేగా నేన్జేసిన తప్పు?" ఎదురు ప్రశ్న వేశాడు జయ రాముడు తండ్రిని- ఆ ప్రశ్నకు ఏరకమైన మాట లతో సమాధానం చెప్పాలో అర్థంకాని దానప్ప," ఒరే నేర్చిన మాటలు మాట్లాడ బాక నేనింకా నాలుగు నాళ్ళు నీకండ్ల ముందర తిరగాలనుంటే రచ్చ కాడికిరా మనట్టా తక్క వోళ్ళుకు రచ్చ బండలే కోరట్లు దాని మింద కుచ్చునే పెద్ద మనుసులే వాకిళ్ళు ఇంగేమీ జెప్పద్దు" కళ్ళ నీళ్ళతో అన్నాడ దానప్ప

దేవుళ్ళ తన పాలిట వుండబట్టి జయ రాముడు రచ్చ బండ కాడికిరానే వచ్చాడు తన మాటలు వాడిమీ ద-మంత్రంలా పని చేశాయేమో అను కున్నాడు దానప్ప

ఆ తరువాత దానప్ప చూపు పెదిరెడ్డి వైపుకి మళ్ళింది ఇటీవల జరిగిన పంచాయితి సమితి ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించడంలో తను చేసిన యుక్తుల్ని పూస గుచ్చినట్టు వివరిస్తున్నాడు పెద్ద రెడ్డి.

ఆ మాటా ఈమాటా అయినాక, "ఏం వండబ్బా, యింగ మద్దిస్తంలోకి దిగదామా?" అన్నాడు పెదిరెడ్డి.

"దిగదాం" అన్నారెవరో-

"ఒరే, గంగా? మీకు మతమ్మ కుల దేవతా?" ఆసందేహం ఎందు కొచ్చిందో పెదిరెడ్డికే తెలియాలి

మాతమ్మ మాలలాకు కుల దేవత కాదు. మాదిగలకు మాత్రమే కుల దేవత. ఆ విషయాన్ని యిలా చెప్పాడు గంగయ్య "ఆ దేవత మాది గోళ్ళకే గద రెడ్డా! మాకూ దానికీ సంవంధం లేదు మాదిగోళ్ళు చెప్పలు తొండాలు కుడతారు అందునా వోళ్ళ మా చెమటకు పుట్టి నోళ్ళు గదా మ్మరి, వోళ్ళు దేవత మా కెందు కుంటాది?"

"రెడ్డా! మాటల్ని మరేదగా రానీమన మా చెమటకు మాలోడే బుట్నాడో, మాలోడి చెమటకు మేమే బుట్నామో మండేవోడుకి వెల్సును" గంగయ్యకు పెదిరెడ్డి ద్వార హెచ్చరిక నిచ్చాడు ఎతి రాజులు

"మీరు గమ్మనుండంర్రా. మీరు మీరు తలలు పగల గొట్టుకోబాకండి, నేన్లేకుంటే మీరు ఆపనే చేసుకనేట్టుండాది" గంగయ్యకీ ఎతిరాజులకీ మాటా మాటా కూడా పెరగలేదు అయినా పెదిరెడ్డి తలలు పగలగొట్టుకోవడాన్ని గురించి ఎందుకని మాట్లాడుతున్నడో జనాల్లో కొందరికిఅర్థం కాకుండా ఉంది యింతలోనే పెదిరెడ్డి అన్నాడు, "నేనేం బుద్ధి లేనోడ్ని గానే. నాకిప్పుడు కోతకొచ్చిన వరిచేను పదెక రాల ఉండాది గదా, మాలోళ్ళనీ మాది గోళ్ళని కలవి వందమందిని పెడితే ఒక్క రోజుకే నా పని పూర్తయిపోతుంది అయితే మీ ఇద్దర్నీ ఒక చోట చేరిస్తే యిట్టాంటి తగాదాల్ని పెట్టుకుని తలలు నరుక్కుని చస్తారు అందుకనే నా వరి చేనుని మాలోళ్ళకైనా సరే మాదిగోళ్ళకైనా సరే కోని, వడ్ల గింజల్ని గాదెలో పోసే బాధ్యత అప్పజెప్పాలనుకుంటు



న్నాను, చెప్పండి ఎంత రేటుకు ఆ పని చేస్తారో?"

"పదెకరాలు గదా ఎకరాకు నూట యాభై లెక్కన, పదెకరాలకూ పదైదు వందల కయితే మేం జేస్తాం. అక్కడికి అయితే మాకు గిట్టుబాటవుతుంది" అన్నాడు గంగయ్య,

"మాలోడు మద్దేలాలకు మగరాజు గావాలంటాడు అంత ఆక్రం మాకొద్దు ఎకరాకు వంద లెక్కన పదెకరాలూ వెయ్యి రూపాలుకే మేం జేస్తాం" అన్నాడు మాదిగల ప్రతినిధి ఎతిరాజులు

"ఏఁవంటావురో" అనడిగాడు పెదిరెడ్డి గంగయ్యను

"పోతే పోయింది పది కూలీలు! తొమ్మిది నూర్లకే మేము ఆ పని జేస్తాం" అనేశాడు గంగయ్య,

ఎతిరాజులికి తెగ మండుకొచ్చింది. ఎలాగైనా సరే పెదిరెడ్డిగారి వరి చేనుకొని వడ్ల గింజల్ని మాదిగలే రెడ్డిగారి గాదె నింపాలి అని పంతం పట్టేసి, "కడ బేరం ఎనిమిదొందలకే మాదిగోళ్ళు మేం జేస్తాం" తేల్చేశాడు ఎతిరాజులు,

గంగయ్య మౌనంగా ఉండిపోయాడు. తల వాల్చేశాడు ఎనిమిదొందల కన్నా తక్కువ రేటుకు మేము చేస్తాం, అని చెప్పే ధైర్యం అతనికి లేకుండాపోయింది. తన మాటకు పల్లెలో అంతగా విలువ లేదు. అందుకు నిదర్శనం దానప్ప కొడుకు జయరాముడి మాధ్యస్థాన్ని తీర్పు చెప్ప లేక దాన్ని కాస్తా పెదిరెడ్డి చేతుల్లో పెట్టడం!

"ఏఁవిరా మూగెద్దాల గమ్మనుండావు? బేరంజేయ్" అన్నాడు పెదిరెడ్డి గంగయ్య నుద్దేశించి.

"ఏంజెయ్మంటావు రెడ్డా? అంత తక్కువ రేటుకి మాలోళ్ళు వొప్పుకోరు" సిగ్గు విడిచి చెప్పలేక చెప్పాడు గంగయ్య.

"సరే తెల్లారేయాళకంతా కోత మొదలుపెట్టండి" ఎతిరాజుల్ని కడసారిగా హెచ్చరించాడు పెదిరెడ్డి.

"ఆఁ యింగ అసలు మద్దిస్తం లోకి

వద్దాం" అనేసి, "ఒరే, తోటోడి కొడుకా! యిట్రారా" పెదిరెడ్డి జయరాముడ్ని అధికారంతో కేకేశాడు

పిలిచినంతలోనే అటు వైపు అడుగేయ లేదు జయరాముడు.

"చెప్పు రెడ్డా! యినపడతా వుందా దిలే" అన్నాడు వున్నచోటునించే-

అప్పుడు చూచాడు పెదిరెడ్డి జయరాముడ్ని, జయరాముడు నిలబడి వున్న చోటునీ పరిశీలనగా-

అతనిచుట్టూ మాదిగలు వుండడం పెదిరెడ్డిని ఆశ్చర్యపరిచింది,

"ఏమిరా నువు పెండ్లి జేసొగ్గవాల నంటే-నీ మాలకులంలో ఆడోళ్ళే కరువైనారా?" ఆ ప్రశ్నకు జయరాముడు ఏమని బదులు చెబుతాడో చూద్దామని కానేపయినా ఆగలేదు పెదిరెడ్డి చెప్పుకు పోతూనే వున్నాడు "థ్పూ అంత నీచప్పని ఎట్ట జేస్తివిరా మాలకులంలో బుట్టి మాదిగదాని మేళ్ళో బొట్టు గట్టను నీకు చేతు లెట్టాడినాయిరా? పైగా నూటవదార్లు కట్టనంటే కట్టనని నీలిగినావంటగదరా తెల్లారేయాళకంతా నువ్వా నీ యాలి వల్లిడిచిపెట్టేదో, తప్పుగట్టేదో ఏదో ఒకటి జెయ్. లేకుంటే నీల్లేసిన మెట్టు దెబ్బలు తింటావు"

-మాధ్యస్థాన్ని ఎంత తొందరగా ముగించేద్దామా అన్న తాపత్రయం పెదిరెడ్డి మాటల్లో అగుపిస్తూంది.

పెదిరెడ్డి మాటల్ని సావధానంగా వింటున్నాడో లేదో తెలీదుకాని జయరాముడు మాత్రం మౌనంగానే వున్నాడు.

"మౌనం అంగీకారం" అనుకున్నాడు కాబోలు పెదిరెడ్డి. "ఏమిరా, జయరామా! తప్పుగట్టేదానికి వొప్పుకున్నవేనా?" అనడిగాడు.

"ఒప్పుకున్నాను" అని అంటాడేమోనని ఆశగా చూస్తున్న దానప్పకు నిరాశే ఎదురైంది.

జయరాముడు, "అట్ట ఎనక్కి జూడు రెడ్డా!" అని అంటున్నాడు. పెదిరెడ్డి వెనక్కి చూశాడు.

"ఆఁ ఏమిరా. ఏఁవుండాదాడ?" అన్నాడు అలా ఎందుకు చూడమన్నాడో అర్థంకాని పెదిరెడ్డి

"రచ్చబండకాడ రావిచెట్టు, వేపచెట్టు వుండేది కనబళ్ళా?" పెదిరెడ్డిని ప్రశ్నించాడు జయరాముడు.

"నీకు పిల్లకాయలు పుట్టలేదని యిటికి వందరూపాయలెక్కన వొనూలుజేసి మేళతాళాలతో రావిచెట్టుకీ వేపచెట్టుకీ పెండిజేస్తివే. రావిచెట్టుదేం కులం? వేపచెట్టుదేం కులం? ఒక కులంగాని ఆ రెంటికి పెండ్లి జేసిందానికి నీకు వున్యేం ఒక మొగోడు ఒకాడది నచ్చి కులాన్ని లెక్కజెయ్యకుండా పెండ్లి జేస్కునింది పాపం. అందుకు నేను తప్పు గట్టాలా? యిదెక్కడి చట్టం? యిప్పుడు జెప్పు ఒక కులంగాని చెట్లకు పెండ్లిజేసిందానికి నువ్వు వూరన్నా యిడిచిపెట్టు. లేదా నూటవదార్లు తప్పన్నా గట్టు. అట్టాం ఒప్పుడు నేనూ అవనే జేస్త" గుక్క తిప్పుకోకుండా అన్నాడు జయరాముడు

జయరాముడి తిరుగుబాటు ధోరణి అర్థమైంది పెదిరెడ్డికి-నోటికొచ్చిన తిట్లు తిడతూ "నీకు ముట్టి ముదిరింది. మదం మాట్లాడతావుండాది నన్నే ఎదిరిస్తావ్రటా? మెడకాయమీద తలకాయ

శ్రీమతి సౌభాగ్యలత

అరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవీ రామశాస్త్రి

(జరిగిన కథ)

(శశి పెళ్ళిప్రయత్నం యాగంలా సాగుతోంది-విశ్వేశ్వరి శ్రీమంత్‌ని తనకు చేతనయినంత అవమానించి మరీ శుభలేఖలు పంచటానికి వినియోగించింది-ఇంటి అద్దె ఇవ్వబోయిన వకుళ మంచిమనసుకి తల్లడిల్లిపోయాడు రఘురామయ్య-వకుళ, శ్రీమంత్ పట్టుదలతో ఆ డబ్బు తీసుకున్నాడు రఘురామయ్య. విశ్వేశ్వరి సంతోషించింది లోలోన డబ్బు ముట్టినందుకు రఘురామయ్య విశ్వేశ్వరిని చీవాట్లు పెట్టాడు శుభలేఖ ఇవ్వడానికి వచ్చిన శ్రీమంత్‌ని పెళ్ళికొడుకు మహేష్ తన బృందంతో సహా అవమానపరిచాడు-మామగారిపైన గౌరవంతో అతన్ని లక్ష్యపెట్టక సర్దుకుపోయాడు శ్రీమంత్)

—ఇక చదవండి—

త్వరత్వరగా బయటకు వచ్చేసిన శ్రీమంత్‌కు వెనుకనుండి బిగ్గరగా నవ్వులు విన్పించాయి.

ఆగి, మరొక్కసారి ఆ క్రింది షెడ్‌లోని కార్లను పరిశీలనగా చూసి మరీ వెళ్ళాడు శ్రీమంత్.

క్రింద మహేష్ తల్లి తండ్రుల వద్ద కూడ అతడికి జరిగిన అవమానమేమీ తక్కువ కాదు,

"ఒహో! రఘురామయ్య చిన్న అల్లుడివా?" అన్నాడు రాజభూషణం శ్రీమంత్‌ను పై నుంచి క్రిందికి చూస్తూ, "హోదా లేకున్న, రూపు రేఖలు బాగానే వున్నాయి మా వాడికి తోడల్లుడగా నరసన నిలిచేందుకు!" అన్నాడు తిరిగి.

తల్లి సావిత్రి శ్రీమంత్ పట్టించుకొచ్చిన వస్తువులను నిరసనగా చూచింది.

"ఓం ప్రథమంగా పంపిన లగ్న పత్రిక! ఇపుడే యీ:త కావీనం చూపిన వాళ్ళు రేపటి నుండి లాంఛనాలు ఏం జరువ గలరు?"

బట్టలను అటుఇటు త్రిప్పి చూచి, "పోనీలే, మన కుక్కలకు పక్కలు వేయటానికి పనికివస్తాయి ఇవి" అని ఫక్కున నవ్వింది ఒక యువతి.

ఆమె ఆ యింటి కోడలో, కూతురో తెలియదుకానీ వివాహితురాలే!

"వాడిఖర్మ!" రాజభూషణం నిరసనగా అన్నాడు.

"వాడేగా కావాలని ముడిపెట్టుకుంటున్నాడు! అన్నలకంటె తక్కువగా వుంటాడు. మనకేం?" అని ఈసడించాడు.

"పెండ్లి ఏర్పాట్లలో ఈ కక్కుర్తి ప్రదర్శించవద్దని చెప్పు అబ్బాయి! మా వాళ్ళంతా సంపన్నులూ, హోదాపరులూనూ! మా మనుషులే ముందుగా వచ్చి అక్కడ ఏర్పాట్లన్నీ చూస్తారు, మీకు తెలియదు-మాకేమి ఎలా వుండాలో!" అన్నది సావిత్రమ్మ.

శ్రీమంత్ రఘురామయ్యకు యివేమీ చెప్పకున్నా వెంటవచ్చినవారు చెప్పడం వల్ల అన్నీ తెలిశాయి.

"మాలో ఒకర్నీ కూర్చోమనడంగానీ, మర్యాదకైనా ఏమీ తిని పించడం గానీ చేయ లేదురా రఘుమయ్యా, మరి వాళ్ళు ముందు ముందు ఎంత గర్వమూ, అహమూ ప్రదర్శిస్తారో?" అంటూ వాపోయాడు రఘురామయ్య పినతండ్రి కొడుకు, నిర్ఘాంత పోయాడు రఘురామయ్య

"నిజంగా శ్రీమంత్ మనకు దొరికిన మాణిక్యం కదూ? నీకు ఒక కొడుకై తిరుగు తున్నాడు, ఆ పెండ్లి కొడుకు ఎంత పెడ సరంగా వున్నాడను కున్నావ్! కళ్ళు భూమి మీదనే లేవు!" అన్నాడు మరో బంధువు.


"ఊఁ. మనమేం చేయ గలం! ఇదంతా శశీ, వాళ్ళమ్మ తెచ్చిపెట్టిన తద్దినం మూర్ఖులు!" అన్నాడు కోపంగా రఘురామయ్య.

"అలా అనకండి మామయ్య శుభమా అని పెండ్లి జొతూంటే," శ్రీమంత్ వారింపుగా అన్నాడు. "కానీ కానీ యిప్పుడైనా సమయం మించిపోలేదు. శశికి ఎవరైనా చెప్పి మనసు మార్చడానికి ఆమె ఆయింట సుఖపడగలదని అన్పించడం లేదు మామయ్యా''

అయితే ఆ ప్రతిపాదన వింటూనే విశ్వేశ్వరి భగ్గుమన్నది.

"వాళ్ళ ఐశ్వర్యమంతా చూచి కనులు కుట్టినట్టున్నాయి నీకు నీవు తక్కువగా వుంటావు వాళ్ళముందని న్యూనతతో బాధపడుతున్నావనలు! నిన్ను ఆయన అక్కడకు పంపుతున్నపుడే అనుకున్నాను పిల్లి శకునంలా వున్నదని!"

"నా వివాహం విషయంలో ఎవరి జోక్యం అవసరంలేదని ఆఖరుసారిగా చెబుతున్నాను" శశి మేడమీది నుండే ఆగ్రహంగా అరచింది,



బంధువులంతా నిర్వెరపోయి చూశారు

శ్రీమంత్ అత్తగారికి నమస్కరిస్తూ అన్నాడు!

"దయుంచి అటువంటి అపోహలు వద్దు అత్తయ్యా, ఆ యింట శశి హాయిగా వుంటే ఆనందించేవారిలో మొదటివాడిని నేను. మరెప్పుడూ నా హద్దులు మించి మాట్లాడను, క్షమించండి, వెళ్తున్నాను మళ్ళీ పెళ్ళికి వస్తాను"

"మగపెళ్ళి వారంటే ఏదో ఓ ఆగడమూ, అధికారమూ చేస్తూనే వుంటారు. ఎవరో తల మాసినవాళ్ళు తప్ప! అంతమాత్రాన పెండ్లి మానుకోమంటాడా ప్రబుద్ధుడు!"

విశ్వేశ్వరి మాటలు శ్రీమంత్ చెవిన పడినా అతడు మౌనంగా నిష్క్రమించాడు.

ఆమె అధికారం, మనోగ్రత ఎదుట మరెవరూ తలఎత్తి నోరు విప్పి మాట్లాడలేదు.

శ్రీమంత్ వచ్చిన అలికిడి విని, అతడి చెంతకు వచ్చింది వకుళ

అరుణిమ దాల్చిన అతడి వదనాన్ని, అధికమైన అతడి గాంభీర్యాన్ని గమనించిన ఆమె మౌనంగా అతడి కోటుతీసి, టై విప్పింది.

శ్రీమంత్ దీర్ఘాలోచనలో వున్నట్టు కుర్చీలో వాలాడు.

ఒక నిమిషం మౌనంగా చూచి వెళ్ళిపోయి. కాఫీ కప్పుతో తిరిగివచ్చింది.

తడి టవెల్ తెచ్చి అలసినట్లున్న ఆ ముఖాన్ని ఒత్తింది.

"కాఫీ తీసుకో శ్రీమంత్!"

"ఊఁ" అన్నాడేకాని అతడు లేవలేదు!

క్రింద కూర్చుని అతడి బూట్లు విప్పుతూ మందస్వరంతో అన్నది! "అక్కడ

ఏం జరిగిందని నేనడగను కానీ, అసహ్యకరంగా మాట్లాడి వుంటారని నేను ముందే ఊహించాను, నాన్నగారికి ప్రేమేకాని, ఆలోచనలేదు." అన్నది బాధగా.

కొంత తడవు నిశ్శబ్దంగా గడచింది.

"శ్రీమంత్!"

అతడికి అతి సన్నిహితంగా నిలచి అతి మంద్రస్వరంతో మాట్లాడింది వకుళ,

"శ్రీమంత్! వాళ్ళ ధనమదం, అహంకారం నిన్నిలా చిత్రహింస చేస్తోంటే నేను చూడలేను. నీలో ఈ నిత్య సంఘర్షణ నేను సహించలేను. అందుకే మనకి ట్రాన్స్ఫర్ అవసరం. ఇక్కడే వుంటే బంధాన్ని వాళ్ళు గౌరవించరు, సంబంధం మనం త్రెంచుకోలేము!"

చివాలున తలత్రిప్పి చూచాడు. తనకు ఒక ప్రక్కగా నిలబడి మాట్లాడు తూన్న వకుళను ఒక్కసారిగా దగ్గరకు తీసుకొని ఆమె కనులలోనికి చూచాడు.

ఏమి జరుగుతున్నదీ వకుళకు అర్థంకాలేదు.

తానేమీ తప్పు మాట్లాడలేదు అతడు మథనపడటానికి.

"నువ్వా........నువ్వా ఆ కోవలోని దానవే! కానీ ఏది ఆ అహంకారం, ఐశ్వర్యమదం నీలో నామమాత్రంగా కూడా కన్పట్టటంలేదే? అదే నేను గాలించు తూన్నది!"

వకుళ అశ్రుపూరిత నేత్రాలతో అతడి శిరస్సును మూర్కొన్నది. కన్నీటి అభిషేకంతో ఒక్కొక్క పదమే తనకు తెలియకనే ఉచ్చరించసాగింది.

"శ్రీమంత్! నీ మనస్సెంత గాయపడిందో, నీ హృదయమెంత బాధపడు తోందో నీ మాటలే చెబుతున్నాయి. ఈ అవమానాగ్నికి మనం బలికాకూడదు, వెళ్ళి పోదాం. నా మాటకు విలువయియ్యి."

శ్రీమంత్ యింకా మైమరచిన దశలోనే వున్నాడు.

ఆమె సన్నిధిలో సేదతీరుతున్నట్లు మరింత దగ్గరకు తీసుకుని అవనత నేత్రాలతో ఏదో లోకం నుండి మాట్లాడినట్లు ఒక్కొక్కమాటే అంటూంటే మైమరచి వింటోంది వకుళ.

"చిన్నప్పుడు ఎవరైనా ఏమైనా అన్నా, బాధించినా 'అమ్మా' అని వెదకుతూ వచ్చి అమ్మ ఒడిలో అభయం పొంది అన్నీ మరచేవాడిని. ఇప్పుడు ఎవరెలా ప్రవర్తించినా, ఏమనినా నన్నర్థం చేసుకున్న నువ్వూ, వెన్నెలవంటి నీ సాన్నిధ్యం వుంటున్నాయి నాకు. మనస్సు బాధపడినవేళ 'వచ్చి వకుళ దగ్గర వాలాలి-అంతా వకుళకు చెప్పాలి' అన్పిస్తుంది. అమృతధారలాటి నీ మాటలూ, చేతలూ తోడైనంత కాలం నేనెక్కడికీ పారిపోనవసరంలేదు. ఎవ్వరికీ భయపడనవసరంలేదు నా పాలిటి దేవతవు నువ్వు!"

'ఇది కలా నిజమా?' అని ఆలోచించింది వకుళ.

'భగవాన్! ఎంత దయామయుడవు! ఆ రోజుకారోజు శ్రీమంత్ నాకు దగ్గ

గవుతున్నాడు. నావాడౌతున్నాడు. అతడికెంత గౌరవం నాపై! 'నేనింతటి వాడను కావటానికి కారణం నా సహధర్మచారిణి కస్తూరిబా' అని మహాత్మాగాంధీ అన్నపుడు బహుశ, ఆమె కూడ నా వలెనే ఉప్పొంగిపోయిందేమో! ఇంతకంటే ఏ స్త్రీ మాత్రం జీవితంలో పొందగలిగినదేముంటుంది?!'

33

వివాహ వేదిక అట్టహాసంగా అలంకరింపబడింది. లెక్కకు మించిన ఆహ్వానితులతో ఇల్లు కళకళ లాడ తోంది,

'డబ్బు నీరులా ప్రవహింపజేస్తే తప్ప యిటువంటి ఖరీదైన ఏర్పాట్లు జరుగవు' అని ఒక బంధువు అంటున్నాడు.

'మరి చేస్తున్న సంబంధం కూడ ఖరీదైనదేగా? ఎంత చెట్టుకు అంతగాలి!' అని వ్యాఖ్యానించింది ఒక వృద్ధురాలు,

'పాపం, రెండో కూతురికి చాలా అన్యాయం చేశారు సాధారణ సంబంధం, కట్న కానుకలులేవు' అని ఒకరంటే,

"ఆఁ, అది ప్రేమ పెండ్లటలే, చేసుకున్నవారికి చేసుకున్నంత మరి!' అని మరొకరి ఈసడింపు వినవచ్చింది.

వకుళకు చాలా యిబ్బందికరంగా వున్నది పరిస్థితి, ఏమి చేయాలో, ఎవరితో మాట్లాడాలో అర్థం కావడంలేదు.

శశిరేఖను ఆమె మిత్రబృందం ఘనంగా అలంకరించుతున్నారు.

విశ్వేశ్వరికి కాబోయే వియ్యాలవారి ఘనతలను బంధువర్గం వారికి వివరించడంతోనే సరిపోతుంది. ఆమెకు శశికాక వకుళ అనే మరో కుమార్తె వున్నదనే విషయం అసలు జ్ఞప్తిలోనే లేదేమో అన్నట్లున్నది.

శ్రీమంత్ రఘురామయ్య వెంట వెంట తిరుగుతూ అన్ని పనులలోనూ సాయపడ తున్నాడు; అవసరమైన అజమాయిషీ చేస్తూన్నాడు.

"శ్రీమంత్ అల్లుడైవుండీ కన్నకొడుకులా గా ఎంత కలివిడిగా కలిసిపోయాడు! రఘురామయ్య అదృష్టవంతుడు!" అని బంధువులందరూ తరచు మెచ్చుకోలు మాటలు విసృస్తున్నారు.

మగ పెండ్లివారు ఆర్భాటంగా తరలివచ్చారు. వరుడు వివాహ వేదికపైకి వచ్చాడు. పురోహితుడు అతడిచేత కొంత పూజా తతంగం జరిపించాడు.

"వధువును తీసుకురండమ్మా"

పౌరోహిత్యులు ఆదేశించారు.

శశిరేఖ దేవకన్యవలే ఒక్కొక్క మెట్టే దిగివస్తోంది. అలంకరణలో ఆమె అందం ద్విగుణీకృతమైంది. వకుళ కనులు ఒక్కసారి శ్రీమంత్‌ను వెదికాయి.

సందడి సమూహాలకు దూరంగా ఒక స్తంభాన్నానుకుని ఒక్కడూ చేతులు

ప్రభు ప్రార్థన

పరలోకమందున్న దేవుని ప్రార్థించే బిడ్డలు ఆయనతో "ప్రార్థన" ద్వారా సంబంధాలు కలిగియుంటారు. ముందుకాళ్ళమీద నిలబడి, కళ్ళు తెరచి లోకంవైపు చూచే మనుష్యులకన్న, మోకాళ్ళను వంచి కళ్ళు మూసికొని దేవునితో మాట్లాడే మనుష్యుడు, ఈ లోకాన్ని ఎక్కువగా అర్థం చేసుకోగలడు.

యేసుక్రీస్తు శిష్యులుకూడ ప్రార్థనాపరులే. అయితే ప్రభువైన క్రీస్తు ప్రార్థించిన విధానం, మార్చబడిన పరిస్థితులను చూచి వారు విస్తుపోయ్యారు. ప్రభు ప్రార్థించగా ప్రకృతి శక్తులు ఆయనకు లోబడేవి. కల్లోలమైన సముద్రం శాంతించి పెనుతుఫాను అణచబడేది. దుష్టశక్తులు పారిపొయ్యేవి. ఆయన ప్రార్థింపగా పరలోకపు వెలుగుతో ఆయన ముఖం రూపాంతరం పొందేది. మృతులుకూడ లేచి జీవముతో నిలబడేవారు. ఆయన ప్రార్థింపగా దేవదూతలు దిగివచ్చి ఆయనను బలపరచేవారు. తండ్రియైన దేవుడుకూడ ఉరుము ఉరిమినట్లు ఆకాశమునుండి బదులు పలికేవాడు. ఏదో ఒక పద్ధతి ప్రకారం పలికే ప్రార్థనలకు, పరలోకమును ప్రకృతిశక్తులను కదలించే ప్రార్థనలకు తేడా కొట్టొచ్చినట్లు కనిపించేది.

ప్రార్థనలో ఇటువంటి అద్వితీయ శక్తిని అతని శిష్యులు "ప్రభువా! ఇలా ప్రార్థించటం మాకుకూడ నేర్పు"మని వేడుకొనియున్నారు. అయితే క్రీస్తు కలిగిన మనస్సుతో, క్రీస్తుకున్న ఆత్మతో ప్రార్థించినప్పుడు మనముకూడ మన ప్రార్థనలకు జవాబులు పొందగలమని చెప్పుటకు ఎటువంటి సందేహమూ లేదు.

తన శత్రువులను ప్రేమించి తన్ను హింసించినవారికోసం ప్రార్థించి పాపముతో నశించిపోతున్న మానవాళిని ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో ప్రేమించి తన ప్రాణాన్ని వారికోసం సమర్పించిన క్రీస్తుగూర్చి తెలుసుకొన్నారా?

ఉచితం !	**ఉచితం !**
కరుణామయుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర మానవాళికి ఆయన చేసిన కమనీయ బోధలు తెలియజేసే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా వెంటనే మాకు వ్రాయండి. పోస్టుఖర్చులు మేమే భరించి వెంటనే మీకు పుస్తకం పంపుతాము.	డా. ఎన్. జాన్ దేవిడ్, పోస్టు బాక్సు నెం. 14, **చిలకలూరిపేట** గుంటూరు జిల్లా.

GOSPEL MESSAGE.

కట్టుకు నిలబడిన శ్రీమంత్ దృష్టి, స్నేహితురాండ్ర సహాయంతో మేడదిగి వస్తున్న శశిరేఖ పైననే నిలిచి వున్నది.

వకుళ గుండె వేగంగా స్పందించింది.

"భగవాన్! ఎంతటి పరీక్షా సమయం యిదీ! శ్రీమంత్ ఒకనాడు ఆరాధించిన శశి—నేడు పరాయి స్త్రీ ఔతోంది—ఆ దృశ్యాన్ని కనులారా తిలకించిన శ్రీమంత్ ఏమౌతాడు! అతడి అంతరంగం అగ్నిపర్వతం వలె వుండి వుంటుంది! ఈగరళాన్ని సునాయాసంగా దిగమ్రింగ గల శక్తిని అతడికి ప్రసాదించు!

"ఆగండి!"

వివాహపు తంతును తిలకించుతూన్న అందరూ వరుని తండ్రి అయిన రాజభూషణంవేపు తిరిగారు.

"ఏది రఘురామయ్యగారూ?"

"చెప్పండి బావగారూ. ఏమిటి?" అంటూ వచ్చాడు రఘురామయ్య.

రాజభూషణం అప్రసన్న వదనంతో చూచాడు.

"మహేష్! ముందు అనుకున్న షరతులు అమలు జరగనీ! పెండ్లికి తొందరేమీ లేదు."

రఘురామయ్య వదనం చిన్నబోయినా దర్పం వీడలేదు.

"ఇదుగోనండి బావగారూ, ఆ ఏర్పాట్లన్నీ ముందే జరిగాయి. నాతో మాట తేడారాదు."

అంటూ జేబులో నుండి కాగితం తీసి, విశ్వేశ్వరి సిద్ధంగా తెచ్చిన వెండి పళ్ళెంలో వుంచి రాజభూషణం చేతికి అందించాడు.

అది చదివి, మహేష్‌కు అందించాడు రాజభూషణం.

పరిశీలనగా ఆద్యంతం చదివి చూచుకున్న మహేష్ ముఖకవళికలు అప్రసన్నంగా మారిపోయాయి.

అతడూ, అన్నదమ్ములూ, తండ్రీ మెల్లగా మాట్లాడుతున్నారు. ఆఖరుకు రాజభూషణం వివరించాడు సంగతి.

"చూడండి రఘురామయ్యగారూ. ఈ కాగితం ఇలా రాస్తే కుదరదండి,"

"ఏమిటండి? మీరు రెండు లక్షల కట్నం అడిగారు. ఒక ఏడాది లోపులో అది సర్దుబాటు చేస్తానని వ్రాసిచ్చాను."

"అదేమరి........ 'కట్నం బాపతు' అని వ్రాసుకున్న కాగితం ఈరోజులలో చెల్లదు, పైగా ఉరిత్రాడు ఔతుంది మాకు - మీకు బాకీ వున్న పైకం రెండు లక్షలూ వడ్డీతో సహా ఆర్నెల్లు లోగా చెల్లించుతామని వ్రాయండి. ఔను ఎలా యిస్తారు ఆ డబ్బు?"

"ఈ మేడకానీ, పొలంగానీ అమ్మి యిస్తాను." కోపాన్ని అపుకొంటూ కఠిన స్వరంతో అన్నాడు వధువు తండ్రి. (సశేషం)

వార్తలు - విశేషాలు

జులై 30-రావిశాస్త్రి...

జులై ఆయన పుట్టిన తేదీ అని చాలా మందికి తెలీకపోవచ్చు. ఆయన అరవై ఏళ్ళ ఔందున పూర్తౌతున్న విషయంకూడా చాలా కొద్దిమందికే తెలిసుండొచ్చు. వెలుగు డల్లాంటి ఆయన జీవిత విశేషాల్తో వెలుగు వ్వల్లాంటి ఆయన రచనలమీద సమీక్షల్తో ో అపురూపమైన సంచిక వేస్తున్నామని లియజేస్తున్నాం.

ఎం. వో 10 రూ॥లు ఇటు పంపించి

జులై 30 సంచిక అటు అందుకోండి గస్టులో.

అత్తలూరి నరసింహారావు
6/37 సిరిపురం
ఆంధ్రా యూనివర్సిటీ
విశాఖపట్నం-530003

రైతుబిడ్డ

మార్చి 14 న విజయవాడ అప్సర .సి.) లో 1939 లో సారధి సంస్థచే ర్మింపబడి గూడవల్లి రామబ్రహ్మంగారిచే ర్శకత్వం నెరపబడ్డ "రైతుబిడ్డ" చిత్రం క్షకా ఆహ్వానితులకుగాను నేషనల్ ఫిలిం ఎవ్ ఆఫ్ ఇండియా, పునా మరియు ంధ్రప్రదేశ్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ యవాడవారి సహకారంతో ప్రదర్శింప బడింది.

ప్రదర్శన సమయంలో విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ తుమ్మల వేణుగోపాలరావు ఆచిత్రంలో నటించి, రచన చేసిన 'జానపద కవిసార్వభౌమ' శ్రీ కొసరాజు రాఘవయ్య చౌదరి గారిని, ఆ చిత్రంలో వేషధారణ గావించిన ప్రస్తుత నాటక అకాడమీ సభ్యురాలు శ్రీమతి పుష్పాల అనసూయగారిని, ఆనాడు 'నవశక్తి' పేపరులో ఈ చిత్రాన్ని గురించి విమర్శ చేసిన అభ్యుదయ రచయిత శ్రీ తుమ్మల వెంకట్రామయ్యగారిని సభకు పరిచయం చేశారు. వారినందరిని అప్సర (ఏ. సి.) మేనేజింగ్ పార్టనర్ శ్రీ కడియాల వెంకటేశ్వరరావుగారు పుష్పమాలాంకృతులను చేశారు. ఈ సందర్భంగా శ్రీ సోమూరి వెంకట్రామయ్యగారు శ్రీ కొసరాజుగారికి విజయవాడ నగరపాలక సంస్థ మేయరు శ్రీ టి. వెంకటేశ్వరరావుగారి ద్వారా నూతన వస్త్రాలతో సత్కరించారు. శ్రీ కొసరాజు ఆనాటి చిత్రాలు, నిర్మాణ విశేషాలు గురించి సభికులకు చెప్పారు. శ్రీ చలసాని వెంకటేశ్వరరావు, శ్రీ కడియాల వెంకటేశ్వరరావు, శ్రీ ఈమ్మంగంటి లక్ష్మణరావు గారలు ఆహూతులను ఆహ్వానించారు.



ఇటీవల మద్రాసులో పదకొండు సంవత్సరాల రమ్యకృష్ణ భరత నాట్య ప్రదర్శన జరిగింది. ఆహార్య, ఆంగిక, వాచిక భావాభినయాలు, పాద, హస్త ముద్రలతో ప్రతిభావంతంగా 'రమ్య' శిల్పంగా....చక్కని భంగిమలని కళ్ళకి కట్టింది-తను కాళ్ళకి గజ్జెలు కట్టుకుని. ఈ చిన్నారి పాప భరత నాట్యం కుమారి చాముండేశ్వరి దగ్గర నేర్చింది. శ్రీ వెంపటి చిన సత్యంగారి దగ్గర కూచిపూడి నేర్చుకుంటోంది. ఇంతకీ ఈ చిన్ని తల్లి తండ్రి శ్రీ వి. వి. కృష్ణ (కుమారి ప్రాసెస్) అభినందనీయులు.

గడియారం వేంకటశేషశాస్త్రి అవార్డు

1982వ సంవత్సరపు అవార్డుకు ఎంట్రీ లను ఆహ్వానిస్తున్నాము.

నిబంధనలు

1. అవార్డు విలువ ఐదువందల రూపాయలు.
2. 1-1-1977-31-12-1981 మధ్యకాలంలో ప్రచురింపబడిన పద్యకావ్యాలూ, పద్య కవితా సంపుటాలూ మాత్రమే పోటీకి ప్రవేశార్హత కలిగివుంటాయి.
3. కావ్యంగానీ, కవితా సంపుటిగానీ ఒకే కవి రచించినదిగా వుండాలి. వివిధకవుల సంకలనాలు పరిశీలింపబడవు.
4. అనువాదాలు, పునర్ముద్రణలు పరిశీలింపబడవు.
5. ప్రచురణకర్తలు, ఇతర సాహితీ మిత్రులు-ఎవరైనా పుస్తకాలు పంపవచ్చు. కానీ, అవార్డు మాత్రం గ్రంథకర్తకే యివ్వబడుతుంది.
6. పుస్తకాలు నాలుగు ప్రతులు—రచన సాహిత్య వేదిక, 2-194, నాగరాజు పేట, కడప-516 001 అన్న చిరునామాకు 30-4-1982 తేదీలోగా పంపాలి.

'అభిరుచి' తెలుగు సాంస్కృతిక వేదిక బెంగుళూరు

అభిరుచి తెలుగు సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో మార్చి 7వ తేదీన బెంగుళూరులో జరిగిన ఉత్సవంలో శ్రీ పి. చెంచుసుబ్బయ్యగారి అష్టావధానం జయప్రదంగా నెరవేరింది. కుమారి కె. ఎస్. నాగమణి, కుమారి లక్ష్మి ప్రార్థన చేశారు. శ్రీ వి. రామనరసింహారెడ్డి అభిరుచి నివేదికను సమర్పించారు.

సభకు శ్రీ యం. యస్. ప్రకాశరావు అధ్యక్షత వహించారు.

అభిరుచి సంచాలకులు శ్రీ ఘట్టమరాజు 'అభిరుచి' ఆశయం తెలుగులోని అష్టావధాన చరిత్రను స్థూలంగా పరిచయం చేసి, అవధానంలోని అంశాలను వివరించారు.


శ్రీయుతులు లంకా కృష్ణమూర్తి, సి. తిరుపతిరావు, వి. రామనరసింహారెడ్డి, లంకా సూర్యప్రకాశరావు, యస్. యస్. యస్. శాస్త్రి, జి. వెంకటరెడ్డి, రామాపురం రమేష్, శ్రీమతి పి. అన్నపూర్ణ గారలు పృచ్ఛకులుగా వ్యవహరించారు.

నాట్యభారతి

పరిషత్తులనుండి నాటకాన్ని, రంగస్థలాన్ని ప్రజలవద్దకు తీసుకురావాలన్న సత్సంకల్పంతో 'ఊరేగింపు', 'టామీటామీటామీ' మొదలగు నాటకాలద్వారా దేశమంతటా లెక్కలేనన్ని ప్రదర్శనలిస్తూ 'నాట్యభారతి' విశాఖపట్నంవారు నాటక ప్రదర్శనలో మరో విప్లవం తెచ్చారు.

'థియేటర్ ఆన్ వీల్స్' అన్న పథకం క్రింద దాదాపు స్థానిక స్కూటర్లపై బానర్లతో ఊరేగింపుగా వెళ్ళి విశాఖ రామకృష్ణా బీచ్‌లో 'ఊరేగింపు' నాటకాన్ని ప్రదర్శించారు. ప్రదర్శనానంతరం నటులను ప్రోత్సహించవలసినదిగా ప్రార్థించి జోలెలు పట్టగా ప్రజలు ఆనందంతో చేతికి వచ్చినంత జోలెల్లో వేశారు.

ఈ ప్రయోగానికి ప్రయోక్త శ్రీ అత్తిలి కృష్ణారావుగారు కాగా 'నాట్యభారతి' సంస్థకు చెందిన నటులంతా పాల్గొన్నారు. శ్రీ అయ్యలసోమయాజుల గోపాలకృష్ణ గారి దర్శకత్వంలో శ్రీయుతులు యమ్. యస్. ప్రకాశం, ఎ. రామలింగస్వామి, ఎ. గోపాలకృష్ణ, అత్తిలి సుధాకర్, ధవళేశ్వరరావు, కృష్ణప్రసాద్, మత్తి భానుమూర్తి, రామ్‌చంద్, పాండురంగ విఠల్ నటించారు ప్రతి ఆదివారం ఇదేవిధంగా ఏదో ఒక నాటకాన్ని ప్రదర్శించాలని 'నాట్యభారతి' నిర్ణయించింది



"ఎంత ఘాటు ప్రేమయో" - మోహన్, మధు

"చిలిపి చిన్నోడు కమలహాసన్" - సురేఖ



Edited & Published by V. Leelavathy Raghavaiah. at 3-5-1039/1. Narayanaguda, Hyderabad-29 & Printed by P. Ramakrishna at Raghava Printers. 1-8-4/1/1 Chikkadpalli, Hyderabad-500 020